VISALAANDHRA, VIJAYAWADA Phone 376 ఉదయం ** Regd No. H. 203

విశాలాంధ్ర

సంపుటి 16, సంచిక 4] విజయవాడ 27—3—1966 ఆదివారం [6 పేజీలు 10 పై.

విశాలాంధ్ర

చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	రు. 38 00	రు 45 00
ఆరు మాసాలు	19 00	22 50
మూడు మాసాలు	9 75	11 25
ఒక మాసం	3 25	3 75

అనుభవజ్ఞులయిన పనివారలతో యింటిని మరపించే
రుచి, శుచి గలిగిన మిలిటరీ భోజన హోటల్
హోటల్ నవయుగ
మిలిటరీ భోజన విశ్రాంతి భవనము
బస్ స్టాండు వద్ద :: ఏలూరురోడ్ :: విజయవాడ-2
స్పెషల్ క్లాస్ మా ప్రత్యేకత
ప్రొప్రయిటరు : పి. రామారావు

గుంటూరు - విజయవాడ నగరాలలో మార్చి 28 న జనరల్ సమ్మె, హర్తాళ్

విజయవాడ, మార్చి 26

విజయవాడ, గుంటూరు నగరాలలో మార్చి 28 వ తేదీన సార్వత్రిక సమ్మెకు, హర్తాళ్‌కు కమ్యూనిస్టుపార్టీ, తదితర రాజకీయపక్షాలు, వివిధ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి.

పెరిగిన ధరలకు తగినట్టుగా కరువుభత్యం పెంచాలని కోరుతూ రాష్ట్రంలో 5 లక్షలమంది ప్రభుత్వోద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ శాఖల, పరిశ్రమల కార్మికులు, ఆర్. టి. సి. కార్మికులు మార్చి 28 న తలపెట్టిన "పని నిలుపుదల ఉద్యమాన్ని" బలపరుస్తూ ఈ సార్వత్రిక సమ్మెలు, హర్తాళ్లు జరుగుతున్నాయి.

పోరాట దినం దగ్గర పడుతున్న కొలదీ, ప్రభుత్వోద్యోగుల, ఉపాధ్యాయుల, కార్మికులలోను మరింత పట్టుదల,ఉత్సాహం కానవస్తున్నాయి. తమ పోరాటానికి ప్రజల అండదండలు గలవన్న పూర్ణ విశ్వాసంతో వారు పోరాట రంగంలోకి దిగుతున్నారు.

ఈ పోరాటంలో వ్యక్తమవుతున్న "కార్మికుల మధ్య తరగతి ప్రజల ఐక్యత" అపూర్వమైనది ఉద్యోగ, కార్మికనాయకులు భావిస్తున్నారు.

మార్చి 28 న విజయవాడలో బ్రహ్మాండమైన ప్రజాప్రదర్శన జరపడానికి కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ, వివిధ కార్మిక ఉద్యోగసంఘాలు ఐక్యంగా సన్నాహాలు సాగిస్తున్నాయి.

రాష్ట్రంలోని 5 లక్షల మంది ప్రభుత్వోద్యోగులు, పారిశ్రామిక కార్మికులు మార్చి న వారి న్యాయమైన కోర్కెలసాధనకు చేస్తున్న సమ్మెను బలపరుస్తూ పట్టణంలోని సోదర కార్మిక సంఘాలవారు సానుభూతి సమ్మెను చేయవలసిందిగాను, వర్తక, వాణిజ్యాలు, పాఠశాలలు మూసివేసి, తమ సానుభూతిని ప్రదర్శించ వలసిందిగా అన్ని సంస్థలవారికి విజ్ఞప్తి చేస్తూ పట్టణ కమ్యూనిస్టు సమితి, పట్టణ కమ్యూనిస్టు కమిటీ (మార్క్సిస్టు), పట్టణ సంయుక్త సోషలిస్టు పార్టీ, ప్రజాసోషలిస్టుపార్టీ ప్రజాపార్టీల నాయకులు, పట్టణ జనసంఘం నేడొక సంయుక్త పిలుపు నిచ్చారు.

గుంటూరులో

పట్టణ కమ్యూనిస్టు సమితి, ప్రజాసోషలిస్టుపార్టీ, సంయుక్త సోషలిస్టుపార్టీ,భారతీయ జనసంఘ్, స్వతంత్రపార్టీలు ఈనెల 28 వ తేదీన ప్రభుత్వోద్యోగులు, కార్మికుల కోర్కెలను బలపరుస్తూ సంపూర్ణ హర్తాళ్‌కు పిలుపిచ్చాయి.

గుంటూరు పట్టణ పొగాకుకార్మికసంఘం ఆంధ్రప్రదేశ్ ఐ. ఎల్. టి. డి. కంపెనీ వర్కర్స్ యూనియన్ గుంటూరుశాఖ, యస్. టి. సి. కార్మిక సంఘం, ఆంధ్రప్రదేశ్. బి. ఐ. టి. కంపెనీ కార్మికసంఘం గుంటూరుశాఖ, జూట్‌మిల్లు కార్మికసంఘం; పట్టణపాకీపనివారలసంఘం. ప్రెస్‌వర్కర్స్ యూనియన్‌పట్టణ రిక్షా డ్రైవర్స్,వర్కర్స్. యూనియన్, పట్టణఇంజనీరింగ్‌వర్క్‌మెన్స్ యూనియన్, రైస్‌అన్నింగ్ ఆయిల్‌మిల్స్ వర్కర్స్ యూనియన్, పట్టణ లాగుడుబండ్ల ముఠా కార్మిక సంఘం, హోటల్ వర్కర్స్ యూనియన్ సినీ ఎంప్లాయీస్ అసోసియేషన్, మున్నగు 15 ప్రజా సంఘాలు గుంటూరు బంద్‌కు పిలుపిచ్చాయి. ఆరోజున పట్టణంలో సార్వత్రిక సమ్మె జరుగుతుంది.

ఐ. యన్. టి. యు. సి. సహకారం

ఐ. యన్. టి. యు. సి. రాష్ట్రశాఖ అధ్యక్షులు శ్రీ జి. సంజీవరెడ్డి ఈ 28 వ తేదీ ఉద్యమంలో తమ సంఘం పాల్గొనబోదని ప్రకటించినప్పటికీ గుంటూరు జిల్లాకు, సంబంధించి సంతవరకూ ఐ. యన్. టి. యు. సి. అనుబంధ సంస్థలు ఈ సార్వత్రిక సమ్మెల్లో పాల్గొననున్నట్లు తెలుస్తున్నది.

గుంటూరుజిల్లా ఆర్. టి. సి.యూనియన్ కార్యదర్శి శ్రీ జి. సుధాకర్ నేడొక ప్రకటన చేస్తూ గుంటూరుజిల్లాలోని అన్ని డిపోలలోనూ ఈ నెల 27 వ తేదీ అర్థరాత్రి 12 గంటల నుండి ఆర్. టి. సి. కార్మికుల సమ్మె ప్రారంభమౌతుందని తెలిపారు. ఈ సమ్మెను జయప్రదం చేయడానికి అన్ని డిపోలలోని కార్మికులు సంపూర్తిగా సహకరించవలసినదిగా విజ్ఞప్తి చేశారు. స్థానికంగా ఉన్న ఇతర ప్రజా సంఘాలన్నింటి సహకార సహాయాలను అందుకొని ఈ సమ్మెను జయప్రదం చేయాలని అయన కోరారు.

ప్రెస్ వర్కర్ల సానుభూతి సమ్మె

గుంటూరు, మార్చి 26

ప్రెస్ వర్కర్సు యూనియన్ గుంటూరు బ్రాంచి 25 వ తేదీన సమావేశము జరిపి ఎన్. జి. వోలు. ఉపాధ్యాయులు, ఆర్. టి. సి. మొదలగు ప్రభుత్వోద్యోగులు, కార్మికులు ఈనెల 28 వ తేదీన జరుపు ఆందోళనోద్యమాన్ని బలపరుస్తూ తీర్మానించారు. వారికి సానుభూతిగా ఆరోజు జరుగు సమ్మెలో ప్రెస్ కార్మికులందరూ పాల్గొనుటకు నిర్ణయించారు. గుంటూరు బ్రాంచి కాన్ఫరెన్సును ఏప్రియల్ రెండవవారంలో జరుపుటకు తీర్మానించడమైనది.

వనపర్తి, జనగామ

వనపర్తి, జనగామ పట్టణాలలో కూడా 22 వ తేదీన ఎన్. జి. వోలు తదితరులు నిరసన ప్రదర్శన జరిపారు.

సమ్మెరోజు బస్సుల్లో దూర ప్రయాణం మానండి

ప్రజలకు శ్రీ మగ్దుం విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 25

డి. ఏ., బోనస్ సమస్యలపై ఈ నెల 28 వ తేదీన ఇతర ప్రభుత్వోద్యోగులతో పాటు ఆర్. టి. సి. కార్మికులుకూడ సమ్మె చేస్తున్నందువల్ల ఆరోజు బస్సులలో దూర ప్రయాణాలు మానుకొని తమతో సహకరించవలసిందిగా ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు నేడు పత్రికా ముఖంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ మగ్దుం ప్రకటనలో ఇలా వుంది :

"కేంద్ర ప్రభుత్వోద్యోగుల కిస్తున్న మేరకు కరువు భత్యం మంజూరు, బోనసు, వేతనాల స్కేళ్ళ పునఃపరిశీలన మొదలగు సమస్యలను సమరసంగా పరిష్కరించుకోవాలని మేము చేసిన ప్రయత్నాలన్నీ కార్పొరేషన్ అధికారులు తీసుకొన్న మొండి వైఖరి మూలంగా విఫలమైన సంగతి ప్రజలకు తెలుసు. అందువల్ల ఈ నెల 28 న నిరసన సమ్మె చేయడానికి యూనియన్ నిర్ణయించింది.

ఆర్. టి. సి. ఉద్యోగులసమ్మె 27 వ తేదీ అర్ధరాత్రి నుంచి 28 వ తేదీ అర్ధరాత్రి వరకు జరుగుతుంది. అందువల్ల 27 వ తేది రాత్రి ఎక్స్‌ప్రెస్, డీలక్సు బస్సుల్లో దీర్ఘ ప్రయాణాలు మానుకోవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. భద్రాచలం వెళ్ళే యాత్రికులకు 28 వ తేదీన కొంత ఇబ్బంది కలుగుతున్నందుకు మే మెంతో విచారిస్తున్నాము. ఈ పని నిలుపుదలకు ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత అనే విషయం ప్రజలు గుర్తిస్తారని మావిశ్వాసం.

మేము శాంతియుతంగా సమ్మె సాగించడానికి దృఢదీక్ష వహించిన సందర్భంలో ప్రభుత్వం కార్మికులను రెచ్చగొట్టే చర్యలకు

(మిగతా 6 వ పేజీలో)



గన్నవరంలో యస్. జి. వోల ప్రదర్శన

ఉద్యోగులను చీలదీసేందుకు ముఖ్యమంత్రి ఎత్తు

హైదరాబాద్, మార్చి 25

ప్రభుత్వం చేసిన ప్రకటనవల్ల 90 రూపాయలలోపు జీతం వచ్చే ప్రభుత్వోద్యోగులు నెలకు రు 11ల మేరకు లాభపడతారు. కాబట్టి వారి కోర్కెప్రకారం పూర్తిసహాయం పొందుతారని ముఖ్యమంత్రి చేసిన ప్రకటన ఇది తప్పక ఉద్యోగులను చీలదీయడానికే ప్రయత్నమని సంయుక్త కార్యాచరణకమిటీ కన్వీనర్ శ్రీ ఎ. శ్రీరాములు నేడిక్కడ చెప్పారు. "మేము కోరుతున్నది రు 10 లు. అదనపు కరువుభత్యం. రు 6 లు సి. టి. అలవెన్సు" అని అయన వివరించారు మేము కోరినప్రకారం అదనపు కరువుభత్యం ఇచ్చినప్పుడే ఈ సమస్య పరిష్కార మవుతుందన్నారు. ధరలు తగ్గితే డి.ఏ. కూడా తగ్గించు కోవడానికి ఉద్యోగులు సిద్దమేనన్నారు.

తాము ఐ. యన్. టి. యు.సి.ని తృణీకరించ లేదనీ, అన్ని సంఘాలకు పంపించినట్లు ఐ. యన్. టి. యు.సి. కి కూడా ఆహ్వానం పంపించామనీ అందులో కొంతమంది వచ్చి పోరాటంలో పాల్గొనడానికి సిద్ధపడ్డారనీ అన్నారు.

ఈ పోరాటంపూర్తిగా ఉద్యోగుల కోర్కెలకు సంబంధించిన పోరాటమేననీ దీనికి ఏ విధమైన రాజకీయ రంగుపూయడం సబబుకాదని అన్నారు.

ఐ. యన్. టి. యు. సి. నాయకుల ద్రోహం

మార్చి 28 వ తేదీన జరుగుతున్న పని నిలుపుదల ఉద్యమంలో ఐ. యన్. టి. యు. సి. కి చెందిన కార్మికులు పాల్గొనబోరని ఆంధ్ర ప్రదేశ్ ఐ. యన్. టి. యు. సి. అధ్యక్షుడు శ్రీ జి. సంజీవరెడ్డి నేడు ప్రకటించారు.

ఆర్. టి. సి. విద్యుచ్ఛక్తి, మున్సిపల్ హైవేస్ మొదలగు శాఖలతో తమ యూనియన్‌కు చెందిన 50 లక్షల మంది వున్నారని అయన చెప్పుచున్నారు.

సంయుక్త కార్యాచరణ కమిటీ ఐ. ఎన్. యు. సి. పట్ల తృణీకార వైఖరి వహిస్తున్నదని ఆరోపించారు.

గ్రామీణ కుటుంబాల రుణ భారం

(ఐ. పి. ఎ. విలేకరి)

న్యూఢిల్లీ, మార్చి 26

1951-52, 1961-62 ఆర్థిక సంవత్సరాల మధ్య 10 ఏండ్లలో గ్రామ ప్రాంతాల్లో కుటుంబానికి సరాసరిని 123 రూ. లు రుణ భారం పెరిగింది.

1951-52 లో గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబం 1 కి రుణ భారం 283 రూపాయలు వుంటే 1961-62 నాటికది రు. 406 పెరిగింది, గ్రామీణ రుణగ్రస్త కుటుంబాల శాతం 1951 లో 63 కాగా 1961-62 నాటికి పెద్ద మార్పేమీరాలేదు.

శ్రీ స్వరణ్ సింగ్‌తో తూర్పు జర్మనీ ప్రతినిధివర్గ చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 25

తూర్పు జర్మనీ ఉపప్రధానమంత్రి డా॥ మార్గరేట్ విటికోవస్కీ నాయకత్వాన భారత దేశంలో పర్యటిస్తున్న జర్మనీ ప్రజాస్వామిక రిపబ్లిక్ ప్రతినిధి వర్గం నేడ ఉదయం భారత విదేశాంగమంత్రి స్వరణ్‌సింగ్‌ను కలుసుకొని సంభాషణలు జరిపారు.

తూర్పుజర్మనీ, భారత దేశాలమధ్య సంబంధాలతోపాటు, పరస్పర ఆసక్తిదాయకమైన అనేక అంశాలపై ఈ సంభాషణలు సాగాయి.

తదనంతరం పార్లమెంటు భవనంలో భారత పార్లమెంటు సభ్యులు, తూర్పు జర్మనీ ప్రతినిధివర్గానికి విందుచేశారు.

బస్తరులో అవాంతర పరిస్థితి

మాజీ రాజు ప్రవీణచంద్ర భంజదేవ్, అనేకమంది కొండజాతి వారు పోలీసు కాల్పులలో మృతి

పరిస్థితి అదుపులో లేదని ముఖ్యమంత్రి ప్రకటన

భోపాల్, మార్చి 26

బస్తరు మాజీ రాజు శ్రీ ప్రవీణ చంద్ర భంజదేవ్ మరొక 7 గురు కొండజాతివారు రాజప్రాసాదంలో మరణించి వుండటం పోలీసులు నేటి ఉదయాన చూశారని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా రాష్ట్ర శాసనసభలో ప్రకటించారు.

జగదల్‌పూర్‌లో నిన్న పోలీసులకు, కొండజాతివారికి మధ్య చెలరేగిన సంఘర్షణపై ముఖ్యమంత్రి సభలో ప్రకటన చేస్తూ, ఈ విషయం వెల్లడించారు.

రాజప్రాసాదంలో అనేకవిల్లంబులు,బాణాలు వాటితోపాటు అనేక బస్తాల బియ్యం పట్టుబడినవనికూడా ముఖ్యమంత్రి వివరించారు.

అంతకుముందు ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన అయిదు వాయిదాతీర్మానాలపై ముఖ్యమంత్రి ప్రకటనచేస్తూ, బస్తర్‌లోని అలజడి, ఘటనలు నాగభూమి, మిజో, ఘటనలను పోలివున్న విషయాన్ని అన్నిపక్షాలు గుర్తించాలని హెచ్చరించారు.

బస్తరు ముఖ్యపట్టణమైన జగదల్‌పూర్‌లో పరిస్థితి ఇప్పుడు అదుపులో వున్నట్టు చెప్పడానికి వీలులేదని, కనుక ఈ సమస్యపై సభలో చర్చించడంవల్ల పరిస్థితి మరింత తీవ్రం కావచ్చునని ఆయన అన్నారు.

తరువాత స్పీకరు వాయిదా తీర్మానాలను త్రోసిపేశారు. అందుకు నిరసనగా ప్రతిపక్ష సభ్యులు సభనుంచి వాకౌట్ చేశారు.

రాత్రివేళ విచ్చలవిడి కాల్పులు

గతరాత్రి 11-30 గంటలవరకు పోలీసులు జగదల్‌పూర్‌లో విచ్చలవిడిగా కాల్పులు జరుపుతూనే వున్నారని, కనీసం 20 మంది ప్రజలు చనిపోయివుంటారని తమకు వర్తమానం చేరినట్టు సంయుక్త సోషలిస్టుపార్టీ సభ్యులు తమ వాయిదా తీర్మానంలో పేర్కొన్నారు.

న్యాయవిచారణ ఏర్పాటు

బస్తరు ఘటనలపై న్యాయవిచారణను ఏర్పాటు చేస్తున్నామని, ఇందుకు హైకోర్టు జడ్జిని నియమించగలమని ముఖ్యమంత్రి శ్రీ మిశ్రా శాసనసభలో ప్రకటించారు.

పోలీసు బృందంపై కొండజాతుల దాడి

ఒక హెడ్ కానిస్టేబుల్ మృతి

భోపాల్, మార్చి 25

జగ్దల్పూరువద్దనున్న బస్తర్ భవన ప్రాంతంలో కొండజాతులకు, పోలీసులకు జరిగిన ఘర్షణల ఫలితంగా ఒక హెడ్ కానిస్టేబుల్ మృతిచెందారని. 12 మంది పోలీసులతోసహా 20 మంది గాయపడ్డారని ఈరాత్రి ఇక్కడకు చేరిన సమాచారంతెలియజేస్తున్నది.

ఈరోజు వుదయం కొంతమంది ఖైదీలను తీసుకుపోతున్న పోలీసుబృందంపై కొండజాతుల ప్రజానీకం దాడిసర్పిన సందర్భంగా పై ఘటన జరిగిందని బస్తరు పర్గన జిల్లా కేంద్ర కార్యాలయం తెలియజేస్తున్నది.

కొండజాతుల ప్రజలు 3 దఫాలుగా వేలమంది ఆయుధాలతో బస్తరు భవన ప్రాంగణంలో ప్రవేశించి. కొన్ని పోలీసు ట్రక్కులను ఎత్తుకపోయా రని తెలియవచ్చింది.

కొండజాతుల ప్రజలను చెదరగొట్టడానికి పోలీసులు అనేక సార్లు బాష్పవాయువు ప్రయోగించారని, అదే సమయంలో పోలీసులు అధిక సంఖ్యలో జగ్దల్పూరు సరిహద్దులలో కొండజాతుల ప్రవేశాన్ని నిరోధించారని తెలియవచ్చింది.

కార్మికనాయకులపై గూండాల దౌర్జన్యాలను ఖండిస్తూ మందామర్రి కార్మికుల సమ్మె

బెల్లంపల్లిలో పెద్ద అసమ్మతి ప్రదర్శన

(విశాలాంధ్ర విలేకరి)

బెల్లంపల్లి, మార్చి 26

సింగరేణి కాలరీస్ కార్మికసంఘ నాయకులపై జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు చెందిన గూండాలు కొందరు జరిపిన దౌర్జన్య కాండను ఖండిస్తూ మందామర్రి గనులలోని, శాంతిఖనిలోని కార్మికులు మార్చి 24 న, సోమగూడెం గనులలోని కార్మికులు మార్చి 25 న సమ్మె చేశారు.

బెల్లంపల్లిపట్టణంలోను,మందామర్రిగనుల ప్రాంతంలోను కార్మికులు పెద్ద అసమ్మతి ప్రదర్శనలుకూడా జరిపారు.

మెదక్ జిల్లా పరిషత్ అధ్యక్షునిపై కేసులు

జాతీయ రక్షణనిధి, పంచాయతీ సమితి నిధులు స్వాహా చేసినందుకు

హైదరాబాదు, మార్చి 26

మెదక్ జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ జగపతిరావుపై మొత్తం ఏడు ప్రయివేటు కేసులుపెట్టబడినాయని, ఆయన సర్పంచ్‌గా వుండగా పంచాయతీ సమితి నిధులు దుర్వినియోగపరచినందుకు ఆరు కేసులు, ఒక కేసు జాతీయ రక్షణ నిధిని దుర్వినియోగపరచి నందుకు పెట్టబడ్డాయని కమ్యూనిస్టు శాసన సభ్యులు శ్రీ ఆచుట్ల రామచంద్రారెడ్డి, శ్రీ వంకా సత్యనారాయణ వేసిన అవ్యవధి ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానం చెప్పారు.

జగపతిరావుకు సంబంధించిన ఈ విషయాలు ప్రస్తుతం యింకా కోర్టు విచారణలో వున్నాయనీ, ఆయనకు సంబంధించిన రికార్డులన్నీ నరసాపురం మునసబు మేజిస్ట్రేటు కోర్టులో వున్నాయనీ, అందుచేత ప్రస్తుతం ప్రభుత్వంవద్ద అందుకు సంబంధించిన సమాచారం ఏమీలేదనీ. మరికొన్ని అనుబంధ ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పారు.

శాసనసభలోఆయనపై కొంతకాలంక్రితం నేరారోపణలు చేయబడ్డాయనీ, ఒప్పుడు పంచాయతీరాజ్ అడిషనల్ కార్యదర్శి ఆ విషయాలపై విచారణ జరిపి, ఆరోపణలు ఆధార రహితమని తెలియజేశారనీ మంత్రి చెప్పారు.

కొత్తపేటలో కొట్లాటలో ఒకరి మరణం

హైదరాబాద్, మార్చి 26

మొన్న ఉగాది పండుగనాడు కృష్ణాజిల్లా కొత్తపేటలో కొట్లాటజరిగి ఒకరు మరణించారు. నల్గురికి గాయాలు తగిలాయి.

రు. 50 లక్షలతో శ్రీశైలం బ్రిడ్జి

త్వరలోనే నిర్మాణం ప్రారంభం కాగలదని ముఖ్యమంత్రి సమాధానం

హైదరాబాదు, మార్చి 26

శ్రీశైలం ప్రాజెక్టు ప్రాంతంలో హాంగింగ్ బ్రిడ్జికి బదులు, నదిలోంచే శాశ్వతమైన బ్రిడ్జిని నిర్మించడం మంచిదని ప్రభుత్వం భావించిందని అసెంబ్లీలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ అత్తలూరి సర్వేశ్వరరావు ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి చెప్పారు.

బ్రిడ్జి నిర్మాణానికి రు.50. లక్షలు ఖర్చవుతుందని అంచనా వేయబడిందనీ, రు. 49 లక్షలు శాంక్షను అయిందనీ, త్వరలోనే పని ప్రారంభమౌతుందనీ చెప్పారు. బ్రిడ్జి పూర్తయితే కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాలను కలిపేస్తుందని చెప్పారు.

ఆడిటర్ జనరల్‌గా శ్రీ రంగనాథన్ నియామకం

న్యూఢిల్లీ, మార్చి 26

పారిశ్రామిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ యస్. రంగనాథన్ కేంద్ర ప్రభుత్వ కంట్రోలర్, ఆడిటర్ జనరల్‌గా నియమింపబడ్డారని రాష్ట్రపతిభవన్ నుండి ఒక పత్రికా ప్రకటన చేయబడింది.

శ్రీ ఎ. కె. రాయ్ స్థానంలో శ్రీ రంగనాథన్ నియమింపబడ్డారు.

కేరళ రబ్బరు కార్మిక వేతన సంఘాన్ని రద్దుచెయాలి

కార్మికుల విశ్వాసం కోల్పోయిందని ప్రకటన

త్రిచూర్, మార్చి 26

జాతీయ తోటల సమర సమితి పిలుపు ప్రకారం కేరళలోని రబ్బరు తోటల కార్మికులు నిన్న నిరసనదినం జరిపారు. కార్మికులు [illegible] హాజరయ్యారు. 1952 నుంచి కేరళ రబ్బరు తోటలలోవున్న కనీసవేతనాల కంటె తక్కువ వేతనాన్ని రబ్బరుకార్మికుల వేతనసంఘం సిఫారసు చేసినందుకు నిరసన వ్యక్తం చేస్తూ తీర్మానం చేశారు.

ప్రస్తుతం నియమింపబడిన వేతనసంఘం కార్మికుల విశ్వాసాన్ని కోల్పోయిందనీ, అందుచేత వెంటనే ఆ సంఘాన్ని రద్దు చెయ్యాలనీ తీర్మానించారు.

తీర్మానపాఠం టెలిగ్రాముద్వారా ప్రధాన మంత్రికీ, కేంద్ర కార్మిక మంత్రికి పంపబడింది.

జకార్తాలో నవచైనా వార్తాసంస్థ మూసివేత

మనీలా, మార్చి 25

జకార్తాలోని నవచైనా వార్తాసంస్థ కార్యాలయాన్ని తాత్కాలికంగా మూసివేస్తూఇండోనీసియా ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. చైనా విలేకరుల అర్హతా పత్రాలనుకూడా రద్దు చేసిందని ఇండోనీసియా ప్రభుత్వ వార్తా సంస్థ అంటారా నేడిక్కడ ప్రకటించింది.

చైనా వార్తా సంస్థ ఇకముందట వార్తా సేకరణగానీ, చైనా కరపత్రాలను దేశంలో పంపకంగానీ జరపరాదని ఈ వార్తా సంస్థ పేర్కొన్నది.

చైనా ఇండోనీసియాల మధ్య సత్సంబంధాలు ఇంకా చెడిపోతుండగా, చైనా విలేకరుల భద్రతకోసం జకార్తాలోని చైనా వార్తా సంస్థపై భద్రతా చర్యలు గైకొంటున్నట్లు ప్రభుత్వ ఉత్తర్వు పేర్కొన్నది.

రావల్పిండికి లీషావ్ చీ ఆగమనం

రావల్పిండి, మార్చి 26

పశ్చిమ పాకిస్తాన్‌లో వారం రోజులపాటు అధికార హోదాలో పర్యటించడానికి చైనా అధ్యక్షులు లీషావ్‌చి నేడిక్కడకు చేరారు. విమానాశ్రయంలో ఆయనకు పాక్ అధ్యక్షులు అయూబ్‌ఖాన్ స్వాగత మిచ్చారు.

విమానాశ్రయంలోను, విమానాశ్రయానికి వెళ్ళే దారిపొడుగునా పెద్ద పెద్ద ప్రజా సమూహాలు లీషావ్‌చీకి స్వాగతమిచ్చారు.

లీషావ్‌చీతోపాటు విదేశాంగమంత్రి మార్షల్‌చెన్‌యీ కూడా వచ్చారు. చైనా అధ్యక్షులు పాకిస్తాన్‌ను సందర్శించడం ఇదే మొదటిసారి.

రష్యా వ్యతిరేక వైఖరిని జపాను విడనాడినందుకు చైనా కినుక

టోకియో, మార్చి 26

జపాను ప్రభుత్వం తన సంప్రదాయ సిద్ధమైన సోవియట్ వ్యతిరేక విధానాన్ని విడనాడి, సహకార, సమోద్యవిధానాన్ని అనుసరిస్తున్నదని నవచైనా వార్తాసంస్థ ఆరోపించింది.

సైబీరియా అభివృద్ధికి ఉమ్మడి కృషి జరపాలని సోవియట్ యూనియన్, జపాను దేశాలు ఇటీవల ఒక ఒప్పందానికి రావడం చైనాకు కంటగింపుగా వున్నదని ఈ వార్తా వ్యాఖ్యానుబట్టి వెల్లడవుతున్నది.

చైనాకు వ్యతిరేకంగా అమెరికా, సోవియట్ యూనియన్‌లతోపాటు జపానుకూడా చేతులు కలుపుతున్నదని ఈ వ్యాఖ్యానంలో విమర్శించారు.

జపానులో కమ్యూనిస్టుపార్టీ స్థాపన

మార్క్సిజం - లెనినిజాన్ని శిరసావహించే కమ్యూనిస్టుపార్టీని తాము జపానులో స్థాపింపబోతున్నట్లు జపాను పార్లమెంటు సభ్యులు యోషిమోషిగా, తొమిటికామైతో లిద్దరు ప్రకటించారు.

మాస్కో అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధపు ఒప్పందాన్ని జపాను పార్లమెంటులో బలపర్చినందుకు పెకింగ్ విధానాలను అనుసరించే జపాన్ కమ్యూనిస్టుపార్టీ ఈ పార్లమెంటు సభ్యులిద్దరినీ పార్టీనుంచి బహిష్కరించిన సంగతి 'విశాలాంధ్ర' పాఠకులకు విదితమే.

ప్రభుత్వ రుణాల సేకరణలో జరుగుతున్న తతంగం

శాసనసభ ప్రశ్నోత్తర సమయంలో ప్రతిపక్ష సభ్యుల విమర్శ

హైదరాబాదు, మార్చి 26

ప్రభుత్వ రుణాలకోసం ప్రజల నుంచి ప్రభుత్వాధికారులు వసూలు చేస్తున్న మొత్తాలను గురించి రాష్ట్ర శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో నేడు కమ్యూనిస్టు, తదితర ప్రతిపక్ష సభ్యులు గుచ్చి గుచ్చి అడిగిన ప్రశ్నలకు ఆర్థిక మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి సూటిగా సమాధానాలు చెప్పలేక పోయారు.

ప్రభుత్వ రుణాల పేరిట రైతులవద్ద నుంచి ప్రభుత్వాధికారులు వసూలు చేస్తున్న మొత్తాలకు రసీదులు యివ్వనిమాట నిజమేనని మంత్రిగారు అంగీకరించారు.

గ్రామస్థులకు విడివిడిగారసీదులు యివ్వడం సాధ్యంకాదని ,కనుక వసూలైన మొత్తానికి గ్రామ పంచాయతీ అధ్యక్షుని పేరిట రసీదు యివ్వడం జరుగుతున్నదని మంత్రి పేర్కొన్నారు.

ప్రభుత్వ రుణాలకు మొదటి వాయిదాను చెల్లించి, మిగతా వాయిదాలు చెల్లించకపోతే మొదటి వాయిదా మొత్తాన్ని ప్రజలు కోల్పోతారని, ఈ పద్ధతి చాలాకాలంగా అమలు జరుగుతున్నదని మంత్రి అన్నారు.

ఈ విధంగా ప్రజల నుండి అక్రమ వసూళ్ళు చేయడం ప్రభుత్వానికి సిగ్గుచేటు కాదా అని శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు అడిగిన అనుబంధ ప్రశ్నకు మంత్రి శ్రీ చెన్నారెడ్డి ఆవేశంతో "ప్రశ్నోత్తరాల సమయాన్ని వ్యాఖ్యానాలకు సాధనంగా వినియోగిస్తున్నా"రని తీవ్రంగా ఆక్షేపించారు.

"మంత్రిగారు అంతగా కోపగిస్తే, అనుబంధ ప్రశ్నలు అడగటం మానివేస్తాం" అని శ్రీ విశ్వనాథం అన్నారు.

నిన్నటి ప్రతిపక్షనాయకులు శ్రీ పిల్లలమర్రి శ్రీ వేములపల్లి శ్రీకృష్ణగార్లు అడిగిన అనుబంధ ప్రశ్నలకు కూడా మంత్రి డొంక తిరుగుడు సమాధానాలే యిచ్చారు.

ఈ పథకపద్ధతి అనీతికి దారితీయడం లేదా ? అన్న ప్రశ్నకు మంత్రిగారు సమాధానమిస్తూ, ఈ పద్ధతి లేకపోతే రుణసేకరణ కష్టమే మవుతున్నాయి. ప్రభుత్వ రుణాల సేకరణకు ప్రజలు సహకరిస్తే, ఈ పద్ధతికి స్వస్తి చెప్పవచ్చునని మంత్రి అన్నారు.

అంతకుముందు శ్రీ రాజగోపాలనాయుడు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, ప్రభుత్వ రుణాలను పూర్తిచేయడంకోసం ప్రజలవద్దనుంచి కమిషన్ వసూలు చేయడం లేదని నిరాకరించారు.

మాస్కోకు భారత కమ్యూనిస్టు - ర్టీ ప్రతినిధివర్గం

ఢిల్లీనుంచి పయనం

న్యూఢిల్లీ, మార్చి 25

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 23 వ మహాసభకు భారత ప్రతినిధివర్గంలో సభ్యులైన శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ, ఇంద్రదీప్ సిన్హా, కాలీశంకర్‌శుక్లా, పి. టి. పున్నూస్, సదానందలోక్రేగారలు మార్చి 23 న ఢిల్లీ నుండి టెహరాన్‌మీదుగా మాస్కో బయలుదేరి వెళ్ళారు.

ప్రతినిధివర్గ నాయకుడైన శ్రీ డాంగే మార్చి 28 న బొంబాయినుండి మాస్కో వెళ్ళతారు.

మహాసభ 29 న ప్రారంభమౌతుంది.

తారాసింగ్, తదితరుల విడుదల

చండీఘర్, మార్చి 23

మాస్టర్ తారాసింగ్, ఆయన పక్షానికి చెందిన గియానీ భూపేంద్ర సింగ్, సర్దార్ ఆత్మాసింగ్, తదితర అకాలీ కార్యకర్తలను పంజాబ్ ప్రభుత్వం నేడు విడుదల చేసింది.

పంజాబీసుబా వ్యతిరేక ఆందోళన సందర్భంలో మాస్టర్ తారాసింగ్ నాయకత్వాన గల అకాలీ దళనాయకులను ప్రభుత్వం అరెస్టుచేసిన సంగతి పాఠకులకు విదితమే.

జనసంఘం కార్యకర్తల విడుదల

భటిండా జైలునుంచి 97 మంది జనసంఘం కార్యకర్తలనుకూడా విడుదలచేశారు. వీరిని కూడా పంజాబీసుబా వ్యతిరేక ఉద్యమ సందర్భంలోనే పోలీసులు అరెస్టు చేశారు.



మనరాజకీయాలు

ప్రధాని ఇందిరాగాంధి అమెరికా యాత్ర; యన్.జి.వో.ల పట్ల రాష్ట్రప్రభుత్వ కక్ష

ప్రధాని ఇందిరాగాంధి అమెరికాయాత్ర ఉభయదేశాలమధ్యపరస్పరావగాహన పెంపొందచేసేందుకే తాసీ యాత్ర చేస్తున్నానని ఆమె తెలియచేసింది.

కొన్ని మాటలు నిజాన్ని వెల్లడించటానికి కాక, నిజాన్ని దాచటానికే ఉద్దేశించబడతాయి.

ఇందిరాగాంధి. అమెరికా యాత్రపై వెలిబుచ్చిన అభిప్రాయాలు అలాంటివే.

భారత, అమెరికాలు ఒకరిని గురించి ఒకరు అదనంగా తెలుసుకోవలసింది ఏమీ లేదు.

జనవరి 19న ప్రధాని పదవిని ఇందిరాగాంధి స్వీకరించిన మర్నాటినుండి, ఒకసారి అమెరికా రావలసిందని జాన్సన్ పదేపదే భారత ప్రధానిని ఆహ్వానిస్తునే ఉన్నాడు, ఆమె రాక తర్వాతకాని, భారత్‌కు ఆహారధాన్యాల సప్లయి, ఆర్థిక సహాయం, ఎరువుల ఒప్పందం తదితర అన్ని విషయాలపైన అంతిమ ఒప్పందం జరగబోదని కూడా అమెరికన్‌వర్గాలు బాహాటంగా స్పష్టం చేస్తూనే ఉన్నాయి.

గత నెలలో అమెరికా ఉపాధ్యక్షుడు హంఫ్రీ భారత్‌వచ్చి ఏషరతులు విధించాడో అవన్నీ ఇందిరాగాంధి అమెరికా యాత్రలో తిరిగి జాన్సన్ విధిస్తాడు.

వియత్నాంపై అమెరికా వైఖరిని భారత్ వీలైనంతగా బలపరచాలి, రసాయనిక ఎరువుల ఒప్పందం విషయంలో అమెరికా విధించే అవమానకర షరతులన్నిటికీ ఆమోదించాలి. ఆహారోత్పత్తిని పెంపుచేసే పేరుతో, వ్యవసాయంలో జాయింటు స్టాక్ కంపెనీలకు ప్రవేశాన్ని కల్పించాలి.

ఈ మూడు అంశాలు ప్రస్తుతం ప్రధాన చర్చనీయాంశాలుగా ఉన్నాయి.

ఈలోగా మరికొన్ని పరిణామాలు కూడా జరుగుతున్నాయి. బ్రిటన్-అమెరికాలు, భారత పాకిస్తాన్లకు ఆయుధాల రవాణాపై లోగడ విధించిన నిషేధాన్ని రద్దు చేశాయి. తిరిగి భారత ఉపఖండంలోకి సామ్రాజ్యవాదులఆయుధాలు దిగుమతి అవుతున్నాయి.

నిజానికి నిషేధం రద్దు కాకముందే, పాకిస్తాన్ అమెరికాకు చెందిన ప్రైవేటు కంపెనీలనుండి ఆయుధాల కొనుగోలు ప్రారంభించింది. దానిపై భారత్ అమెరికాను వివరణ కోరగా, భారత్‌పై ప్రయోగించకూడదనే షరతుపైననే తాము పాకిస్తాన్‌కు ఆయుధాలు సప్లయి చేస్తున్నామనే పాత వాదనను అమెరికా పునశ్చరణ చేసింది.

మరొకవైపున పాకిస్తాన్‌లో తాష్కెంట్ వ్యతిరేక శక్తులు తలెత్తుతున్నాయి. పాకిస్తాన్ ఉనికినే భారతదేశం నేటికీ గుర్తించలేని స్థితిలో ఉందని ఇటీవల అయూబ్‌ఖాన్ చేసిన ప్రకటన, కాశ్మీర్ సమస్య పరిష్కారంకానంతవరకూ ఉభయదేశాలమధ్య నిర్యుద్ధసంధిప్రస్తావనే లేదని భుట్టోప్రసంగం, పాకిస్తాన్‌లోతిరిగి ప్రారంభమైన భారత వ్యతిరేక ప్రచారం ఇవన్నీ తాష్కెంట్ ధోరణికిపూర్తి వ్యతిరేకమైనవి.

ఈవిషయాలను విదేశాంగమంత్రి స్వరణ్‌సింగ్ పార్లమెంటులో పేర్కొన్నారు. ఈ అంశాలనన్నిటిని సోవియట్ యూనియన్‌కు భారత ప్రభుత్వం తెలియజేస్తూనే ఉంది. తాష్కెంట్ ఒప్పందం అమలులో ఏర్పడే విఘ్నాలను అధిగమించడానికి సోవియట్ నిరంతరమూ తోడ్పడగలదనే ఆకాంక్షను రాష్ట్రపతి రాధాకృష్ణ ప్రావదా విలేకరులకిచ్చిన ఇంటర్వ్యూలో వివరించారు.

చైనా నాయకుల పాకిస్తాన్ యాత్ర

చైనా అధ్యక్షుడు లిషావ్‌చీ విదేశాంగమంత్రి చెన్‌యీలు పాకిస్తాన్ పర్యటించనున్నారు. ఇందిరాగాంధి అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌తో చర్చలు జరిపే సమయంలోనే అయూబ్‌ఖాన్ లీషావ్‌చీతో చర్చలు జరుపుతూ ఉంటాడు. రావల్పిండిలో జరిగిన పాకిస్తాన్‌జాతీయ దినోత్సవ ప్రదర్శనలో చైనాసప్లయిచేసిన టాంకులను, విమానాలను పాకిస్తాన్ ప్రదర్శించింది.

ఇదంతా ఒక పథకం ప్రకారం జరుగుతున్నది.

తాష్కెంట్ ఒప్పందం కుదిరి, భారత పాకిస్తాన్ల మధ్య సఖ్యత ఏర్పడటం, భారత ఉపఖండంలో సోవియట్‌పట్ల సద్భావం పెరగటం ఏమాత్రం ఇష్టంలేని దేశం చైనా. తాష్కెంట్‌పట్ల తన సంతృప్తి పైకి ప్రకటించినా తిరిగి భారత పాకిస్తాన్లపై తన ఆధిపత్యాన్ని స్థాపించుకోవాలని చూస్తున్న దేశం అమెరికా.

భారత పాకిస్తాన్ల మధ్య ఉద్రిక్తతను రెచ్చగొట్టటానికి వీలైనదంతా చేయటానికి చైనా ఎప్పుడూ సిద్ధమే. ఆ అవకాశాన్ని వినియోగించుకుని, ఇటు భారత్‌ను బెదిరించటం, అమెరికాతో బేరమాడటం, పాకిస్తాన్ అధినేతల లక్ష్యం.

తాష్కెంట్ ఒప్పందంతో ప్రారంభమైన నవశకాన్ని కలుషితంచేసేయత్నాలు జరుగుతున్నాయి.

అమెరికాకు పూర్తి దాసోహం కావాలని గుత్తవర్గాల ఒత్తిడి

కాగా భారత ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరికూడా, సరిగ్గా అందుకు తోడ్పడేదిగా ఉంది.

చైనా నుండి పాకిస్తాన్ ఆయుధాలు పొందుతున్నదనీ, కనుకఅమెరికాపాకిస్తాన్‌కు ఆయుధ సహాయం చేయనేరాదని, చైనా ప్రమాదాన్ని ఎదుర్కోగలది భారతదేశమే కనుక, మాకుమాత్రమే ఆయుధ సహాయం చేయాలనే ధోరణిని భారత ప్రభుత్వవర్గాలు చేపట్టాయి. దేశంలోని గుత్త వర్గాలకు ప్రాతినిధ్యం వహించే పత్రికలన్నీ ఇదే ధోరణిని ప్రదర్శిస్తున్నాయి. ఇందిరాగాంధి అమెరికా ఊరికే వెళ్ళటం, రావటం కాక అమెరికాకోరే షరతులను అంగీకరించి, పాకిస్తాన్ కంటె భారతదేశం అమెరికాకు నిజమైన మిత్రదేశమని నిరూపించుకోవాలని సలహాలిస్తున్నారు. ఒత్తిడి చేస్తున్నారు.

ఇది అత్యంత ప్రమాదకరమైన ధోరణి.

పాకిస్తాన్ నిజస్వభావం తెలియక అమెరికా ఆ దేశానికి ఆయుధాలను సప్లయి చేస్తుందనుకోవటంకంటె ప్రమాదకరమైన భ్రమ మరొకటిలేదు.

గత సంవత్సరంలో కచ్‌లో ఒకసారి. కాశ్మీర్‌లో మరొకసారి. అమెరికా సహాయం చేసిన ఆయుధాలతోనే పాకిస్తాన్‌మనపై దాడి చేసిన విషయం అమెరికాకు తెలుసు. చైనానుండి పాకిస్తాన్ ఆయుధాలను కొంటున్న సంగతి అమెరికాకు తెలుసు. అయినా అమెరికా పాకిస్తాన్‌కు ఆయుధాలను అమ్ముతూనే ఉంది. బ్రిటన్ అదేపని చేస్తున్నది.

భారత దేశంపై రాజకీయ ఆర్థిక ఒత్తిడి తెచ్చి తన రాజకీయ వలయంలోకి లాక్కేందుకు అమెరికా మొదటినుండి అవలంబిస్తున్న ఎత్తుగడే ఇది. ఈ రోజున కొత్త విషయంకాదు.

ఈవిషయంలో అమెరికా చైనాలు రెండూ వేర్వేరు దృక్కోణాలనుండి ఒకే "లక్ష్యం" కొరకు కృషిచేస్తున్నాయి.

ఒకే లక్ష్యానికై విరుద్ధశక్తుల యత్నం

భారత్‌ను తన సాలిగూడులోకి లాక్కోవాలనేది అమెరికా యత్నం. అమెరికా సాలిగూడులోకి భారత్‌ను నెట్టాలనేది చైనా లక్ష్యం. భారత తటస్థ విధానం బూటకమనే తన వాదన రుజువు చేసుకునేందుకై చైనా మొదటి నుండీ చేస్తున్న పనే ఇది.

అమెరికా సాలిగూడులోకి ప్రవేశించే ప్రమాదకరమైన మార్గంలో భారత్ ప్రభుత్వం ఇదివరకే కొన్ని అడుగులు వేసింది.

ఉత్తర వియత్నాంపై అమెరికా విమాన దాడిని ఖండించటం మానివేసింది. దక్షిణ వియత్నాంకు వైద్య సహాయాన్ని పంపాలనే హంఫ్రీ కోర్కెను నిరాకరించినా, ఆ నిరాకరణలో నిశ్చితార్థంలేదు, తిరిగి అదే కోర్కెను జాన్సన్ కోరనున్నాడు. కనీసం అమెరికాలో ఉన్న భారతీయ డాక్టర్లు, దక్షిణ వియత్నాంలో సైన్యదళంగా పని చేయటానికి అంగీకరించాలని అమెరికా కోరనున్నట్లు తెలుస్తున్నది.

ఏదోవిధంగా దక్షిణ వియత్నాం కీలుబొమ్మ ప్రభుత్వానికి అండగా భారతదేశాన్ని కూడా ఇరికించి, భారత విదేశాంగ విధానాన్ని కళంకం చెయ్యాలనే దుష్ట పథకాన్ని పట్టుదలతో అమెరికా కొనసాగిస్తున్నది.

ఇందుకు ఇందిరాగాంధి అంగీకరిస్తేనే, ఆహారధాన్యాల సప్లయి. ఆర్థిక సహాయం, తదితర విషయాలన్నీ పైసలు అవుతాయని షరతు విధిస్తున్నది.

ప్రధాని. అమెరికాలో ఎదుర్కోనున్న ఈ సమస్య ఇది.

గత రెండునెలలుగా భారతదేశంలో ప్రజాతంత్ర శక్తులు పెద్ద ఎత్తున పోరాటాలు సాగిస్తున్నాయి. కేరళబంద్, బెంగాల్‌బంద్, బొంబాయి, నాగపూర్ జౌళి కార్మికుల సమ్మె, ఆంధ్రలోఎన్.జి.వోలపోరాటంఇవన్నీప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను మార్పింపటానికి జరుగుతున్న పోరాటాలు. రాజకీయాధికారం కైవసం చేసుకునేందుకు కాదు,

కాగా ఈ పోరాటాలు తమ రాజకీయాధికారానికి సవాలు అని వక్రభాష్యంచేస్తూ నిర్బంధ విధానంద్వారా ఉద్యమాలను అణచివేయాలని ప్రభుత్వం యత్నిస్తున్నది.

తన ప్రజా వ్యతిరేక ఆహార విధానాన్ని ప్రభుత్వం మార్చుకోవటంలేదు, పైగా అమెరికా దిగుమతులపై ఆధారపడి ఆహార సమస్యను పరిష్కరించాలని చూస్తున్నది.

వియత్నాంపై అమెరికాకు పక్కతాళం వేయాలని దేశంలోని ఏ అభివృద్ధి నిరోధక శక్తులు ఒత్తిడి తెస్తున్నాయో, ఆ శక్తులే ప్రజలపై తీవ్రనిర్బంధ విధానం ప్రయోగించాలని ప్రభుత్వానికి సలహా ఇస్తున్నారు.

ప్రజలపై నిర్బంధ విధానం, అమెరికాకు లొంగుబాటు

మీకు సహాయం కావాలంటే భారత విదేశాంగ విధానాన్ని, స్వతంత్ర ఆర్థిక వ్యవస్థ మూలసూత్రాలను పణంగా పెట్టమని అమెరికా యజమాని అడుగుతున్నారు. ఇందుకు భారత ప్రధాని లొంగిపోయినట్లయితే దేశంలోని ఏఒక్క ఆర్థిక సమస్య పరిష్కారం కాదు. సరికదా ఆర్థిక రాజకీయ పరాధీనత హెచ్చుతుంది. తాష్కెంట్ ద్వారా సాధించిన శాంతికి సైతం భంగం ఏర్పడుతుంది.

ఈ అంతర్జాతీయ చదరంగంలో భారతదేశం నేడొక పావుగా ఉంది.

ప్రధాని ఇందిరాగాంధి ఈ సమస్యస్వభావాన్ని, తీవ్రతను, ఏమాత్రం గుర్తించటమే లేదు.

ఉత్తర వియత్నాంలో అమెరికా దురాక్రమణ యుద్ధంపట్ల మౌనం వహించటం ద్వారా, అమెరికా ఆర్థిక సహాయాన్ని పొందాలని ఆమె యత్నిస్తున్నది. కేరళ, బెంగాల్, బొంబాయి తదితర ప్రజాతంత్ర ఆందోళనను ఎన్నికలకు ముందు సంవత్సరంలో ప్రతిపక్ష పార్టీలు సాగించే ఆందోళనలుగా ఆమె వ్యాఖ్యానిస్తున్నది.

ఇంతకంటె పొరపాటు అవగాహన మరొకటిలేదు.

భారత ఆర్థిక పరిస్థితి నేడొక విషమదశకు చేరుకున్నది. గుత్తవర్గాల దోపిడీ చరమస్థాయికి చేరుకున్నది. ధరల పెరుగుదల, దొంగవ్యాపారం, ఆర్థిక వ్యత్యాసాలు, వికృతరూపంలో తాండవిస్తున్నాయి. ఆహార ధాన్యాల టోకువ్యాపారం, విదేశీ వ్యాపారంవంటివి జాతీయంచేసి, సక్రమ భూసంస్కరణలద్వారా అధికోత్పత్తికి కృషి చేస్తేగాని సమస్యలు పరిష్కారం కావు. ప్రజలు, ప్రజాతంత్రవాదులు ఈ విషయమై పదే పదే చేస్తూవచ్చిన సూచనలన్నీ చెవిటివాని ముందు శంఖం ఊదినట్లయినాయి. ప్రభుత్వ అసమర్థతను అవకాశంగా తీసుకొని కార్మికుల కరువుభత్యంపైన, బోనస్‌పైన గుత్తవర్గాలు దాడిచేస్తున్నాయి.

ఈ దాడిని ప్రతిఘటించేందుకై నేడు దేశవ్యాపిత పోరాటాలు జరుగుతున్నాయి.

ఈ వాస్తవాన్ని గుర్తింపలేకపోవటం ప్రభుత్వవర్గాలలో పేరుకునిఉన్న సంకుచిత పార్టీ స్వార్థానికి తార్కాణం.

అనుభవంనుండి గుణపాఠాలు గ్రహించ నిరాకరణ

బెంగాల్, బొంబాయి, ఘటనలనుండి కేంద్రంగాని, రాష్ట్రప్రభుత్వాలుగాని గుణపాఠాలు గ్రహించటంలేదు. ఢిల్లీవెళ్ళి తిరిగి వచ్చిన ఆంధ్ర ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి యన్. జి. ఓల. కోర్కెలపట్ల సమరస వైఖరికిబదులు మొండి వైఖరిని అవలంబిస్తున్నారు.

నిరుపయోగమని అందరూ కంఠోక్తిగా నిరాకరించిన ఆహార సబ్సిడీ పథకాన్ని తిరిగి ప్రవేశపెడతానంటున్నారు, దీని ద్వారా ప్రభుత్వోద్యోగులు కోరిన మొత్తం లభిస్తున్నదంటూ ప్రకటనలు చేస్తున్నారు.

అదేగనుక నిజమైతే ఆ ఇచ్చేది ధాన్యరూపంలోఇవ్వాలనే పట్టుదలను ముఖ్యమంత్రి ఎందుకు ప్రదర్శించాలి. ధనరూపంలో ఎందుకివ్వరాదు?

ఈ నిరాకరణలోనే ఆహార సబ్సిడీ పథకంలోని మోసం వ్యక్తమౌతున్నది.

జూలై నాటికిగాని ఈ పథకం అమలు జరుగదు. ఆర్. టి. సి. విద్యుచ్ఛక్తి వంటి శాఖలు ఈ పథకాన్ని అమలు జరపడంలేదు. ఉద్యోగులు కోరిన కాంపెన్సేటరీ ఎలవెన్సు ప్రస్తావనలేదు. ఆర్. టి. సి తదితర ప్రభుత్వశాఖలవారి బోనస్ కోర్కె అంగీకరించబడలేదు.

ఏ విధంగా చూచినా ప్రభుత్వవైఖరి, ఉద్యోగులను రెచ్చగొట్టేదిగావున్నదే కానిసంతృప్తిపరచేదిగాలేదు.

ప్రభుత్వ శాఖలలో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు సమ్మెచేయటమూ, వీరి సంగతి చూద్దాం అనే పెత్తందారీధోరణిని ప్రభుత్వం ప్రదర్శిస్తున్నది. ఐ. యన్. టి. యు. సి. లోని ఒక వర్గం వారిచే, సమ్మెకు వ్యతిరేకంగా ప్రకటనలు చేయిస్తున్నది. పనిలోకి రాకపోతే క్రమశిక్షణాచర్యలు తీసుకుంటామని ఉద్యోగులను బెదరిస్తున్నది. దేశరక్షణచట్టాన్ని ప్రయోగిస్తానంటున్నది, ఇవేవీకూడా సమరసధోరణికి చిహ్నాలుకావు.

అమెరికా పోతూ, పోతూ ఇందిరాగాంధియో లేక కేంద్రమంత్రివర్గంలోనిఇతర సహచరులో ఎవరైతేనేమి ఆంధ్ర ప్రభుత్వానికి ప్రమాదకరమైన సలహా ఇచ్చారు.

తిరోగమన మార్గం

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తిరిగి మొండి వైఖరిని ప్రదర్శిస్తున్నది.

గోధుమ రేషన్ నైతే కొంత పెంచింది గాని. పోలీసు కాల్పులపై న్యాయ విచారణ విషయమైఇప్పటికీఅంతిమనిర్ణయంచేయలేదు దేశరక్షణ నిబంధనలక్రింద అరెస్టయినవారిని పూర్తిగా విడుదల చేయలేదు. కనుకనే తాను మార్చి 29న ప్రదర్శనలు, ఏప్రిల్ 6న సమ్మె జరుపుతామని వామపక్ష ఐక్య సంఘటన తెలియజేసింది.

నాగపూర్ జౌళికార్మికులు బోనస్ కొరకు, కరువుభత్యం కోతకు వ్యతిరేకంగా, సమ్మె జరుపుతున్నారు. కార్మిక నాయకుడు బర్దన్, 10 రోజులకుపైగా నిరాహారదీక్ష సాగిస్తున్నారు. జౌళి కార్మికులకు సానుభూతిగా నాగపూర్ నగరం అంతాబంద్‌కార్యక్రమం జయప్రదంగా జరిగింది.

కార్మిక మధ్య తరగతి ప్రజానీకంలో వ్యక్తమౌతున్న ఈ నవచైతన్యాన్ని గుర్తించక, ప్రతిపక్షపార్టీల పైననో మరెవరిపైననో ప్రభుత్వం నిందమోపి ప్రయోజనంలేదు.

దేశాన్ని ఎదుర్కొంటున్నఆర్థికసమస్యలు పరిష్కరింపటానికి ఒకే ఒక మార్గమున్నది.

గుత్తవర్గాలకు వ్యతిరేకంగా కఠిన చర్యలు తీసుకోవాలి. అత్యవసర పరిస్థితిని దేశరక్షణ చట్టాన్ని రద్దుచేసి, ప్రతిపక్షాల వారందరినీ విడుదల చేసి, వారిసహకారాన్ని పొందాలి.

ఈ సక్రమమైన మార్గాన్ని అనుసరించక, నిర్బంధ విధానంద్వారా ప్రజాతంత్ర శక్తులను అణచివేస్తూ, తమ పార్టీ స్వార్థప్రయోజనాల దృష్ట్యా ప్రతి సమస్యను ఆలోచిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తిరోగమన మార్గాన నడిస్తే, ఈ మార్గం చిట్టచివరకు అమెరికన్ సామ్రాజ్యవాదుల కబంధ కౌగిలిలోకి భారత్‌ను నెట్టి తీరుతుంది.

—బలరామమూర్తి.

నెల్లూరు అగ్గిపెట్టెల ఫ్యాక్టరీని జిల్లా కలెక్టరు శ్రావణకుమార్‌గారు దర్శించారు. 250 కార్మిక కుటుంబాలు పనిచేస్తున్నాయి. ఇందులో తయారవుతున్న "స్కైట్" "ఫ్రెండ్స్" బ్రేడ్ మార్కు అగ్గిపెట్టెల అమ్మకం పెరుగుతున్నది.

భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని ఉత్తేజపరచిన ఫ్రెంచి విప్లవం

శ్రీమతి ఇందిరా గాంధి అభిభాషణ

పారిస్, మార్చి 26

ఫ్రెంచివిప్లవంనుండి భారతజాతీయ స్వాతంత్ర్యోద్యమం ప్రభావితమైందని భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడిక్కడ అన్నారు.

శ్రీమతి ఇందిరా గాంధీకి ఫ్రెంచి అధ్యక్షుడు నేటి మధ్యాహ్నం విందుచేస్తూ టోస్టు ప్రతిపాదించిన సందర్భంలో జవాబిస్తూ ఆమె పైవిధంగా అన్నారు.

"మా జాతీయ స్వాతంత్ర్యోద్యమం స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అన్న మీ ఆశయాలనుండి ప్రభావితమైంది. ఆ ఆశయాలు మా నినాదాలయ్యాయి. అందువల్లనే ఫ్రాన్సు అంటే మాకు ప్రత్యేకమైన గౌరవ ప్రపత్తులున్నాయి" అని ఆమె అన్నారు.

శ్రీమతి గాంధి అమెరికా వెళుతూ రెండు రోజులపాటు ఫ్రాన్సులో పర్యటించే నిమిత్తం నేటి ఉదయం ఇక్కడికి వచ్చింది. ఈసందర్భంగా ఆమె ప్రసంగిస్తూ ఒకదానికొకటి అత్యంతదూరంలోవుండి, భిన్నత్వం కలిగివున్న దేశాలు అనేక ఉమ్మడి విషయాలనుకలిగివుంటటం చిత్రంగావుందన్నారు. శ్రీమతి గాంధీ స్వచ్ఛమైన ఫ్రెంచి భాషలో ప్రసంగిస్తూ ఇంకా ఇలా అన్నారు:

"గతంలో యూరప్‌లో ఫ్రాన్సు వహించిన పాత్రలాంటిదే ఆసియాలో భారతదేశం వహించిందని నేను భావిస్తున్నాను. ఫ్రాన్సులోని ఘటనలు, భావాలతో ప్రబుద్ధమై భారతీయ సంస్కృతి ఆసియా సరిహద్దులను అధిగమించి విస్తరించింది. ఆధునిక కాలంలో ఫ్రెంచి రచయితలు భావుకులు మా నాయకులపై ప్రభావం కల్పించారు. అని అన్నారు.

ఎలీసీ భవనంవద్ద ఆమె పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ "భారతదేశం అత్యంత క్లిష్ట సమయాన్ని ఎదుర్కొంటున్నది. మా లక్ష్యం శాంతి, అందువల్లనే మేము మనస్ఫూర్తిగా శాంతిని పెంపొందించాలనే ఆసక్తికలిగివున్నాం, భారతఫ్రాన్సు దేశాలు పరస్పర సన్నిహిత సంబంధాలనూ, సహకారాన్ని కలిగివుంటాయని అన్నారు.

మారుతున్న ప్రపంచంలో సమతూకాన్ని నిలబెట్టడానికి, శాంతి, అభ్యుదయాలను సాధించడానికి భారత ఫ్రెంచి దేశాల మధ్య రాజకీయ సహకారం తోడ్పడగలదని తాను అనిస్తున్నానని ఫ్రెంచి అధ్యక్షుడు డిగోల్ నేడు భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో అన్నారు.

శ్రీమతిగాంధీ గౌరవార్థం ఎలిసీభవనంలో ఇచ్చిన విందుసందర్భంగా డిగోల్ ప్రసంగిస్తూ పైవిధంగా అన్నారు. విందుకు పూర్వం డిగోల్, శ్రీమతి ఇందిరాగాంధీలు దాదాపు ఒక గంటపాటు సంభాషణలు జరిపారు.

సాంస్కృతికశాస్త్రీయ సహకార ఒప్పందం

భారత-ఫ్రాన్సులమధ్య త్వరలో జరగ గలదని శ్రీమతి ఇందిరాగాంధీ వెల్లడి

పారిస్, మార్చి 25

భారత - ఫ్రాన్సు దేశాల మధ్య త్వరలో సాంస్కృతిక, శాస్త్రీయ సహకార ఒప్పందం జరుగుతుందని భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడిక్కడ తెలియజేశారు.

ఫ్రెంచి ప్రధాని కార్యాలయంలో సంభాషణల అనంతరం ఆమె పత్రికా విలేకరులతో సంభాషిస్తూ పైవిధంగా తెలిపారు.

భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఫ్రెంచి ప్రధాని పాంపిడోతో ఒక గంటకు పైగా సంభాషణలు జరిపారు.

శాంతియుత ప్రయోజనాలకై అణువిజ్ఞాన పరిశోధనల సహకార విషయమై కూడా సంభాషణలు జరిపారా అన్న ప్రశ్నకు, "అణు శాస్త్రీయ రంగంలో సహకారం గురించి మేము చర్చించాము." అని ఆమె అన్నారు.

మరొక ప్రశ్నకు శ్రీమతి గాంధీసమాధానమిస్తూ భారతదేశంలో అణువిద్యుత్ కేంద్రం నెలకొల్పేవిషయమై భారత-ఫ్రాన్సు దేశాలమధ్య సంభాషణలు కొనసాగుతున్నాయన్నారు.

"ఈ విషయాన్ని ప్రస్తుతం మా రాయబారి చూస్తున్నారు"అని చెప్పారు.

ట్రాంబేవద్ద అణుప్రయోగశాల చందంగానే మద్రాసు ప్రాంతంలో ఫ్రాన్సు నెలకొల్పబోయే అణు విద్యుత్‌కేంద్రం భారత-ఫ్రాన్సు దేశాల మధ్య సహకారానికి నూతన చిహ్నంగావుంటుందని ఫ్రెంచి ప్రధాని, భారత ప్రధానికి చెప్పినట్లు ఫ్రెంచి వర్గాలవారు చెప్పారు.

ఫ్రెంచి పెట్రోలు పరిశోధనా సంస్థ, భారత పెట్రోలు పరిశోధనా సంస్థల మధ్య సహకారం ఇతోధికంగా పెంపొందగలదని వీరు చెప్పారు.

పారిస్‌లో శ్రీమతి గాంధీతో సంభాషించే సందర్భంలో గత సంవత్సరం ఫిబ్రవరిలో తాను జరిపిన భారత్ పర్యటనను గుర్తుచేసి భారతీయ సంస్కృతి, ఇటీవలి సంవత్సరాలలో భారతదేశం సాధించిన విజయాలు తనను ఎంతగా ముగ్ధుణ్ణిచేశాయో వివరించినట్లు తెలుస్తున్నది.

సోషలిస్టు దేశాలతో వాణిజ్యం లాభకరం

స్వతంత్రపార్టీ సభ్యుని అనుచితవ్యాఖ్యలకు వాణిజ్యమంత్రి శ్రీ మనూభాయిషా నిరసన

న్యూఢిల్లీ, మార్చి 25

సోషలిస్టు దేశాలతో భారతదేశం వాణిజ్యాన్ని సాగించటం అత్యంత లాభదాయకమని, సిద్ధాంత సమస్యలతో నిమిత్తం లేకుండా ప్రపంచంలోని దేశాలన్నింటితో వాణిజ్యం చేయటం మన విధానమని కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ మనూభాయిషా ఈ రోజు లోక్‌సభలో తన శాఖ పద్దుపై జరిగిన చర్చకు జవాబుచెప్తూ స్పష్టం చేశారు.

భారతదేశంపట్ల వాణిజ్యరంగంలో తూర్పు యూరప్ దేశాలు అత్యంత సానుభూతిని అవ రాన్ని చూపుతున్నాయని మంత్రి చెప్పారు.

వాణిజ్య విషయంలో సమానత్వ ప్రాతిపదికపైన ఒడంబడికలు జరగాలనేది తన అభిమతమని ఆయన అన్నారు.

స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీదండేకర్ తన ప్రసంగంలో తూర్పు యూరప్‌దేశాలతో చేస్తున్న వాణిజ్యంగురించి చేసిన వ్యాఖ్యలు అనుచితంగా వున్నాయని మంత్రి విమర్శించారు.

పరస్పర లాభదాయకమైన పద్ధతిలో తూర్పు యూరప్ దేశాలతో మన వాణిజ్య సంబంధాలున్నాయని స్పష్టం చేశారు. ఆదేశాలలో మన వాణిజ్యం దినదినాభివృద్ధి చెందుతోందని చెప్పారు.

శ్రీ మనూభాయిషా తన ప్రసంగంలో ఇంకా యిలా అన్నారు.

"వలసదాస్య శృంఖలాల మూలంగా మన వాణిజ్యం విస్మరింపబడింది. ఇంకా నేటికీ ఆదేస్థితిలో వుండటం ఏమాత్రం క్షేమంకాదు. బహుశా దండేకర్ ఇంకా ఆనాటి స్థితిలోనే మన వాణిజ్యం వుండాలని కోరుకున్నట్లుంది.

దండేకర్ రాజకీయాభిప్రాయాలు ఏమైనా నాకు నష్టంలేదు. కాని ఆయన గొప్ప దేశాలని పొగిడే దేశాలే, సోవియట్ యూనియన్. ఇతర తూర్పు యూరప్ దేశాలు వాణిజ్య సంబంధాల కోసం మంత్రులతో కూడిన ప్రతినిధి వర్గాలను పంపిస్తున్నాయి. అందువల్ల వాణిజ్య విషయంలో ఏవో రాజకీయాభిప్రాయాలు దృష్టిలో పెట్టుకొని మాట్లాడవద్దని నామనవి.

ఎగుమతులను ప్రోత్సహించడం, దిగుమతులతగ్గింపువర్యలు గురించి శ్రీ షా ప్రస్తావించి, మనం అనుసరించుతున్న పారిశ్రామిక విధానం ఫలితంగా, పది సంవత్సరాల క్రితం ఏడాది 18 మన యంత్ర ఉత్పత్తుల విలువ 10 కోట్లు వుంటే, ఈ ఏడాది 335 కోట్లకు పెరిగింది, వచ్చే ఏడాదికి 600 కోట్లకు పెరుగుతాయి." అని చెప్పారు.

దిగుమతుల విధానం అసంతృప్తికరంగా వున్నదని అంగీకరించారు. వివిధ శాఖలమధ్య సమన్వయం సరిగా జరగటంలేదని చెప్పారు.

వనరులు తక్కువగా వుండటం, దిగుమతులకు డిమాండ్ అధికంగా వుండటంవల్ల ఈ రంగంలో ఆశ్రిత పక్షపాతం జరుగుతున్నదని చెప్పారు.

జౌళి పరిశ్రమ రంగంలో మనం మిగతా దేశాలస్థాయికి చేరుకున్నామని, జౌళి పరిశ్రమ కార్మికులు నిరుద్యోగానికిగురికాకుండా ప్రభుత్వం జాగ్రత్త వహిస్తుందని హామీ యిచ్చారు.

ఏప్రిల్ 6 న బెంగాల్‌లో సార్వత్రిక సమ్మె తథ్యం

వామపక్ష ఐక్య సంఘటన పునరుద్ఘాటన

కలకత్తా, మార్చి, 25

రాష్ట్రవ్యాపితంగా ఏప్రిల్ 6న సార్వత్రిక సమ్మె, హర్తాళ్ జరగాలన్న నిర్ణయాన్ని నేడు బెంగాల్ వామపక్ష ఐక్యసంఘటన పునరుద్ఘాటించింది.

పదిపార్టీలతో కూడిన ఈ ఐక్యసంఘటన ప్రతినిధులు నేడు సమావేశమై, గత రాత్రి ప్రభుత్వం రేషనింగ్ పెంచుతూ చేసిన ప్రకటనను చర్చించింది.

తర్వాత ఐక్యసంఘటన ఒక పత్రికా ప్రకటనలో ఇలా తెలియచేసింది:

"ఐక్యసంఘటన కోర్కెలను తీర్చుట ద్వారా ప్రజల బాధలను తగ్గించి వారికి సహాయం ఇచ్చే విశాలమైన ఉదార బుద్ధిని ప్రదర్శించడానికి బదులుగా ముఖ్యమంత్రి బేరమాడే పద్ధతికి దిగసాగారు. ఐక్యసంఘటన కోర్కెలు పరస్పర సంబంధం కలవి. వాటిని అన్నిటినీ కలిపి పరిష్కరించాలి. కాని ముఖ్యమంత్రి బేరం ఆడుతూ, ఏవో కొద్ది సౌకర్యాలు కల్గించుతున్నారు. ప్రజలు ఈ రాజకీయ మోసానికి లోనుకాజాలరు."

బెంగాల్‌లో అఖిలపక్ష ఆహార కమిటీ

ముఖ్యమంత్రి ప్రకటన

కలకత్తా, మార్చి 25

"ఆహార విధానాన్ని సమర్థవంతంగా అనుసరింపచేయడానికిగాను" రాష్ట్ర స్థాయిలో అఖిలపక్ష కమిటీని నెలకొల్పినట్లు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ శాసనసభలో నేడు ప్రకటించారు.

ముఖ్యమంత్రిగాక మరో 32 మందిసభ్యులుగల ఈ కమిటీలో తొమ్మిదిమంది ప్రతిపక్ష నాయకులున్నారు. వీరిలో శాసనసభా ప్రతిపక్ష నాయకుడు శ్రీ జ్యోతిబాసు పార్లమెంటు సభ్యులు రేణూచక్రవర్తి (కమ్యూనిస్టు) అతుల్యఘోష్ (కాంగ్రెస్) ఉన్నారు.

ముఖ్యమంత్రితో చర్చలు

కలకత్తా, మార్చి 27

ఈరోజు ఉదయం బెంగాల్ ముఖ్యమంత్రితో వామపక్ష ఐక్యసంఘటన నాయకులు 1½ గం. చర్చలు జరిపారు.

సమావేశం అనంతరం జ్యోతిబాసు పత్రికలవారితో మాట్లాడుతూ మార్చి 29 న ప్రదర్శనలు, హర్తాళ్ జరుగుతాయని తెలిపారు.

పోలీస్ కాల్పులపై న్యాయ విచారణ జరపాలని డిమాండ్

ఆహార ప్రదర్శకులపై అన్యాయంగా జరిపిన పోలీస్ కాల్పులపై న్యాయవిచారణకు బెంగాల్ ముఖ్యమంత్రి అంగీకరించకుండా రాష్ట్ర ప్రజలకు రేషన్ పెంచి. సరిపెట్ట జూడటం అనుచితమని పార్లమెంటు సభ్యులు శ్రీ భూపేష్‌గుప్తా. శ్రీమతి రేణూచక్రవర్తి నేడొక ప్రకటనలో విమర్శించారు.

'ఇదొక రాజకీయ ఎత్తుగడ' అని వారు అన్నారు.

ఆహార ఆందోళన సందర్భంలో అరెస్టయినవారి విడుదలకు, కాల్పుల్లో మృతిచెందినవారికుటుంబాలకు. నష్టపరిహారం యివ్వడానికి ప్రభుత్వం ఇంకా సమ్మతింపలేదని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

క్లిష్టసమయంలో రాజకీయ చదరంగం ఆడటానికి యత్నిస్తున్నది పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రేనని వారు చెప్పారు.

ప్రపంచ పౌరుడు నెహ్రూ

ఔరంగబాద్‌లో నెహ్రూ విగ్రహాన్ని ప్రతిష్టిస్తూ రాష్ట్రపతి ప్రసంగం

ఔరంగబాద్ మార్చి 25

జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ, మతైక, విద్వేషాలకు అతీతుడైన మహోన్నత వ్యక్తి. కుల, మత జాతి, భేదాల నెన్నడూ ఆయన పరిగణనలోనికి తీసికొనే వాడు కాదు. అని రాష్ట్రపతి రాధాకృష్ణన్ నేడిక్కడ జవహర్‌లాల్ నెహ్రూకు జోహార్లు అర్పించారు.

ఔరంగాబాద్‌లో నెహ్రూ విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు శ్రీ రాధాకృష్ణ నేడిక్కడకు వచ్చారు.

రాష్ట్రపతికి విమానాశ్రయంలో మహారాష్ట్ర గవర్నర్ శ్రీ పి. వి. చెరియన్ పలువురు మంత్రులు స్వాగతంయిచ్చారు.

రాష్ట్రపతితోపాటు రక్షణశాఖ మంత్రి శ్రీ చావన్‌కూడా ఔరంగాబాద్ వచ్చారు.

నెహ్రూ విగ్రహావిష్కరణ సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగిస్తూ గత కాలంలోని పరిస్థితులనుండి నెహ్రూ ఉత్తేజం పొందారు. భవిష్యత్తులో విశ్వాసాన్ని కలిగి వుండేవారు. దేశ ప్రజలు తమ దేశాన్ని చూసుకొని గర్వపడేవిధంగా దేశాన్ని తీర్చిదిద్దేందుకు కృషి సల్పారు అని అన్నారు.

దేశ ప్రజల్లో ఉన్నత గుణగణాలను పెంపొందించేందుకు దేశ ప్రజలు తమ దేశాన్ని ప్రభుత్వాన్ని చూసుకొని గర్వపడేందుకు నెహ్రూ తన జీవిత కాలమంతా కష్టించి పని చేశారని రాష్ట్రపతి అన్నారు,

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"నెహ్రూ శాంతికాముకత జగద్విఖ్యాతి చెందింది, శాంతిదూతగా ఆయన ప్రపంచ ప్రజల్లో గుర్తింపబడ్డారు.

ప్రపంచంలో శాంతిని సుస్థిరం చేసేందుకు దేశ ప్రయోజనాలను సైతం నెహ్రూ త్యాగం చేశారు అని రాధాకృష్ణన్ అన్నారు.

నెహ్రూను మొట్టమొదట ప్రపంచ పౌరునిగా గుర్తించాలి. తర్వాతనే ఆయన భారత పౌరుడు అని రాధాకృష్ణన్ అన్నాడు.

రక్షణశాఖ మంత్రి శ్రీ చావన్, రాష్ట్ర మంత్రులు పలువురు ఈ సందర్భంగా నెహ్రూకు జోహార్లర్పిస్తూ ప్రసంగించారు.

మహారాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో రాష్ట్రపతి రెండు రోజులపాటు పర్యటిస్తారు.

తుంగభద్ర ప్రాజెక్టు వద్ద పంచదార ఫ్యాక్టరీ నిర్మాణం

మైసూరు ప్రభుత్వ పరిశీలన

బెంగుళూరు, మార్చి 25

తుంగభద్ర ప్రాజెక్టు ప్రాంతంలో పల్లికి రంగంలో ఒక పెద్ద పంచదార ఫ్యాక్టరీని నిర్మించాలనే ప్రతిపాదన మైసూరుప్రభుత్వం పరిశీలనలో వుంది.

ఈ విషయాన్ని మైసూరు పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. మల్లప్ప ఈ రోజు శాసనసభలో చెప్పారు.

పరిశ్రమమంత్రి పద్దుపై జరిగిన చర్చకు ఆయన జవాబు చెప్తూ, ప్రస్తుతం రాష్ట్రంలో 8 ఫ్యాక్టరీలు వున్నవని, మరొకటి నిర్మాణంలో వుందని అన్నారు.

కాకినాడ వద్ద లారీ ప్రమాదం

నలుగురి మృతి; ముగ్గురికి గాయాలు

కాకినాడ, మార్చి 25

కాకినాడకు 7 మైళ్ళ దూరంలో వెంకటకృష్ణనాయపురం సమీపంలో గత రాత్రి ఒక లారీ ప్రమాదం జరిగిన ఫలితంగా నలుగురు వ్యక్తులు అక్కడి కక్కడే మరణించారు. లారీక్లీనరు తీవ్రంగా గాయపడ్డారు. డ్రైవరు, ముందు సీట్లో కూర్చున్న మరొక వ్యక్తి గాయపడ్డారు. ఈ లారీ నెంబరు ఎ. పి. వి. 631. ఇది కంకర తీసుకొని వెళుతున్నది. పోలీసులు ఈ ప్రమాద విషయమై దర్యాప్తు కొనసాగిస్తున్నారు. (వి. వి.)

22 న జరిగిన ఎన్. జి. వో. ప్రదర్శనలు

పెద్దాపురం, మార్చి 26

పెద్దాపురంలో యన్. జీ. వో. లు 22 వ తేదీన బ్రహ్మాండమైన ఊరేగింపు జరిపారు. దీనిలో వంద సైకిళ్ళు సుమారు 500 వందల మంది పాల్గొన్నారు. రాత్రికి శ్రీ కామాక్షి హాలులో జిల్లా టీచర్సు యూనియన్ సభ్యులు శ్రీ దొంకాడ సత్యన్నారాయణ అధ్యక్షతను సభ జరిగింది.

కర్నూలులో 22 వ తేదీ సాయంత్రం ఎన్. జీ. వో. హోమ్ నుండి సుమారు వెయ్యి మంది ఎన్. జీ. వో. లు ఊరేగింపు జరిపారు. తరువాత జిల్లా ఎన్. జీ. వో. సంఘ ధర్మకర్తయైన శ్రీ డి.ఎన్. నాయుడుగారి అధ్యక్షతను సభ జరిగింది. ఉపాధ్యాయసంఘ ప్రతినిధి శ్రీ సత్యానందం, మునిసిపల్ వర్కర్సు ప్రతినిధి శ్రీ రామారావు, గవర్నమెంటు ప్రెస్ ప్రతినిధి శ్రీ థామస్‌రెడ్డి, శాసనసభ్యులు శ్రీ పూల సుబ్బయ్య, శ్రీ సూర్యనారాయణరెడ్డి(అన్నకేటు)గార్లు ఉపన్యసించారు. 29 న పని నిలుపుదలకు తీర్మానించారు.

రామచంద్రపురంలో

తూర్పు గోదావరిజిల్లా రామచంద్రపురం తాలూకా మండపేట పట్టణంలో రాయవరం పంచాయతీ సమితి, కపిలేశ్వరపురం పంచాయతీ సమితులకు చెందిన అన్ని శాఖలల ఎన్. జి. వో లు 22 న ఊరేగింపు జరిపారు. ఆ యా సంస్థల ప్రతినిధులు మాట్లాడారు.

కరీంనగరు

మార్చి 29 న పని నిలుపుదలకు కరీంనగరుజిల్లాలోని ఎన్. జి. వోలు, ఉపాధ్యాయులు. వివిధ సంస్థల కార్మికులు ఈనెల 22 న ప్రభుత్వ వైఖరికి అసమ్మతిగా జరిగిన ప్రదర్శనలో బహిరంగసభలో తమ సంసిద్ధతను తెలియజేశారు.

22 న జరిగిన ప్రదర్శనలో 4 వేలమంది పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో ఎన్. జి. వో. లు. ఉపాధ్యాయులు. 4 వ తరగతి ఉద్యోగులు. మున్సిపల్‌కార్మికులు, హైవేస్, పబ్లిక్‌హెల్త్, ఆర్. టి. సి. ఉద్యోగులు పాల్గొన్నారు.

ఈ ప్రదర్శన కరీంనగరు చరిత్రాత్మకమైనది.

ప్రదర్శన అనంతరం బహిరంగసభ జరిగింది. ఆ సభలో కార్మికసంఘ నాయకులు డాక్టరు సి. హెచ్. వెంకటరామారావు, అన్ని యూనియన్ల ప్రతినిధులు ప్రభుత్వ విధానానికి అసమ్మతి తెలుపుతూ ఉపన్యసించారు.

సహకార రంగంలో పంచదార ఉత్పత్తి

న్యూఢిల్లీ, మార్చి 25

సహకార పంచదార పరిశ్రమలో పంచదార ఉత్పత్తి 9.40 లక్షల మెట్రిక్ టన్నులు వుంటుందని 1965-66 సంవత్సరపు అంచనాలు తెలుపుతున్నవి. వీనివల్ల 1.34 లక్షల మెట్రిక్ టన్నుల పెరుగుదలను చూపుతున్నది.

అమెరికా సైనిక స్థావరాల రద్దుకు ఫ్రాన్సు ప్రతిపాదనలు

పారిస్, మార్చి 26

పారిస్ సమీపంలోగల అమెరికా. కెనడాకు చెందిన 23 సైనిక స్థావరాలను తీసివేసేందుకు ఫ్రెంచి ప్రభుత్వం నిర్దిష్ట ప్రతిపాదనలను రూపొందిస్తున్నది.

యూరప్‌లోని మిత్రరాజ్యాల ప్రధాన కేంద్రాల రూపంలో ఈ సైనిక స్థావరాలు నెలకొల్పబడి వున్నాయి.

ఈ చర్య ఫలితంగా ఫ్రాన్సు రక్షణకు గాని, నాటోకూటమిలోని సభ్య దేశాల రక్షణకుగాని ఎట్టి భంగం కల్గదని ప్రభుత్వ వర్గాలు చెప్పాయి.

నాటో కూటమి నుండి ఉపసంహరించుకుంటూ ఫ్రాన్సు పంపిన మెమొరాండంకు నాటో రాజ్యాలనుండి సమాధానం వచ్చేంతవరకు ఇప్పుడు ఫ్రాన్సు ప్రభుత్వం రూపొందిస్తున్న నిర్దిష్ట ప్రతిపాదనలు వెల్లడించబడకపోవచ్చునని తెలుస్తున్నది.

ఇంతవరకు అమెరికా అధ్యక్షుడు జాన్సన్ బ్రిటీష్ ప్రధాని విల్సన్ ఇటలీ అధ్యక్షుడు గినెప్పీసరగాత్, పశ్చిమ జర్మనీ అధికారి లుడ్విగ్ ఎర్‌హార్డులనుండి పారిస్ ప్రభుత్వానికి జవాబులు అందినట్లు తెలుస్తున్నది.

హ్యూబర్ట్ హంఫ్రీని వీడని ఆశ

ఫ్రాన్సు తిరిగి నాటోలోకి ప్రవేశించగలదని భావన

వాషింగ్టన్, మార్చి 25

నాటోనుండి ఫ్రాన్స్ ఉపసంహరించుకోవాలని ఫ్రాన్సు అధ్యక్షులుతీసుకున్న నిర్ణయం విచారకరమైనదని అమెరికా ఉపాధ్యక్షుడు శ్రీ హ్యూబర్టు హంఫ్రీ నేడు రేడియో ఇంటర్వ్యూలో చెప్పారు.

తిరిగి ఏదో ఒకనాడుఫ్రాన్సు నాటోలోనికి రాగలదని తాను భావిస్తున్నానని ఆయన అన్నారు.

నాటోను గురించి పునః పరిశీలించవలసిన అవసరం వున్నదనీ ఆయన అంగీకరించారు. అలాంటి పునః పరిశీలన నాటో రాజ్యాల మధ్య సన్నిహిత సంబంధాలను మరింత పటిష్టం చేసేందుకు తోడ్పడ గలదని ఆయన అన్నారు.

దేశాభివృద్ధిలో స్థానిక సంస్థల బాధ్యత

రాష్ట్రపతి ప్రసంగం

ధూలియా, మార్చి 28

బృహత్తరసమస్యలను ఎదుర్కొనేందుకు దేశాన్ని సిద్ధం చేయాలని స్థానిక స్వపరిపాలనా సంస్థలకు నేడిక్కడ రాష్ట్రపతి రాధాకృష్ణ విజ్ఞప్తి చేశారు.

ధూలియా మున్సిపల్ నూతన భవనానికి శంకుస్థాపన చేస్తూ ఆయన పై విధంగా అన్నారు.

స్థానిక సంస్థలలో ప్రజా సంక్షేమాన్ని అభివృద్ధి చేసేందుకు అన్నిజాతులు, తెగలు ఐక్యంగావాలని ఆయన అన్నారు.

ధూలియా ప్రాంతంలో రాష్ట్రపతికి ఘన స్వాగతం యిచ్చారు.

రక్షణమంత్రి శ్రీవై. బి. చావన్, మహారాష్ట్ర గవర్నరు శ్రీ పి. వి. చెరియన్ రాష్ట్రపతిని అనుసరించారు.

లోక్‌సభలో కోరం కోసం కాంగ్రెస్ చీఫ్‌విప్ పాట్లు

న్యూఢిల్లీ, మార్చి 25

వివిధ మంత్రిత్వశాఖల పద్దులపై చర్చలు జరిగే సందర్భంలో సభలో కోరం వుండేటట్లు వ్యవహరించాలని కాంగ్రెస్ పార్టీ చీఫ్‌విప్ శ్రీ జగన్నాథరావు ఉప పార్టీ సభ్యులకు సర్క్యులర్ పంపారు.

దర్శి లక్ష్మయ్య స్మారకదినోత్సవం

ఈనెల 30 వ తేదీన పెదకూరపాడులో

పెదకూరపాడు మార్చి 26

కీ॥శే॥ శ్రీ దర్శి లక్ష్మయ్య స్మారక దినోత్సవం ఈనెల 30 వ తేదీన గుంటూరుజిల్లా సత్తెనపల్లి తాలూకా పెదకూరపాడులో జరుగుతుంది.

ఈ సందర్భంలో స్మారక స్థూపం ఆవిష్కరణముసుగుకార్యక్రమాలుంటాయి. ఈ కార్యక్రమాల్లో వేలాదిగా పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఆహ్వాన సంఘం విజ్ఞప్తి చేస్తున్నది.

శ్రీ 'వాసిష్ఠ' ఆకస్మిక మృతి

విజయవాడ, మార్చి 25

వృషాదవి, జనస్థానం, అంబ్రిస్, రాచప్పడు ఆదిగా గల కథల రచయిత, ప్రస్తుతం విశాలాంధ్ర ప్రచురణాలయం వారు ప్రచురిస్తున్న ఆంధ్ర చారిత్రాత్మక నవల 'సత్యాగ్రహ' రచయిత అగు శ్రీ 'వాసిష్ఠ' కలం పేరుగాగల శ్రీ అయ్యల సోమయాజుల మహాదేవశాస్త్రిగారు, కీర్తిశేషులు కావ్యకంఠ శ్రీ గణపతి మునీంద్రుల ఏకైక పుత్రులు, ఆదివారం మార్చి 20 న మధ్యాహ్నం మూడు గంటలకు అకస్మాత్తుగా గుండె నొప్పివచ్చి మరణించారని తెలుపుటకు మిక్కిలి విచారిస్తున్నాము.

గాంధర్వ విధిని వివాహమాడనున్న ప్రేమికులు
శకుంతలా దుష్యంతులుగా బి. సరోజాదేవి, ఎన్. టి. రామారావు

★ శకుంతల ★

మహాభారతములోని శకుంతలగాథను కాళిదాస మహాకవి అనన్యమైన రీతిలో రమణీయంగా వర్ణించాడు. ముఖ్యంగా దుష్యంతునిలోని ధూర్తత్వమును పరిహరించి అతనిని ఉదాత్తనాయకుని కావించాడు. అందుకు దూర్వాస మహాముని శాపాన్ని కల్పించి, రాజముద్రిక దొరకగానే పశ్చాత్తాపానలంలో ముంచి, అతనిని పరిశుద్ధుని చేశాడు. ఇంద్రుని పిలుపున రాక్షస సంహారానంతరం అమరావతి నుండి తిరిగివస్తూ త్రోవలో మరీచాశ్రమంలో తలదాచుకొంటున్న, పరాధీనురాలు దగ్గయైన, శకుంతలలో అతనికి పునస్సమాగమమును సంఘటింపజేశాడు. ఈ విధంగా ఆ దంపతులను, విశేషించి ముగ్ధ, శృంగార, శోక మూర్తియైన శకుంతలను ఆమహాకవి మానవ హృదయాలలో మరపురాని రీతిగా సుప్రతిష్ఠం చేశాడు. మహిళామణుల సద్గుణ రాశికి ఆమెను ఆ మహాకవి ప్రతీకంగా నిలిపి వెళ్ళాడు.

అందుకేగదా,
"కావ్యేషు నాటకం రమ్యం
నాటకేషు శకుంతలా" అన్నారు.

ఇన్నాళ్ళయినా, కాళిదాసుని అభిజ్ఞాన శాకుంతలము పైన ఈ వ్యాఖ్య బాధింపబడలేదు. సరికదా, ఇంకింత నిజమా అన్నట్లు భారతీయేతరులయిన వారు కూడా ఆ నాటకాన్ని నటించి తనివి పొందుతున్నారంటే, అందులోని, ఆ గాథలోని నాటకీయతకు, ఆ సంభాషణాచాతురికీ, ఆ వర్ణనలలోని మాధుర్యానికి పరవశించే గాదా? మరొక విధంగా సాధ్యమా?

- నిర్మాణం : రాజ్యం పిక్చర్సు
- నిర్మాతలు : శ్రీధరరావు, రాజ్యం
- దర్శకత్వం : కె. కామేశ్వరరావు
- కథ : కాళిదాసుని "అభిజ్ఞాన శాకుంతలము"
- ఛాయ : ఎం. ఏ. రహమాన్
- కళ : టి. వి. ఎస్. శర్మ
- సంగీతం : ఘంటసాల
- మాటలు : సముద్రాల.
- పాటలు, పద్యాలు : సముద్రాల, శ్రీశ్రీ, దాశరథి, ఆరుద్ర, కొసరాజు, కీ॥ శే॥ కందుకూరి వీరేశలింగం పంతులుగారు
- శ్లోకాలు : మహాకవి కాళిదాసు
- నృత్యం : హీరాలాల్, వెంపటి
- కూర్పు : ఎస్. పి. యస్. వీరప్ప
- విడుదల : రాజశ్రీ
- నేపథ్యగానం : ఘంటసాల, సుశీల, లీల, వైదేహి, మాధవపెద్ది, పిఠాపురం, రాఘవులు.
- నటీనటులు : ఎన్. టి. రామారావు, బి. సరోజాదేవి, 'పద్మశ్రీ' నాగయ్య, శారద, గీతాంజలి, నిర్మల, పద్మనాభం, ఇ.వి సరోజ, ముక్కామల, పుష్పవల్లి, రేలంగి, రమణారెడ్డి, కీ॥ శే॥ కె. వి. యస్. శర్మ మొదలగువారు.

ఈ కథను హిందీ భాషలో శాంతారాం గారు రెండుసార్లు నిర్మించారు. తెలుగులో చలనచిత్ర నిర్మాణం మొదలయిన తొలిరోజులలో, 1932 లో నిర్మించారు. తిరిగి యిప్పుడు రాజ్యం పిక్చర్సువారు నిర్మించారు.

రెండున్నర సంవత్సరాల నాడు 'నర్తనశాల' చిత్రాన్ని నిర్మించి, ప్రజల, కళాభిమానుల మన్ననలతో పాటు, రాష్ట్రపతి నుండి 'అఖిల భారత ప్రశంసాపత్రము'ను పొందిన రాజ్యం పిక్చర్సువారు, అంతే శ్రద్ధాశ్రమలతో యిప్పుడు శాకుంతలాన్ని నిర్మించారు. అప్పటివలెనే యిప్పుడుకూడా, బహుకొద్ది లోపాలున్నా, మొత్తంగాచూచినప్పుడు మన్ననకు పాత్రం కాదగియున్నదీ చిత్రం.

ఉభయులుకూడా అభిజ్ఞాన శాకుంతలమే మూలమైనా రాజ్యం పిక్చర్సువారు అభిజ్ఞాన శాకుంతలాన్ని సంపూర్ణంగా అనుసరించారు. శాంతారాంగారు 'స్త్రీ'లో మరీచాశ్రమప్రవేశ స్థితిని నివారించి శకుంతల స్వయంగా అడవిలో నివసిస్తున్నట్లు చిత్రించారు. ముద్రయైన దుష్యంతుడు [illegible] పుంసాట తన [illegible] ఆయన రాజ్యం [illegible].

ప్రస్తుతం రాజ్యం [illegible] శకుంతల [illegible] చెప్పారు. [illegible] రోచితమైన కొన్ని సన్నివేశాలనుకూడా ఊహించారు. పరిత్యక్త అయిన శకుంతల రాజమందిరంనుండి వెలువడగా ఒక దేవకాంత ఆమెను వియన్మార్గంలో కొనిపోయెనని దుష్యంతునికి తెలియజేయడం మినహా కాళిదాసుని సంభాషణలను ప్రధానాధారంగా చేసుకొన్నారు.

శచీతీర్థంలో రాజముద్రికను పోగొట్టుకొన్న శకుంతల ఇదిగో ముద్రిక చూడమని చేయిచాపినప్పుడు కోపోద్రిక్తుడైన దుష్యంతుడు ఆమెను కులటగా, స్వేచ్ఛాచారిణిగా నిరసించినట్లు కొన్ని కొన్ని అనువాదాలలో అనుసరణలలో వుండగా, కవి దానిని పరిహరించి కాళిదాసుడు పెంచిన ఆ పాత్రకు మరింత మంచిని చేకూర్చారు. (శాంతారాం గారి 'స్త్రీ' లో కూడా 'కులటా' అనిపించారు) చూడటానికిది చిన్నదిగా తోచినా దుష్యంతుని పాత్రకు, ఆపాత్రధారి నటనకు మెరుగులు దిద్దింది. అక్కడ్డిపాటి, దురుసుతనాన్ని కూడా, సరిచేసినారు.

* * *

హస్తినాపురాధీశుడైన దుష్యంతుడు (రామారావు) వేటకైవచ్చి, కణ్వమహర్షి (నాగయ్య) ఆశ్రమంలో, ఆయన పెంపుడు కూతురయిన శకుంతల (సరోజాదేవి) సౌందర్యానికి ముగ్ధుడై ఆమెను ప్రేమించాడు. పెరిగినది తాపసకన్యగానైనా, పుట్టినది క్షత్రియ కన్యగా గనుక గాబోలు, శకుంతలకూడ దుష్యంతునియందు రాగబద్ధయైనది, గాంధర్వ రీతిని వివాహమాడింది. రాజ కార్యాతురతలో రాజధాని కేగుతూ దుష్యంతుడామె కొక ఉంగరాన్ని యిచ్చాడు.

కాని యింతలో దుర్వాసముని (కీ॥ శే॥ కె. వి. యస్. శర్మ) శాపం వల్ల ఆమెను దుష్యంతుడు మరచాడు. ఆసన్న ప్రసవ

మగని యింటికి శకుంతలను పంపుతూ
రుద్ధకంఠుడైన కణ్వ మహర్షి

యైన ఆమెను సలాంఛనముగా మగనింటికి కణ్వమహర్షి పంపించాడు.

కాని దుష్యంతు డామెను స్వీకరించలేదు. తన దురదృష్టానికి ఆమె వగచింది.

ఇంతలో రాజుకు, లోగడ శకుంతలకు తానిచ్చియుండిన ఉంగరం, బెస్తవారివల్ల దొరికింది. తన తప్పుకు రాజు ఎంతగానో దుఃఖపడ్డాడు. కానిశకుంతల ఎక్కడున్నదో!

దేవేంద్రుని పిలుపున రాక్షస సంహారం కావించి, వియన్మార్గంలో వస్తున్నదుష్యంతుడు హిమావలంలోని మరీచాశ్రమాన్ని చూచి అక్కడ ఆగుతాడు. అక్కడ శకుంతలా పుత్రుని చూచి ఒకానొక మమతవల్ల తానే ఆ బాలుని తండ్రిగా గుర్తించాడు. మరీచముని ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న ఆమెను ఆ మహారాజు క్షమ నర్థించాడు. శకుంతలను స్వీకరించాడు. బాలుడైన భరతుని యువరాజుగా అభిషిక్తం చేశాడు.

* * *

ఈ చిత్రాన్ని చూడగానే ఒక్కవిషయం మనసులో మెదలుతుంది. శకుంతల గాథ ప్రధానంగా వనసీమలలో, సుమసీమలలో జరిగినట్టిది. వాటి సౌందర్యాన్ని అత్యంత ప్రముఖంగా వ్యక్తంచేయాలంటే రంగులలో అయితేనే సరళం. చిన్న చిన్న లోపాలవంటి వాటినికూడా అవి మూసివేయగలవు అయితే అది ప్రస్తుతం వేరే విషయమనుకొంటే.

అయినప్పటికీ దీనిని నిర్మాతలు రూపొందించిన తీరు, రచయితల రచన, సంగీత దర్శకుని రాగం, దర్శకుని భావన అన్నీ కలిసి ఎంత ఉత్తమంగా రావాలో అంత

సినిమా

గరిష్ఠ స్థాయిలో దానిని వారు రాబట్టగలిగారు.

పాత్ర చిత్రణ

ఇదివరకు ప్రస్తావించినట్లు దుష్యంతుని పాత్రను అద్యంతం నిష్కాతిన్యం చేశారు. ఈ పాత్రను రామారావుగారు అసామాన్యమైన, విశిష్టమైన శైలిలో, నిర్వహించారు. పశ్చాత్తాపతప్తుడైన దుష్యంతుడుగా ఆయన నటన బహు ప్రశంసా పాత్రం. తెలుగు 'శాంతారాముడు' గా ఆయన ఆ పాత్రలో నిలిచి పోతారు.

కణ్వ మహర్షిగా శ్రీ నాగయ్య గారిని గురించి ఒక్కమాట చాలు. ఆయనలో కణ్వుడు నిలిచాడు. అంతే!

శకుంతలగా సరోజాదేవి, తన శక్తి సమర్థతలనన్నీ వినియోగించి నటించింది. నిజానికి యిటువంటి కావ్యమూలమైన గాథల పాత్రదారులందరూకూడ అమిత శ్రద్ధాళువు లవుతారు. ఆ పాత్ర లట్టివి. అది సహజం. కానిశకుంతలలోనమ్రత్వం ముగ్ధత్వం కొద్దిగా తగ్గినట్లు తోచింది. అయితే అది దర్శకుని భావన ఏమో! అద్యంతం విషణ్ణమూర్తిగా అమాయికగా తాపస కన్యగాగానేగాక కణ్వుని పెంపుడుకూతురుగాగారాలపట్టిగాగోము చిలిపి తనాలనుఆమెలోఆయన చూపదలిచినట్లున్నది. మనదర్శకుని ఈ అభిప్రాయం అర్థం చేసికొన్నప్పుడే ఇది అర్థం కాగలదు. ఇలా చూచినప్పుడే మోహమగ్నయైన శకుంతలకు దుష్యంతునితోటి తియ్యటి కలలను, మహారాణిగా అతడు తనకిచ్చు స్వాగతాన్ని ఊహించుకొనడంవంటి వాటిని అర్థంచేసుకొంటాము. ఇలా శకుంతలకు ఆయా సమయాలలో ఆయా రసమూర్తినిగా దర్శకుడు పరిచయం చేశాడు. దర్శకుని అభిమతానుగుణంగా సరోజాదేవి చక్కగా నటించింది.

ఇక అనసూయా, ప్రియంవదలుగా గీతాంజలి, శారదలు తాపస కన్యలు గా ముచ్చట గూర్చినారు. అందులోనూప్రియంవదగా శారద మరింత చక్కగా సరిపోయింది.

విశ్వామిత్రుని ఎదుట మేనకగా ఇ. వి. సరోజ చక్కని నృత్యం చేసింది. మొట్టమొదటనే ఈ నృత్యానికి స్థానమివ్వడం చక్కని ఊహ.

కొన్ని లోటుపాట్లు

ఇక కొన్ని లోటు విషయాలు చూద్దాం.

శకుంతల దుష్యంతుని అన్ని సార్లు వెనుదిరిగి చూడటం అంతవరకు తాపస కన్యగావున్న కాంతకు, ముగ్ధకు కొంత తగినట్లుండలేదు.

కొన్ని ఊహలు చాల బాగున్నాయి. "మదిలో మౌనముగా కదలె మధుర వీణ" అన్న దుష్యంతుని పాటకు శకుంతల నర్తనం, రాణిగా తనకు దుష్యంతుని స్వాగతాన్ని గురించి శకుంతల ఊహా చిత్రణ చక్కగా అమరినాయి.

బెస్తవాండ్రు చేపలు పట్టుతూ "పాతకాలం నాటి బెమ్మ దేవుడా" పాట పాత్రౌచిత్యం గానూ, సముచిత హాస్యంగానూ వుంది.

కాని విదూషకునితో తాపస కన్యల పరిహాసం అంత అవసరం కాదు. దీన్ని పోనిద్దామనుకొన్నా మగనింటికి వెళ్ళుతున్న శకుంతలపై, శచీ తీర్థంలో, పడవవాడు పాడుతూ వ్యాఖ్యానించటం పైగా "తెంగాయి గట్టిన చిన్నది... అవలేని లల్ తాపముతోటి, అంగలారుస్తూ ఉన్నది." అనడం మరీ అభ్యంతర కరం. కణ్వుని గారాబు పట్టిని, దుష్యంతుని రాణిని అలా ఒక పడవవాడు చౌకగా వ్యాఖ్యానించడం దుస్సహం.

మగనింటికి శకుంతల హేమ భూషణాలతో గాక సుమ భూషణాలతో వచ్చి యుండటం వనకన్య కుచితంగా వుండేదిది.

కవుల భావనా మధురిమలు

కవుల భావనా మధురిమలు ప్రేక్షకులకు హాయిని గూర్చుతాయి. వారి ఊహౌచిత్యం కూడా సముచితం.

కొన్ని చరణాలు చూడండి.

"మధుర మధుర సుమసీమ
సుధలు కురియు వనసీమ"

"అర విరులా కురులముడిచి
కరముల గాజుల తొడిగి"

"నెలరాజులోని సొగసు
దినరాజులోని వెలుగు"

"హరిచేత సిరులు పొంది
హరుచేత వరములంది"

శకుంతల దుఃఖగాథపట్ల ప్రకృతే ఎలా విషణ్ణమయ్యిప్రశంసించిందో చూడండి:—

"ఉత్తమ శీలవు నీవే
ఉజ్వల కాంతివినీవే"

ఒకటి రెండు సందర్భాలలో మాత్రం మాటలలోని శక్తిని గూర్చి ప్రస్తావిస్తాను. గన ఉంగరాన్ని శకుంతల కిస్తూ దుష్యంతుడు దానిని "నాకుమారుగా" భావించు మంటాడు. దానికి రెండర్థాలు తీయవచ్చు: "నాకు మారుగా" అని ఒకటి, "నాకుమారుగా" అని రెండవది.

తిరస్కృతయైన శకుంతల "నేను పుట్టగానే తల్లిదండ్రులకు నిర్దయకు పాత్రమై, దూరమైనాను. నా కడుపునగలబిడ్డ, పుట్టక ముందే తల్లిదండ్రులకు దూరం కానున్నాడు. హా హతవిధీ!" అన్నది. ఈ మాటలు హృదయాలను కలవర పరచి కెలికింది.

ఆర్య గౌతమిగా నిర్మల, మరీచ మహామునిగా డి. రామరాజు, సోమమతిగా సుమిత్ర, భరతుడుగా బేబీ పద్మిని, శార్ఙ్గరవుడుగా వేమూరి రామయ్య, శారద్వతుడుగా గోపాలరాజు, రాజమాతగా పుష్పవల్లి, బెస్తయుగా రేలంగి, రమణారెడ్డి, వ్యాపారిగా అల్లు రామలింగయ్య తదితరులు తమ తమ పాత్రలను సముచితంగా నటించారు.

మొత్తంమైన కవుల వచస్సముద్రంలో, ఘంటా సంగీతం కలువగా, అనుభవము, పరిణతి గల ముఖ్య నటీనటుల నటన తోడుపడి, కాళిదాసుని ఈ కావ్యాన్ని 'కమలాకరం'గా చూపించారు దర్శకులు.

—యశోధర

కల్పనా లోక్ వారి 'కాజల్'లో పద్మిని'.

చిత్ర నిర్మాణానికి వహీదా రెహమాన్ సంకల్పం

ప్రసిద్ధ చలనచిత్ర నటి వహీదా రెహమాన్ డబ్ల్యు. ఆర్. ఫిలిమ్స్ బేనరు క్రింద చిత్రాలను తీయ సంకల్పించినట్లు రూఢిగా తెలుస్తున్నది.

ఎవరా స్త్రీ?

సస్పెన్సు చిత్రాలన్నిటివలెనే ఇదికూడా ఒక స్త్రీ మరణంతో ప్రారంభమౌతుంది. అయితే, ఆ చనిపోయిన స్త్రీ ఎవరో మనకు కథ తెలుపుతుంది. రెండవసారి చనిపోయిన స్త్రీనిగురించే 'ఎవరా స్త్రీ' అనే సందేహం వెంటాడుతుంది.

ఈ చిత్రాన్ని ఈ నెల 24 వ తేదీ ఉదయం. విజయవాడ శ్రీ రాజకుమారీ టాకీస్‌లో పత్రికలవారికి ప్రివ్యూ యిచ్చారు.

* * *

ఆ వూళ్ళోని గొప్ప ధనికునికి లీల (బి. సరోజాదేవి) అనే కూతురు ఒక్కతే వుంది. అతని ఆస్తిపై కన్నువేసి వుండిన తమ్ముడు రాజా (నంబియార్) అందుకు సమయం కనిపెట్టి వుంటాడు.

ఒక రోజున అర్ధరాత్రి 12 గంటలు కాగానే ఆ ధనికుని భార్య మహాబలిపురం లైట్‌హౌస్ మీదనుండి పడి చనిపోయింది. బహుశా అది కావాలని కొందరు చేయించిన పనిగా ఊహించ వీలిస్తుంది కథ.

తల్లి అలా చని పోయినప్పటి నుండి భయగ్రస్తురాలైన లీలకు మతి చలించింది. తానుకూడా తల్లివలెనే లైట్‌హౌస్ మీద నుండి పడటానికి ప్రయత్నిస్తూంటుంది.

- నిర్మాణం : మంజులా సినీ సిండికేట్
- సమర్పణ : విశ్వశాంతి
- నిర్మాత : యు. విశ్వేశ్వరరావు
- దర్శకుడు : కె. శంకర్
- మాటలు : టి. పి. మహారథి
- పాటలు : వడ్డాది
- సంగీతం : పామర్తి
- విడుదల : ప్రీమియర్
- నేపథ్యగానం : ఘంటసాల, సుశీల, లీల, పి. బి. శ్రీనివాస్, మాధవపెద్ది
- నటీనటులు : బి. సరోజా దేవి, ఎం. జి. రామచంద్రన్, నంబియార్, నాగేశ్, మనోరమ మొదలగువారు.

అలాంటి సమయంలో రవి అనే వకీలు (ఎం. జి. రామచంద్రన్) ఆమెను అలాంటి ప్రమాదంనుండి కాపాడుతాడు. రవి వెంటనున్న గోపాల్ అనే డాక్టర్ ఆమె 'మానసిక వ్యాధి' కుదర్చ సాధ్యమైనదిగానే చెప్తాడు. లీల తండ్రి కోర్కెపై వాళ్ళిద్దరూ కొన్నాళ్ళపాటు అక్కడ వుండటానికి సమ్మతిస్తారు. ఈ సమయంలోనే చిత్రకారుడైన రవికి, నృత్యకారిణి అయిన లీలకు మనసులు కలుస్తాయి

ఇంతలో మరొక రోజు అర్ధరాత్రివేళ లీల లైట్ హౌస్ నుండి పడి చనిపోయింది. కాని లీలవలెనే ముమ్మూర్తులా వుండే మల్లిక అనే అమ్మాయిని రవి ఒక నాటకంలో చూస్తాడు. ఆమెను లీల అనుకొంటాడు. కాని విచారిస్తే ఆమె లీల కాదని తేలింది.

ఇది, రవిని, గోపాల్ ను కంగారు పరుస్తుంది. దీని వెనుక ఏదో 'రహస్యం' కొనసాగుతున్నదని మాత్రం గమనిస్తారు.

ఇంతకీ చనిపోయినది లీలా? మల్లికా? 'ఎవరా స్త్రీ.'

ఆ విషయం రాజా ప్రియురాలు చెప్తుంది.

* * *

నాయికా నాయకులు బి. సరోజాదేవి, రామచంద్రన్ మామూలుగా శృంగారప్రధానంగా నటించారు. ఇలాంటి చిత్రాలు ప్రేక్షకులకు క్రొత్తసేమీకాదు గనుక సరోజాదేవి ద్విపాత్రాభినయం చేసిందని ఈ పాటికి తెలిసే వుంటుంది. అయితే చనిపోయిన స్త్రీ లీలా? మల్లికా? కథలో వారిద్దరూ ఎవరు? అదే ముందుగా చెప్పొద్దంటున్నారు నిర్మాతలు!

నాగేశ్, మనోరమ జంట హాస్యం బాగుంది. అనువాదంకూడా బాగుంది.

—యశోధర

"ఎవరాస్త్రీ"లో సరోజాదేవి, ఎం. జి. రామచంద్రన్

భారతదేశానికి ఆహార కొరత క్రొత్తదికాదట

తాడేపల్లిగూడెంలో కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రసంగం

తాడేపల్లిగూడెం, మార్చి 24

భారతదేశానికి ఆహారకొరత క్రొత్తకాదని, అలవాటేనని, కేంద్ర ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం పశ్చిమ గోదావరి పర్యటనముగించుకొని, తాడేపల్లిగూడెం వచ్చిన సందర్భంగా జరిగిన సభలో చెప్పారు, 1943 లో వచ్చిన బెంగాలు క్షామంలో సుమారు 30 లక్షలమంది ప్రజలు చనిపోయారనీ, తిరిగి బెంగాలు కరువులాంటి కరువులు మాత్రం రాకుండా స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేస్తున్నాయని ఆయన తెలిపారు.

జిల్లా టన్నేజి క్లబ్బు రైతు ఆధ్వర్యమున రామవరప్రసాద రైస్ మిల్లు ఆవరణలో సభ జరిగింది. సభకు రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ సుబ్రహ్మణ్యం ఇంకా క్రింది విధంగా చెప్పారు:

దీనికితోడు యిటీవల భారత-పాకిస్తాన్ యుద్ధంలో వందలాది కోట్ల రూపాయలు ఖర్చయినవనీ, మిజోల తిరుగుబాటు, పంజాబీసుబా, అల్లర్లు, ఒడేశీ మారకం కొరత వగైరా అనేక గడ్డు సమస్యల నెదుర్కొనుచు ప్రభుత్వము ముందుకు సాగుతున్నదని చెప్పారు.

దక్షిణ భారతావనికి ధాన్యాగారము ఆంధ్రదేశమని, అందు ముఖ్యంగా పశ్చిమ గోదావరిజిల్లాది ప్రధాన స్థానమని అన్నారు. ఉత్తర భారతావనికి మధ్యప్రదేశ్ ధాన్యాగారమనిచెప్పి, వర్షాభావం వలన ఈ రెండు మిగులు రాష్ట్రములలోను కొరత ఏర్పడ్డదని అన్నారు.

ఇతర దేశములనుండి ఆహారపదార్థములపై ఆధారపడుట తప్పదని ఇటువంటి పరిస్థితులను ముందుముందు మన రైతుల తోడ్పాటుతో అధిగమించగలమని ఆశాభావం వెలిబుచ్చారు. పంటను అభివృద్ధి చేసుకొనుటకు రైతులునవీన శాస్త్రీయ పద్ధతులను అవలంబింపవలెననీ, ప్రపంచమంతా అనాగరిక స్థితిలో నున్నప్పటినుండి భారతదేశం వ్యావసాయక దేశమని, కాని ఆ పరిస్థితులు ప్రస్తుతం తారుమారయినవనీ చెప్పారు.

అనాగరిక దేశములే శాస్త్రీయ పరిజ్ఞానముతో అభివృద్ధిచెంది అనాదినుండి నాగరిక దేశమయిన భారతావనికి ఎగుమతి చేసేస్థితిలో నున్నవంటే, భారతదేశ రైతులు ఎంత వెనుకబడియున్నారో అవగాహన చేసుకొనవచ్చునని చెప్పారు.

ప్రతి రైతు శాస్త్రీయవిజ్ఞానమును పెంపొందించుకొని, మంచి విత్తనములను ఎన్నుకుని మట్టిని పరీక్ష జేయించి ఏ భూమికి ఎంత ఎరువు కావలెనో ఏ ఏ రకం ఎరువులు కావలెనో వివిధ రకముల పంటలకు అనుగుణముగా వేసినచో ప్రస్తుత పంటకు నాల్గయిదురెట్లు పండించ వచ్చునని అన్నారు. పంటలకు వచ్చుతెగుళ్ళకు ఏ ఏ మందులు వాడవలెనో తెలుసుకొనుటకూడా ప్రతి రైతు కర్తవ్యమని తెలియజేశారు.

నీటిపారుదల, ఎరువులు, ఋణ సౌకర్యము, పంటకు తగిన ప్రతి ఫలము ముట్టజెప్పుట మొదలగు విషయములు కేంద్ర ప్రభుత్వ దృష్టిలో కలవనీ, వాటిని అభివృద్ధి చేయుటకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వములు ఐక్యంగా కృషి చేయుచున్నవని చెప్పారు.

ఈ రెండు దినములలోను ఆంధ్రదేశమునన్న రైతుల స్థితిగతులను పూర్తిగా అవగాహన చేసుకొన్నానని, రాష్ట్ర ఆహార శాఖామంత్రి శ్రీ సుబ్బారెడ్డి 18 లక్షల టన్నుల ఎరువులు రాష్ట్రమునకు కావలెనని కోరుచున్నారనీ, కాని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి 5 లక్షల టన్నులకన్న ఇవ్వలేకున్నదనీ అన్నారు. కనుక ఈ లోటును పచ్చిరొట్ట, పశువుల ఎరువులతో భూములను సారవంతము చేయవలయునని చెప్పారు.

విశాఖ పట్టణం కొత్తగూడెంలలో నిర్మాణదశలోనున్న ఎరువులఫ్యాక్టరీలు రెండేళ్ళలో ఉత్పత్తి ప్రారంభించనున్నవని, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు నాగార్జునసాగర్ వంటి పెద్ద ప్రాజెక్టులు నిర్మాణదశలో వున్నాయనీ, తైచుంగ్ నేటివ్ తొందరగా క్రిమికీటకాల బారికి గురి అగుచున్నదని, ఎరువుకూడ అధికంగా వేయవలసి వచ్చుచున్నదని కనుక ఇటువంటి క్రిమి సంహారక మందులను, ఎరువులను, మామూలు పంటలకుకూడా వేసినచో సమాధ నంత వచ్చునని తెలిపారు.

టన్నేజి క్లబ్బుల ఆవశ్యకతను గురించి మాట్లాడుతూ 2 టన్నులు (26 బస్తాలు) పండించే రైతులు 2 టన్నుల క్లబ్బులోను, 3 టన్నులు పండించే (36 బస్తాలు) రైతులు 3 టన్నుల క్లబ్బులోను చేరి అధికోత్పత్తిని సాధించి, తోటి రైతులకు వారి అనుభవములను తెల్పి ఉత్సాహ పరచాలని చెప్పారు. హెచ్చు పంట పండించిన రైతులనే పంచాయితీ బోర్డు మెంబర్లుగా ఎన్నుకొని అధికముగా పండించిన రైతును అధ్యక్షునిగా ఎన్నుకొనవలెనని సలహా యిచ్చారు.

పంచాయితీ సమితి, జిల్లాపరిషత్తు వ్యవసాయశాఖామాత్య పదవులను అధికోత్పత్తి సాధించిన రైతులకు ఇచ్చిననాడు దేశము సుభిక్షంగా ఉండగలదని చెప్పారు.

పశ్చిమగోదావరి రైతుల పట్టుదలను మెచ్చుకొనుచు ఆంధ్ర రైతాంగము కూడ ఇటువంటి పట్టుదల చూపినచో భారతావనిని సస్యశ్యామలము చేయగలమనీ, మరి రెండు సంవత్సరములలో ఇతర దేశములకు ఎగుమతిచేసే స్థితిలో ఉండగలమని సంతృప్తి వెలిబుచ్చారు.

జిల్లాలో ప్రస్తుతం ఏర్పడిన నీటిఎద్దడిని మంత్రికి తెలియజేయుటకు చాలమంది రైతులు సభకు వచ్చారు.

కాని మంత్రివర్యులు వారి గోడు పట్టించుకొనలేదు.

నూరుకోట్ల వ్యయముతో రామపాదసాగర్ నిర్మాణమైన నాడు ఇతర దేశములను ముష్టి ఎత్తవలసినపనిలేదని. ఏటా నాల్గువందల యాభై కోట్లరూపాయలు ఆహారపదార్థములకు వ్యయపర్చనవసరములేదని, అమెరికావంటి దేశాలకు భారతావనే భిక్ష పెట్టగలదని గణపవరం నుండి వచ్చిన శ్రీ చింతలపాటి లచ్చిరాజు ప్రాజెక్టు వివరములు మంత్రికి సమర్పించారు.

పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రస్తుత నీటి ఎద్దడి జిల్లాను కలవరపరచు చున్నదనీ, ముందు ముందు ఇటువంటి పరిస్థితి రాకుండా జాగ్రత్తలు తీసికొనుచు, గోదావరి నుండి ఏలూరు కాల్వకు నీరుతోడే ఏర్పాట్లు చేయుచుమని సుబ్బారెడ్డి చెప్పారు.

ప్రస్తుతం ఆహార కొరతను అధిగమించుటకు తీవ్రకృషి చేయుచున్నామనీ, రైతును ఉత్సాహపరచుచే ప్రభుత్వ ప్రస్తుత విధానమనీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

కార్మికుల విజయం

కర్నూలు, మార్చి 24

కర్నూలు టానరీ వర్కర్స్ యూనియన్ ఇటీవలనే ఏర్పడింది. తమ హక్కుల కొరకు ఆందోళన ప్రారంభించింది. బోనస్ ఇవ్వాలని, ఇతర ఫ్యాక్టరీ యాతు వత్తాన్ని వర్తింపజేయాలని యూనియన్ డిమాండ్ చేసింది. తత్ఫలితంగా 1964-65 సంవత్సరానికి 50 రూపాయల బోనస్ చొప్పున టానరీ యజమాని ప్రతి కార్మికునికి ముట్టచెప్పారు. ప్రావిడెంటుఫండు స్కీమును కూడ ఈ నెల నుండి అమలు జరుపుచున్నారు. మొదట్లో ఈ టానరీ యజమాని ససేమిరా బోనస్ ఇవ్వనన్నారు. కార్మికులు యూనియన్ ప్రత్యక్ష చర్యకు నోటీస్ ఇచ్చిన ఫలితంగా బోనస్ ఇవ్వక తప్పలేదు.

పశ్చిమ గోదావరిజిల్లా నౌకరీ యీనాందార్ల మంగళవాద్య కళాకారుల సభ

భీమవరం, మార్చి 22

పశ్చిమ గోదావరిజిల్లా నౌకరీ ఈనాందార్ల మంగళవాద్య కారుల మహాసభ భీమవరంలో జరుపుటకు సన్నాహాలు జరుగుచున్నవి. వాద్య కళాకారులంతా ఈ మహాసభలకు విచ్చేసి విరాళాలనిచ్చి తోడ్పడవలసినదిగా జిల్లామంగళవాద్య కళాకారుల మహాసభ కన్వీనర్ శ్రీ చోడవరపు అప్పలస్వామి (యండగండి)గారు కోరుచున్నారు దీనికి పలువురు సభ్యులుగా గల ఆహ్వాన సంఘం కృషి చేస్తున్నది.

ఇదే సందర్భంగా జిల్లా క్షౌరకళాకారుల మహాసభ, జిల్లా సర్వీస్ ఈనాందారుల మహాసభ కూడా ఏప్రిల్‌లోనే జరుపు ఏర్పాట్లు సాగుచున్నవని ఆయన తెలుపు తున్నారు.

కాగజ్‌నగర్, మార్చి 20

ఆదిలాబాదుజిల్లా సిర్‌పూర్ కాగజనగరు లోని సిరిపూర్ తాలూకా గ్రామప్రాంతాలలోనూ కొద్దిదినాలనుండి కిరసనాయిలు ఒక్క బొట్టుకూడా దొరకడంలేదు. గత కొన్ని నెలలుగా సేరు 1 కి రూపాయి ధరబెట్టి కొనుక్కోవలసి వచ్చేది.

FREE ONE
4 Jewels Radium, Shock-Protected Chrome
Rs 38/-
Guarantee 5 Years
Postage Rs. 2/- Extra
One watch FREE with order of two watches in Single Packing. Stock Limited.
WRITE IN ENGLISH



VIJAYA RAJAN WATCH CO.
P.O. BOX No.3068, BOMBAY 3.

Now Available In
MOSCOW NEWS
The Five Year Plan of USSR (1966 - 1970)
The programme of peace, big economic development and of building Communist Society.
To be presented to the Twentythird Congress of the CPSU
Place Your Orders with:
Visalaandhra Publishing House,
Eluru Road Centre :: Vijayawada-2
Visalaandhra Book House,
Sultan Bazar :: Hyderabad.
ADMARK

BANGALORE CITY
మీ కుటుంబమంతటికి బిన్నీ
బిన్నీవస్త్రములు
హనావా, ఆర్టిన్ కోటింగ్‌లు
మారల్‌బరో, వర్సిటీ సూటింగ్‌లు
ప్యూర్ సిల్కు షర్టింగులు
జార్జిట్, సాఫ్ట్ సిల్కు చీరలు
సిల్కుదోవతులు, ఉత్తరీయములు
టస్సూర్, డ్రిల్లు పాప్లిన్ గడి షర్టింగులు
బింటెక్స్ చేనేత చీరలు
బింటెక్స్ దుప్పట్లు, షర్టింగులు
బిన్నీకంపెనీవారిచే నిర్ణయించబడిన ధరలకు లభించు చోటు
లక్ష్మీ జనరల్ స్టోర్సు, బీసెంటు రోడ్డు
మరియు
M/s శిష్టా లక్ష్మీపతి శాస్త్రి, కాంగ్రెసు ఆఫీసురోడ్డు
గవర్నరుపేట.... విజయవాడ-2.

నిండుమనసుతో సంతోషించగలిగేరోజు...
మంచి ఆరోగ్యంలో వున్నవారు ప్రయాణంలో నిండు మనసుతో ప్రకృతి అందాన్ని చూచి సంతోషించగలుగుతారు.
మీరుకూడా సాధనా వారి గొప్ప ఔషధాలు 'మృతసంజీవని' రెండుచెంచాలు, నాలుగుచెంచాలు 'మహాద్రాక్షారిష్ట' (6 సంవత్సరముల నాటిది) కలిపి భోజనము పిమ్మట రెండు సార్లు సేవించిన మీరు ఆరోగ్యవంతులుగా వుండగలుగుతారు. అది మీ అలసటను పోగొట్టి ఆకలి పుట్టించి జీర్ణశక్తిని వృద్ధి చేస్తూంది.
దగ్గు, రొంపల నుండి మిమ్ము కాపాడును.



అధ్యక్షులు
డా॥ జోగేష్‌చంద్రఘోష్ ఎం.ఏ.
ఆయుర్వేదశాస్త్రి FCS (లండన్) MCS అమెరికా) కెమిస్ట్రీ ఆచార్యులు.
కలకత్తా సెంటరు:
డా॥ నరేశ్ చంద్ర ఘోష్.
M. B. B. S. (Cal)
ఆయుర్వేదాచార్య.
సాధనా ఔషధాలయం, ఢక్కా.
5 సాధనా ఔషధాలయరోడ్
సాధనా నగర్, కలకత్తా-48.

మార్చి 28న పని నిలుపుదలకు సర్వత్రా ప్రభుత్వోద్యోగుల సన్నాహసంపూర్తి

జయప్రదంగా కొనసాగిన 22వ తేదీ 'నిరసనప్రదర్శనలు'

విజయవాడ, మార్చి 25

28-3-66వ తేదీన జరిగే పనినిలుపుదలలో నగరంలోని ఎ. పి. టి. యు. సి. కి చెందిన, మున్సిపల్‌వర్కర్సు యూనియన్, అల్యూమినియం వర్కర్సు యూనియన్, ప్రెస్, అండ్ మిల్సు యూనియన్, అపనా జూట్ మిల్సు యూనియన్, బిస్కట్ అండ్ పిప్పరమెంటు వర్కర్సు యూనియన్లు, ఐ. యన్. టి. యు. సి. కి చెందిన మోటారు, రిక్షా, హోటల్, బేకరీ, సినిమా, తదితర యూనియన్లవారు కనీసం 5 వేలమంది వరకు పాల్గొంటున్నట్లు తెలిసింది.

ఒంగోలులో

ఒంగోలు ఆర్. టి. సి. ఉద్యోగులు సమావేశమై 28 వ తేదీన పని నిలుపుదలను జయప్రదం చేయాలని తీర్మానించారు. దళాలుగా ఏర్పడి విరాళాలు వసూలుచేయడానికి యితర సన్నాహాలు జరుపడానికి నిశ్చయించారు. సభలో బ్రాంచి కార్యదర్శి ప్రసంగించారు.

సంగారెడ్డిలో

మెదక్ జిల్లా సంగారెడ్డిలో ఈనెల 18 వ తేదీన ఎన్. జి. వోల, టీచర్ల, నాల్గవ తరగతి ఉద్యోగులు, మెడికల్, ఐ. ఎన్. టి. యు. సి. ఉద్యోగులు సమావేశమై 28 వ తేదీన పని నిలుపుదల చేయాలని నిశ్చయించారు. శ్రీ బుచ్చి రామరెడ్డి శ్రీ వి. మాణిక్యరావు, శ్రీ ఆమోస్ తదితరులు సభలో మాట్లాడారు.

నాగార్జునసాగర్‌లో

నాగార్జునసాగర్ నాల్గవ తరగతి ఉద్యోగుల సర్వసభ్య సమావేశం ఈ నెల 20 వ తేదీన హిల్‌కాలనీ హైస్కూలువద్ద శ్రీ శరణయ్యగారి అధ్యక్షతను జరిగింది. శ్రీ షేక్ అబ్దుల్లా శ్రీ వి. జంగయ్యగార్లు మాట్లాడారు. శ్రీ పి. చంద్రారెడ్డి జమా ఖర్చుల నివేదిక ప్రతిపాదించారు. 28 వ తేదీన పని నిలుపుదల చేయాల్సిన నిశ్చయించారు. కెనాల్సులో అక్రమంగా తొలగించబడిన 11 మంది నాల్గవ తరగతి ఉద్యోగులను తిరిగి పనిలో పెట్టుకోవాలని కోరుతూ తీర్మానించారు.

మార్కాపురంలో

మార్కాపురంలో సంయుక్త కార్యాచరణ సమితిలోని వివిధ సంఘాలు 20 వ తేదీన సమావేశమై సమితికి శ్రీ ఎమ్. చెన్నారెడ్డిని అధ్యక్షునిగా శ్రీ కె. సూర్యప్రకాశరావును కార్యదర్శిగా శ్రీ ఎమ్. వి. నరసయ్యను సహాయ కార్యదర్శిగా శ్రీ బి. శ్రీనివాసులును కోశాధికారిగా ఎన్నుకున్నారు. నిరసన దినాన్ని జయప్రదంగా జరపాలని నిశ్చయించారు.

వీరబల్లిలో

కడపజిల్లా వీరబల్లి ప్రాథమికోపాధ్యాయ సెంటరు సమావేశం శ్రీ ఖాదర్ సాహెబ్ అధ్యక్షతన 19 వ తేదీన జరిగింది. శ్రీ కె. మోహన్, యం. శ్రీనారాయణ రెడ్డి గార్లు మాట్లాడారు. నిరసన తేదిపై అక్కడఉన్న వారందరూ సంతకాలు చేశారు.

కొత్తూరులో

కొత్తూరు సమితి ప్రాథమికోపాధ్యాయుల కార్యవర్గం ఈనెల 20 వ తేదీన పారాపురంలో సమావేశమై మార్చి 23 వ తేదీన పని నిలుపుదలకు నిశ్చయించారు. సమావేశానికి శ్రీ జి. రాజారావుగారు అధ్యక్షత వహించారు.

జమ్ములమడుగులో

జమ్ములమడుగు సమితి ఎన్. జి. వోల, టీచర్ల, తదితర ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి అధ్వర్యాన ఈనెల 20 వ తేదీన తాలూకాఆఫీసు ఆవరణలో సభ జరిగింది. జిల్లా ఎన్. జి. వోల సంఘాధ్యక్షులు శ్రీ రాఘవులుగారు అధ్యక్షత వహించారు. శ్రీ శ్రీనివాసన్ శ్రీ పార్థసారథి, శ్రీ కె. సి. రామసుబ్బారెడ్డి, శ్రీ పి. గంగన్న తదితరులు మాట్లాడారు. సమితి అధ్యక్షులుగా శ్రీ జీవరత్నం, ఉపాధ్యక్షులుగా శ్రీ సి. రోశిరెడ్డి శ్రీ పి. గంగన్న శ్రీ ఎ.మల్లిఖార్జునం శ్రీ కె. సి. రామసుబ్బారెడ్డి, శ్రీ పీయురత్నం గార్లతో సంయుక్త కార్యాచరణ సమితిని ఎన్నుకున్నారు. 28 న పని నిలుపుదల కార్యక్రమంలో పాల్గొనాలని నిర్ణయించారు.

శ్రీకాకుళంలో

శ్రీకాకుళం జిల్లా ఎన్. జి. వోల ప్రాథమికోపాధ్యాయుల నాల్గవ తరగతి ఉద్యోగుల ప్రతినిధుల సమావేశమై మార్చి 28 వ తేదీన పని నిలుపుదలను జయప్రదం చేయాలని నిర్ణయించారు. సమావేశానికి శ్రీ ఎస్. టి. పి. ఎ. సూర్యాచార్యులు అధ్యక్షత వహించారు. శ్రీ సి. నాగభూషణరావు, శ్రీ రామస్వామి శ్రీ మాధ్వ దాలకృష్ణమ్మ, శ్రీ నాగభూషణరావు, శ్రీ కె. భీష్మాచార్యులుగార్లు మాట్లాడారు. జిల్లాలోని దాదాపు 13 వేల మంది, 28 వ తేదీ పని నిలుపుదలలో ఖాయంగా పాల్గొంటారు.

రాజోలు సమితి ప్రాథమికోపాధ్యాయులు కూడా ఇటీవల సమావేశమై పై విధంగానే తీర్మానించారు.

మంగళగిరిలో

గుంటూరుజిల్లా మంగళగిరి ప్రాథమికోపాధ్యాయులు, ఎన్. జి. వోలు నాల్గవ తరగతి ఉద్యోగులు, సెకండరీ స్కూలు టీచర్లు, విద్యుచ్ఛక్తి ఉద్యోగుల ముఖ్య కార్యకర్తలు శ్రీ పి. సత్యనారాయణగారి అధ్యక్షతను సమావేశమై 28 వ తేదీ పని నిలుపుదలను జయప్రదం చేయడానికి నిశ్చయించారు. ఇక్కడ సుమారు 700 మంది 28 వ తేదీన ఈ పని నిలుపుదలఉద్యమంలో చేరుతారు.

కంబదూరులో

అనంతపురంజిల్లాకంబదూరు ప్రాథమికోపాధ్యాయ సెంటరు సమావేశం కుందుర్పిలో 19 వ తేదీన జరిగింది. శ్రీ పి. సత్యనారాయణ మాట్లాడారు. సమావేశానికి హాజరైన వారందరూ నిరసన పత్రాలపై సంతకాలు చేశారు. 28 వ తేదీన పని నిలుపుదలను జయప్రదం చేయడానికి తగు కార్యక్రమం తీసుకున్నారు.

పోరుమామిళ్ళలో

కడపజిల్లా పోరుమామిళ్ళలోని అన్ని తరగతుల ఉద్యోగులు ఈ నెల 16వ తేదీన సమావేశమై 28 వ తేదీన పని నిలుపుదలకు నిశ్చయించారు. శ్రీ ఆర్ శ్రీనివాసన్, శ్రీ చంద్రశేఖర్, శ్రీ ఎస్. సుబ్బారాయుడు, గార్లు మాట్లాడారు. సభకు శ్రీ బి సుధాకర మూర్తిగారు అధ్యక్షత వహించారు.

అమలాపురంలో

తూర్పుగోదావరిజిల్లాఎన్.జి.వోల నాల్గవ తరగతి ఉపాధ్యాయులు, సంయుక్త కార్యాచరణసమితి అధ్వర్యాన ముమ్మిడివరంలో సభలు జరిపి మార్చి 28 వ తేదీన పనినిలుపుదల కార్యక్రమాన్ని జయప్రదంచేయాలని నిర్ణయించారు. శ్రీ పి. ఎస్. రాజేశ్వరరావు, శ్రీ కె. రంగారావు, శ్రీ అమిపల్లా, శ్రీ చిక్కం నాగేశ్వరరావు, అబ్దుల్‌రవూఫ్‌గార్లు మాట్లాడారు.

ఆకివీడులో

పశ్చిమగోదావరిజిల్లా ఆకివీడు బ్లాక్ టీచర్సు యూనియన్ కౌన్సిల్ సమావేశం ఇటీవల శ్రీ రమణపరాజుగారి అధ్యక్షతను జరిగింది. మార్చి 28 న పని నిలుపుదలను జయప్రదం చేయాలని నిర్ణయించారు.

గన్నవరంలో

కృష్ణాజిల్లా గన్నవరంలో ప్రభుత్వోద్యోగులు, నాల్గవ తరగతి ఉద్యోగులు, టీచర్లు ఒక్కరుకూడా మినహాయింపులేకుండా 28వ తేదీ పని నిలుపుదల చేయడానికి సంసిద్ధులవుతున్నారు. నిరసన పత్రాలపై సంతకాలు చేస్తున్నారు.

కొత్తగూడెంలో

కొత్తగూడెం ఆర్. టి. సి. కార్మికులు 28 మార్చిన సమ్మె చేయుటకు నిర్ణయించుకున్నారు, ఈ సమ్మెపట్ల గనికార్మికులందరు ఆందోళన చెందుతున్నారు. కొత్తగూడెంలో నివసించే 3 షిఫ్టుల కార్మికులు ప్రతిరోజు 11 మైళ్ళదూరంలోనున్న గనులకు బస్సులలో పనులకు వెళ్ళుచున్నారు. ఆర్. టి.సి. కార్మికులు మార్చి 28 న సమ్మె చేసిన ఎడల కార్మికులు పనులకు వెళ్ళకుండా అటంకం జరిగే ప్రమాదం వుంది. గనులు వాటంతటవే మూతపడే ప్రమాదంకూడా వుంది.

కావున ప్రభుత్వం వెంటనే ఆర్. టి. సి. కార్మికుల న్యాయమైన కోర్కెలను పరిష్కరించుటకు జోక్యం కలిగించుకోవాలని సింగరేణి కాలరీసు వర్కర్సు యూనియన్ ప్రధాన కార్యదర్శి, శ్రీ యం. కొమరయ్య సహాయ కార్యదర్శి శ్రీ వి. రాజేశ్వరరావుగారలు విజ్ఞప్తి చేస్తున్నారు.

రామచంద్రపురంలో

తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురం జిల్లా కార్యాచరణ సమితి పర్యటన సందర్భంలో ఎన్. జి. వోలు టీచర్లు నాల్గవ తరగతి ఉద్యోగులు సమావేశమై 28 వ తేదీ పని నిలుపుదలను జయప్రదం చేయాలని నిశ్చయించారు. శ్రీ కె. రంగాచార్యులు, శ్రీ సి. హెచ్. నాగేశ్వరరావు శ్రీ అబ్దుల్ రవూఫ్ శ్రీ మహమ్మద్ అమిరుల్లాగార్లు మాట్లాడారు. జిల్లా కార్యాచరణ సమితికి ఎన్. జి. వోలు రు. 250- ఉపాధ్యాయులు రు. 2/0-నాల్గవతరగతి ఉద్యోగులు 25/-లు. ఇచ్చారు. 15 మందితో కార్యాచరణ సమితిని ఎన్నుకొన్నారు.

నల్లగొండలో

రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘం నల్లగొండ మున్సిపల్‌శాఖ. డి. టి. ఎస్ శాఖ. పంచాయితీ సమితి శాఖల సంయుక్త సమావేశం 20 వ తేదీన జరిగింది. శ్రీ కె. రామచంద్రారెడ్డి అధ్యక్షతవహించారు. 28 వ తేదీ పని నిలుపుదలను జయప్రదం చేయడానికి నిర్ణయించారు.

కాకినాడలో

పిఠాపురం, కాకినాడ హైస్కూలుసిబ్బందంతా మార్చి 28 వ తేదీన పని నిలుపుదల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నిర్ణయించారు. 20 వ తేదీన డివిజన్ యూనియన్ కార్యదర్శి చింతపల్లి కృష్ణమూర్తిగారు, పిఠాపురం, కాకినాడ సెక్షన్లలో పర్యటించి హైస్కూల్ ముఖ్య కార్యకర్తలు సమావేశాలు జరిపారు.

22 వ తేదీ ప్రదర్శనలు

ఈనెల 22 న ఈ క్రింది చోట్ల ఎన్. జి. వోలు, తదితరులు ప్రదర్శనలు జరిపారు.

గన్నవరంలో

గన్నవరంలో 22 వ తేదీన వెయ్యిమందికి పైగా ఉద్యోగులు, టీచర్లు, నాల్గవ తరగతి ఉద్యోగులు ప్రదర్శన జరిపారు. సాయంత్రం జరిగిన బహిరంగసభలో డాక్టర్ సి. ఎల్. రాయుడు, శ్రీ శాస్త్రి వెంకటేశ్వరరావు, శ్రీ నంపూరి సీతాపతి, శ్రీ ఎస్. సీతారామాచారి, శ్రీ వి. వెంకటేశ్వరరావు శ్రీ డబ్ల్యు. వెంకటేశ్వరరావు, ఎస్. రమణారావు. శ్రీ ఎస్. నాగభూషణం తదితరులు ప్రసంగించారు. సభకు శ్రీ వి.వి. ఆర్. కృష్ణశాస్త్రి అధ్యక్షత వహించారు.

విస్సన్నపేటలో

కృష్ణాజిల్లా విస్సన్నపేటలో ఉపాధ్యాయులు ఎన్. జి. వో. నాల్గవ తరగత ఉద్యోగులు సమితి ఆఫీసునుండి పూరేగింపు జరిపారు. హైస్కూలు ఆవరణలో శ్రీ కె. సత్యనారాయణగారి అధ్యక్షతను సభ జరిపారు. శ్రీ జి. కృష్ణమూర్తి, శ్రీ బి. సంజీవి, శ్రీ రూబెన్ తదితరులు మాట్లాడారు.

మాచర్లలో

మాచర్ల పట్టణంలో 300 మంది ఎన్. జి. వోలు, టీచర్లు తదితరులు 22 వ తేదీన ప్రదర్శనం జరిపారు. తరువాత డిప్యూటీ తహశీల్దారు అధ్యక్షతను బహిరంగసభ జరిగింది, శ్రీ కె. ప్రసన్న, కె. అప్పిరెడ్డి, శ్రీ రామాంజనేయులు, శ్రీ మధుసూదనవర్మ, శ్రీ బి. కృష్ణమూర్తి తదితరులు మాట్లాడారు.

నాగార్జున సాగర్‌లో

నాగార్జునసాగర్‌లో 22 వ తేదీన పెద్ద ఊరేగింపు బహిరంగసభ జరిగాయి, శ్రీ వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. శాసన సభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శాసనమండలి సభ్యులు శ్రీ రాఘవాచారి తదితరులు మాట్లాడారు.

మద్దికెరలో

కర్నూలు జిల్లా పత్తికొండ తాలూకా మద్దికెరలో పెద్ద పూరేగింపు జరిపారు, గ్రామ రైతు, వ్యవసాయ కార్మిక పెద్దలు కూడా పూరేగింపులో పాల్గొన్నారు. శ్రీ జి. మాధవ రెడ్డి శ్రీ వై. వీరభద్రుడుగార్లు అధ్వర్యం వహించారు.

కాళహస్తిలో

చిత్తూరు జిల్లా కాళహస్తిలో 500 మంది ప్రదర్శన జరిపారు. వీరదరాజు ఆలయంలో శ్రీ నారాయణగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిపారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎమ్. ఎన్. రావు, ఉపాధ్యాయులు శ్రీ ఎ. వి. సుబ్రహ్మణ్యం, శ్రీ దొరస్వామిరెడ్డి గార్లు మాట్లాడారు.

నూజివీడులో

కృష్ణాజిల్లా నూజివీడులో 22 వ తేదీన నూజివీడు తాలూకా ఎన్. జి. వోలు, ప్రాథమిక పుపాధ్యాయులు, హైస్కూలు ఉపాధ్యాయులు, నాల్గవతరగతి ఉద్యోగులు, విద్యుచ్ఛక్తి, ఆర్. టి. సి కార్మిక సంఘం సంయుక్త అధ్వర్యాన పెద్ద పూరేగింపు,తరువాత బహిరంగసభ జరిగాయి. సభకు శ్రీశర్మ అధ్యక్షత వహించారు. తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీమతి వసుప్రద, న్యాయవాది శ్రీ దేవినేని రాజారామ్, శ్రీకృష్ణ మోహన్ రావు (జనసంఘ్) శ్రీ చలసాని జగన్నాధరావు (కమ్యూనిస్టుపార్టీ) శ్రీ కాంతా రాయుడు (పంచాయతీ అధ్యక్షులు) శ్రీ మల్లిఖార్జునరావు (ఉద్యోగుల సంఘం) శ్రీ సూర్యనారాయణ (విద్యుచ్ఛక్తి) గార్లు మాట్లాడారు, శ్రీ కృష్ణయ్య వందన సమర్పణచేశారు.

నక్కపల్లిలో

విశాఖజిల్లా నక్కపల్లిలో ఊరేగింపు, హైస్కూలులో బహిరంగసభ జరిగాయి. శ్రీ శ్రీరామమూర్తి అధ్యక్షత వహించారు.

గంట్యాడలో

విజయనగరం తాలూకా గంట్యాడ సమితి ప్రాంతంలోని ఎన్. జి. వోలు, టీచర్లు తదితరులు 22 వ తేదీ గంట్యాడలో సభజరిపారు. 28 న పని నిలుపుదలకు నిర్ణయం చేశారు.

రామచంద్రపురంలో

తూర్పుగోదావరిజిల్లా రామచంద్రపురంలో ఎన్.జి.వోలు, ఉపాధ్యాయులు, నాల్గవతరగతి, మున్సిపల్ తదితర ఉద్యోగులు శ్రీఅబోసహా 22 వ తేదీన పెద్ద పూరేగింపు జరిపారు. శ్రీ సూర్యరత్నం అధ్యక్షత వహించారు. శ్రీ దువ్వూరి ప్రభాకరమూర్తి, శ్రీ వి. వి. బుద్ధిరాజు, శ్రీ ఎన్. బాలకృష్ణరావు, శ్రీ పి. బ్రహ్మానందరావు, శ్రీ కె. వి. రమణమూర్తి తదితరులు మాట్లాడారు.

ఆసిఫాబాద్‌లో

ఆసిఫాబాద్‌లో ఈ నెల 22 వ తేదీన ప్రదర్శన జరిగింది. జిల్లా రైతు సంఘాధ్యక్షులు శ్రీ నర్సయ్య తదితరులు మాట్లాడారు. పని నిలుపుదలలో పాల్గొన నిశ్చయించారు.

విజయనగరంలో

విజయనగరంలో 22 వ తేదీన అరమైలు పొడవున పూరేగింపు జరిగింది. తరువాత జరిగిన సభలో శ్రీ వి. ప్రకాశరావు, శ్రీ జె. వి. కె. వల్లభరావు, శ్రీ బిట్టం శ్రీరామమూర్తి శ్రీ ఎమ్. సత్యం, శ్రీటి. దేవతినందనరావు తదితరులు మాట్లాడారు. 28 వ తేదీ పని నిలుపుదల చేయాలని కోరారు.

ఖమ్మంలో

ఖమ్మంమెట్టులో 2 వేలమంది ప్రదర్శన జరిపారు. సభకు శ్రీ ఎస్. వి. కృష్ణ అధ్యక్షత వహించారు. శ్రీ పి. భద్రయ్య, శ్రీ ఎ. రాఘ కోటేశ్వరరావు, శ్రీ వేణుగోపాల్, శ్రీ ప్రసాదరావుగార్లు మాట్లాడారు.

నీరు చాలనందున గోదావరి డెల్టాలో దాళ్వా రైతుల కటకట

నర్సాపురం, మార్చి 23

పశ్చిమగోదావరిజిల్లా నర్సాపురం మెయిన్ కాల్వలో నీరులేక పిల్లకాల్వలకు నీరందక దాళ్వా సాగుచేసిన భూములు నెర్రెలు తీసినవి. ఎండిపోతున్న చేలను చూస్తున్న రైతులు చాల చింతిస్తున్నారు.

వేములదీవి, చినలంక, పెదలంక, లక్ష్మీశ్వరం, లింగనబోయినచర్ల, శెట్టిపాలెం, రామన్నపాలెం, మొదలైన గ్రామాలు సముద్రపు ఏరియాకు చెందిన గ్రామాలు. అందువలన సాధారణంగా సార్వావంట మునిగిపోతుంది. పై గ్రామాలలో సుమారు 15 వేల ఎకరాలు దాళ్వా సాగు చేయబడింది. పై గ్రామాలన్నీ కాల్వకు శివారు గ్రామాలే.

తుందుర్రు, బేతపూడి, మచ్చిపురి, కొప్పర్రు, లిఖితపూడి మొదలైన గ్రామాలు కాల్వకు చివర గ్రామాలు మచ్చిపురిమడుగు ముంపువల్ల ఈ భూముల సార్వావంట దెబ్బతింటుంది. పై గ్రామాలలో సుమారు 5 వేల ఎకరాలు దాళ్వా ఊడ్చారు.

నర్సాపురం మెయిన్ కాల్వలో నీరు ఇక్కడికి 40 మైళ్ళ దూరంలోవున్న శెట్టిపేట నుండి రావలసివున్నది. మధ్యలో కొన్ని గ్రామాలవారు కాల్వకి అడ్డగట్లువేసి తమ తమ గ్రామాలలో చేలు తడుపుకొనే ప్రయత్నం చేస్తున్నారు. మెయిన్ కాల్వలో ఇంతకు మునుపుండే పడవలు నడవడం లేదు.

తేది 20-3-66 న సబ్‌డివిజనల్ ఆఫీసరుగారిని కొందరు రైతులు కలుసుకొని "కాల్వ శివారు గ్రామాల భూములకు పూర్తిగా నీరు అందుటకు తగు చర్యలు తీసుకోవలెనని. మెయిన్‌కాల్వకుగాని, పిల్లకాల్వలకుగాని పూర్తిగా నీరు ప్రవహింపజేయుటకోసాటు, గట్లు-గండ్లు పెట్టకుండా తగు బందోబస్తు ఏర్పాటుచేయాలని కోరారు.

కనీసం రెండు మూడు తడుపుల నీరైనా అందితేగాని ఈ దాళ్వాపంట చేతికిరాదు.

(వి. వి.)

భీమవరం తాలూకాలో

భీమవరం, మార్చి 23

భీమవరం తాలూకా శివారు "గొల్లవానితిప్ప పీల్డు లేబర్ కో-ఆపరేటివ్ సొసైటీ క్రింద నున్న మొత్తం ఆయకట్టు భూమి 1200 వందల ఎకరాల్లో 2 వ పంటకు నీరు అందక పూర్తిగా పైరు ఎండిపోయినప్పటికీ

భీమవరంతాలూకా శివారుగ్రామమైన గొల్లవాని తిప్ప పీల్డు లేబర్ కోఆపరేటివ్ సొసైటీకి చెందిన 1200 ఎకరాల్లో 2 వ పంటకు నీరులేక పూర్తిగా ఎండి పోయాయి. త్రాగడానికి మంచినీళ్ళు కూడా దొరకని పరిస్థితి ఏర్పడింది. బొంతాడ పంటకాల్వ బ్రాంచి క్రింద నున్న ఈ 12 వందల ఎకరాలకు నెలరోజుల నుండి నీరులేక రైతులు మిక్కిలి ఆందోళన చెందుతున్నారు.

సొసైటీ ఏర్పడి ఇప్పటికి 20 సంవత్సరాలు పైగా అయింది. బ్రిటిష్ పరిపాలన కాలం నుండి నేటి కాంగ్రెస్‌పార్టీ పరిపాలన దాకా ఈగొల్లవానితిప్పఫీల్డులేబర్‌కోఆపరేటివ్ సొసైటీ రైతులయొక్క బాధలను గురించి పట్టించుకొనే నాధుడే కన్పించుటలేదని రైతులు అంటున్నారు.

కనుక ప్రభుత్వంవారు ఈ గొల్లవానితిప్ప ఫీల్డులేబర్ కోఆపరేటివ్ సొసైటీకి చెందిన పొలాలకు శిస్తు రెమిషన్ ప్రకటించాలి. ఈ సొసైటీకి చెందిన రైతులకు సార్వాపంట ఆధారము; సార్వాపంట ప్రతి సంవత్సరం ముంపువల్ల పాడైపోతుందని, ఈ సొసైటీ రైతులకు సార్వాపంట పెట్టుబడికి ప్రభుత్వంవారు వ్యవసాయ పనిముట్లు విత్తనాలు; ఎరువులు ఇచ్చి వాయిదాల పద్ధతిపైన ప్రభుత్వం తీర్చించుకోవాలని రైతులు కోరుచున్నారు. వెంటనే మంచినీళ్ళు సరఫరా చేయాలని కోరుచున్నారు. (వి. వి.)

కోనసీమలో దాళ్వా సాగుకు నష్టం

అంబాజీపేట, మార్చి 25

నీటి ఎద్దడి ఫలితంగా కోనసీమలోని వేలాది ఎకరాలలో సాగు చేయబడిన దాళ్వా వరిపైరు దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది. సప్పుడిగా నీరు సరఫరా కానందున రైతులు తహతహ చెందుతున్నారు. ఈ సంవత్సరంగా తగాదాలు కూడా ఉత్పన్నమవుతున్నట్లు సమాచారం అందుతూంది. చేలకు నీరు పెట్టుకోవడానికి కొన్ని ప్రాంతాలలో పోలీసు వారి సహాయం కూడా అవసరం వస్తూంది. ఉదాహరణకు కొత్తపేట సి. డబ్ల్యు. డి. సెక్షన్ ఆఫీసర్ అధ్యక్షతన అంబాజీపేట పోలీసువారు బందోబస్తు నియ్యగా కె. పెదపూడి-పులేటిపుర్రు ఛానల్ క్రిందగల రైతులు తమచేలకు నీరు పెట్టుకొన్నారు, కొన్ని ప్రాంతాలలో అంగబలమున్న పెద్ద రైతులు తప్పుడు తూరలతో తమ చేలకు నీటిని మళ్ళించు కొంటున్న ఘటనలు కూడా వున్నాయని తెలుస్తూంది.

నీటి సరఫరాపై నమ్మకం లేక ఫిల్టర్ పాయింట్లను నమ్ముకొన్న రైతులస్థితి మరీ అధ్వాన్నంగా వుంది. ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యుత్తు తగ్గింపువిధానంవల్ల వారు ఇబ్బందులకు గురవుతున్నారు. కరెంట్ సప్లయి సరిగా లేకపోవడం, ఎప్పుడు కరెంట్ వస్తే అప్పుడు మోటార్లను వాడటం జరుగుతూండడంతో, విద్యుత్తు సరిగా సప్లయికాకున్నా నిర్ణీతకాలానికి కట్టివేయనందున అధికార్లు ఫ్యూజులు తొలగిస్తున్నారని, ఫలితంగా మోటార్లలోని కాయిల్స్ కాలిపోయి నష్టం సంభవిస్తూందని ఒక రైతు చెప్పారు.

ఇది ఇలా వుండగా, ఈ ప్రాంతాలలో క్రూడాయిల్ 'కొరత' ఏర్పడింది. అధికారం పొందిన డీలర్లు ఆయిల్ లేదంటున్నారు. కాగా ఇతరులు అదే ఆయిల్ హెచ్చురేట్లకు అమ్ముతున్నారు. గతంలో పీపా ఒకటికి రు 70 లు వుండగా ఇప్పుడు అదే పీపాను సుమారు రు 135 లు అమ్ముతున్నారు. పరిస్థితు లిలావుండగా గ్రాకెక్కే డెల్టాగని రైతులు సతమత మవుతున్నారు. (వి. వి.)

కమ్యూనిస్టు పార్టీకి

గుడ్లవల్లేరులో నిధి వసూలు

గుడ్లవల్లేరు, మార్చి 23

కృష్ణాజిల్లా గుడ్లవల్లేరులో కమ్యూనిస్టు పార్టీ నిధికై, తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ అట్లూరి సీతారామయ్యగారి నాయకత్వాన శ్రీయుతులు తాళ్ళూరి మంగపతి రావు, కోట రంగారావు, అన్నే రంగారావు, వి. యస్. ప్రకాశరావుగార్లు ఒక దళంగా యేర్పడి తిరిగారు. కార్మికులు, చిన్నవర్తకులు, రైతులు, మిల్లర్స్ అన్నివర్గాలవారిని మొత్తం 150 మందిని కలుసుకొని విరాళాలకై అభ్యర్థించారు. అందరూ అదరాభిమానంతో తమ శక్త్యానుసారంగా సుమారు రు. 800 కు వాగ్దానాలు చేశారు. నగదుగా అప్పుడే 400 రూపాయలు వసూలు అయినవి. మిగతానిధిని కూడా నిధిసమర్పణ దినం ముందు వసూలు అగుటకు ప్రయత్నాలు జరుగుచున్నవి. కమ్యూనిస్టుపార్టీ ఐక్యంగా (నలిపక్షంగానైనా బలంగా లేకపోతే ఈ దేశంలో ప్రజాస్వామ్యం బ్రతకజాలదని అభిప్రాయపడుతూ దాతలు రు 5 మొదలు 116 రూపాయల వరకూ విరాళాలిచ్చి ఉత్సాహపర్చారు.

ముంగమూరులో

నెల్లూరు జిల్లా, కావలి తాలూకా కమ్యూనిస్టుసమితి సభ్యులు శ్రీ కె. వి. రమణారెడ్డిగారు తాలూకా కమ్యూనిస్టుసమితికి విరాళముగా రు 60 లను 16 వ తేదీన యిచ్చారు.

దివి తాలూకాలో

కృష్ణాజిల్లా దివి తాలూకా కొడాలి, చినకళ్ళేపల్లి, గోగినేనిపాలెం గ్రామాలలో మార్చి 23 వ తేదీన శ్రీయుతులు మాతెంపాటి బాలధన్కరరావు, హనుమానుల వెంకటేశ్వరరావు, మల్లుపెద్ది రామసుబ్బయ్య, పుట్టమనేని శేషయ్య, కొడాలి వెంకట సుబ్బారావుగారలు దళంగా ఇంటింటికి తిరిగి పార్టీ నిధి నిమిత్తం రు. 1879 లు రొక్కం వసూలు చేశారు. ఈ కృషి 23 వ తేదీన ఉదయం 10 గంటకు ప్రారంభించి రాత్రి 1 గంట వరకు నిర్విరామంగా సాగించబడింది. కలుసుకొన్నవారంతా ఎంతో వుదారంగా విరాళాలు ఇచ్చారు. ఈ నిధి శ్రీ రాజేశ్వరరావుగారికి 18 వ తేదీన చల్లపల్లిలో జరిగే జనరల్‌బాడి సమావేశంలో సమర్పింపబడును. ఇంకా యీ గ్రామంలో కలుసుకోవాల్సిన వ్యక్తులు వున్నారు.

కదిరిలో

అనంతపురం జిల్లా కదిరి పట్టణంలో కమ్యూనిస్టుపార్టీ నిధివసూలు చేయబడినది. తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నైజాం అలీగారి నాయకత్వాన, పట్టణ కమిటీ కార్యదర్శి శ్రీ వై. హనుమంతరాజు, సహాయ కార్యదర్శి శ్రీ జి. ఎం. బాషా పట్టణ కమిటీ సభ్యులు శ్రీడి. గురివిరెడ్డి, శ్రీ ఆర్. ఇస్మాయిల్ ఖాన్‌గార్లతో కూడుకొన్న దళం 2 గంటల కాలంలో 600 రూపాయలు వసూలు చేసింది, పట్టణంలోని చిన్న వ్యాపారస్తులందరూ తమకు తోచిన విధంగా విరాళం యిచ్చినారు. ఒక్కరు కూడా కాదనలేదు, కార్మిక వర్గంలో యింకా వసూలు చేయలేదు. తాలూకాలో భీకర కరువు వున్నప్పటికి మరొక రూ 500 వసూలు చేయవచ్చునని తాలూకా కమిటీ భావించుచున్నది.

అగ్నిప్రమాదం

పొందూరు, మార్చి 25

శ్రీకాకుళం జిల్లా, పొందూరు సబ్ తాలూకా, ఇబ్రహీంబాద్, మధురపూసివలస గ్రామములో 21 వ తేదీన అగ్నిప్రమాదం వల్ల 42 ఇండ్లు దగ్ధమయ్యాయి. చరస్థిరాస్తులు మొత్తం సుమారు లక్ష రూపాయల నష్టము జరిగినది.

విజయవాడ టెలిఫోన్ చందాదారుల మహాసభ ది. 27-3-66 ఆదివారం ఉదయం 9-0 గంటలకు విజయవాడ గవర్నరుపేటలో వల్లపల్లి బంగళా ఎదురుగల విజయవాడ మెడికల్ అసోసియేషన్ హాలులో జరుగుతుంది.

సవరణ

విశాలాంధ్ర మార్చి 25 సంచిక అరవ పేజీలో, డి. శ్రీరాములు అనువారు పనిపోయినట్లు ప్రకటించాము ఆ వార్త నిజంకాదని తెలుస్తున్నది. పొరపాటుకు చింతిస్తున్నాము.

—(వి. సం.)

లేఖలు

ఐక్య ప్రజా ఉద్యమానికి తోడ్పడని ప్రస్తు ధోరణి

మహాశయా!

పశ్చిమ గోదావరి జిల్లా మార్క్సిస్టు కమ్యూనిస్టు నాయకులు శ్రీ నెక్కలపూడి రామారావుగారు ఈ నెల 14 వ తేదీన ఏలూరులో జరిగిన ఒక సభలో మాట్లాడుతూ, "ప్రభుత్వ విధానాలను బట్టబయలు చేయడం కష్టం కాదు. ప్రభుత్వ స్వభావాన్ని ప్రజలు సులభంగానే గుర్తిస్తున్నారు. కాని అంతకంటే ప్రమాదకరమైనది ప్రధానమైనది రివిజనిజం...కనుక కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగే పోరాటంలో రివిజనిజానికి వ్యతిరేకంగా జరిపే పోరాటంగూడా అవిభాజ్యమైనదిగా సాగాలి......" అని చెప్పినట్లు 19-3-66 వ తేదీ జనశక్తిలో వుంది. పశ్చిమ గోదావరి జిల్లా కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రముఖపాత్ర వహించిన శ్రీ ఉద్దరాజు రామం, శ్రీ నెక్కలపూడి రామారావుగార్లు జైలునుండి విముక్తులై వచ్చిన తరువాత జిల్లాలో ఎదుర్కొంటున్న అనేక ముఖ్య సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమం నిర్మించాలన్న వైఖరిని అవలంబిస్తారని ఆశించిన వారిలో నేను ఒకణ్ణి. సిద్ధాంత విభేదాలవలన కమ్యూనిస్టు ఉద్యమంలో ఏర్పడిన చీలికలను పరిష్కరించడానికి, అందరూ తిరిగి ఐక్యంగా కలిసి పనిచేయడానికి తగు విధానాలనుఅనుసరించుతారనిమాతఆశించాను కాని కాంగ్రెస్ ప్రజావ్యతిరేక విధానాలను ఎదుర్కొని పోరాడటంకంటే, రివిజనిస్టులనే పేరుతో కమ్యూనిస్టు ఉద్యమంలో తమతో చిరకాలం పనిచేసిన వారిని, తమ కోసంగా త్యాగాలు చేసిన వారిని, ఎదుర్కొని పోరాడటమే ప్రధాన కర్తవ్యమని వీరు ఉపన్యాసాలు చెప్పడం చాలా విచారకరంగా ఉంది. ఎందుకంటే కాంగ్రెస్‌ను ఎదుర్కొని శక్తివంతముగా పోరాడాలంటే అందుకు ఉభయ కమ్యూనిస్టుపార్టీలు కలవడం అత్యవసరం. తద్వారా ఉభయ కమ్యూనిస్టుపార్టీల వెనక వున్న ప్రజలుకలిసి పూర్వంవలె కృషిచేయ దానికివీలవుతుంది. ఉభయకమ్యూనిస్టుపార్టీలు వారి వెనుకనున్న ప్రజలేకాదు; కాంగ్రెసు ప్రజావ్యతిరేక విధానాల ఎడల అసంతృప్తి చెందిన ఇతర అన్ని పార్టీలవారి మధ్య, ఆఖరుకు కాంగ్రెస్ వెనుకనున్న ప్రజల మధ్య కూడా ఐక్యత నిర్మించవలసి ఉంది. దేశంలోని ప్రజాస్వామిక శక్తులన్నిటిని కూడగట్టవలసి ఉంది, ఈనాడు ఏ ఒక్క రాజకీయ పార్టీ ఈ కర్తవ్యాన్ని నిర్వహించలేదు. అట్టిస్థితిలో మార్క్సిస్టు కమ్యూనిస్టు నాయకులు ఒక్కరే ఈ కర్తవ్యాన్ని నిర్వహించగలరా? శ్రీ నెక్కలపూడి రామారావుగారి ఆలోచన ఎంత అసందర్భంగా ఉందో వేరే చెప్పనక్కరలేదు. వారు నర్సాపురం తాలూకా కమ్యూనిస్టుపార్టీ నాయకులుగా ఉన్నప్పుడు, వారి ఉపదేశాల ప్రభావంవల్ల కమ్యూనిస్టుపార్టీలో చేరినవాళ్ళలో నేను ఒకణ్ణే, నా వలనే అనంత పిర్కా, వేమవరం,విల్లూరు, చినమల్లం తదితరగ్రామాలలో అనేకమంది యువకులం కమ్యూనిస్టు పార్టీలో చేరాం, కమ్యూనిస్టుపార్టీలో అనేక పరీక్షలకు తట్టుకొని నిలబడ్డాం,అనేకమంది జైళ్ళకులాఠీ చార్జీలకు,తుపాకి కాల్పులకుఎదురొడ్డి మొక్కవోని ధైర్యంతో నిలబడిన కామ్రేడ్స్ అనేకమంది- వీరు రివిజనిస్టులని పిలిచేకమ్యూనిస్టు పార్టీలోనే ఉన్నారు. కమ్యూనిస్టుపార్టీ, ఎర్రజండా గౌరవాన్ని కాపాడుతూ ఎన్ని కష్టనష్టాలు వచ్చినా ఈరోజుకు నిలబడి పనిచేస్తూనేఉన్నారు,మార్క్సిస్టులుకాంగ్రెస్‌నుగద్దెదించేది ఇటువంటి వారందరిని ఎదుర్కొని పోరాడటం ద్వారానా? ఇది సాధ్యమనే వారు నమ్ముతున్నారా? అందుకు ఇదే మార్గమని భావిస్తున్నారా? ఈఉపన్యాసాన్నిబట్టి వారుఅదే విధంగాభావిస్తున్నట్లుబోధపడుతూంది. అంటే వారికి కాంగ్రెస్‌కంటే కమ్యూనిస్టులే ప్రధాన శత్రువు లన్నమాట. ఇంతకంటే విడ్డూరం, సిగ్గుచేటైన విషయం మరొకటి ఉండబోదు. అయితే మేము అదే విధంగా భావించటానికి సిద్ధంగా లేము. సిద్ధాంత విభేదాలు వచ్చినంత మాత్రాన మనం ఒకరి నొకరు శత్రువులుగా భావించుకోవడం రాజకీయ అంధత్వం అవుతుందే కాని, రాజకీయవిజ్ఞత అనిపించుకోదు.

అందుచేత వారు యిప్పుడైనా, ఈ పొరపాటు వైఖరిని సరిదిద్దుకొని ఐక్య ప్రజా ఉద్యమానికి కృషిచేయడం అవసరమని తెలుపుతున్నాను. ప్రజల సమస్యలపై అందరం కలిసి పనిచేయుటంద్వారానే వాటిని పరిష్కరించుకోగలమని వారు గుర్తిస్తారని ఆశిస్తున్నాను.

ఇట్లు,
వత్సవాయి సుబ్బరాజు,
నర్సాపురం తాలూకా కమ్యూనిస్టు కమిటీ సభ్యుడు, చినమల్లం

కరీంనగర్ జిల్లాలో వ్యవసాయ కార్మిక దళ పర్యటన

కరీంనగర్, మార్చి 24

వ్యవసాయ కార్మికసంఘ సంఘటిత పర చేయుటకు కరీంనగర్ జిల్లాలో మార్చి 24 నుండి 29 తేదీలలో జనగామ, పొన్నంపెల్లి, చెంజర్ల, ముల్కనూర్, ధర్మారం గ్రామాల నుండి వ్యవసాయ కార్మిక యాత్రాదళాలు పర్యటిస్తాయి. ఆ దళాలకు జిల్లా వ్యవసాయ కార్మికసంఘ నాయకులైన శ్రీయుతులు లక్ష్మీనారాయణ, అప్పిరెడ్డియన మల్లయ్య, దేవి మల్లయ్య, రాజవీరు, రంగు రాజయ్యగార్లు నాయకత్వం వహిస్తారు. సుల్తానాబాద్, హుస్నాబాద్, ఇందుర్తి, కొహెడ, ముల్కనూరు, వంగర, ఫిర్కా (హల్కా)లలో ఈదళాలు వాలినదర యాత్రలు జరుపుతాయి. అప్పటప్పట బహిరంగసభలు జరుపుతాయి. వాటికి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు డా|| వెంకటరామారావు తదితర నాయకులు హాజరౌతారు. మార్చి 21 న సాయంత్రం హుస్నాబాదులో పెద్ద బహిరంగసభ జరుగుతుంది దానికి ఆంధ్రరాష్ట్ర రైతు సంఘ అధ్యక్షులు బద్దం ఎల్లారెడ్డి హుస్నాబాద్ సమితి అధ్యక్షులు శ్రీముకుందారెడ్డిగార్లు తదితరనాయకులు రానున్నారు.

విజయవాడ బియ్యం వర్తకుల సంఘం సభ్యులైన శ్రీ కంటిపాటి సత్యనారాయణ నిజామాబాదులో రైలు ప్రమాదములో పొందిన ఆకస్మిక మరణమును పురస్కరించుకొని, విజయవాడ బియ్యం వర్తకులసంఘం షాపులు 15 న ఉదయం గం 7 మొదలు 12 ం వరకు మూసివేసి సంఘం ఆఫీసులో సంతాప సభ జరిపారు.

రామకృష్ణపురంలో రఘురాములు ముఠా స్వైరవిహారం

బెల్లంపల్లి, మార్చి 24

సింగరేణి కాలరీసు వర్కర్సు యూనియన్ సహాయ కార్యదర్శి శ్రీ వి. రాజేశ్వరరావుగారు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు.

"రామకృష్ణాపూర్ గనిలో పనిచేసే కార్మికుల ప్రాణాలకు రక్షణలేకుండా పోయింది. రామకృష్ణాపూర్‌లో శ్రీ రఘురాములు, సి. హెచ్. నారాయణ, జోసెఫ్, శంకరయ్య, రంగారావు, బిట్టు బుచ్చిం, వరాల రాములు మొదలగు గూండాలు లారీలు, కత్తులు బరిశలతో రాత్రిం, బగళ్ళు, ప్రదర్శనలు చేస్తున్నారు, కార్మికులను దారుకాచి బెదిరించి డబ్బు లాగుకుంటున్నారు. మార్చి ఒకటవ తేదీన కొత్తగూడెంనుండి రామకృష్ణాపూరు గనిలో పనికొరకు వచ్చిన 36 మందిపై దాడిచేసి కొట్టారు. 13 వ తేదీన శ్రీ సూరం లక్ష్మయ్య యింటివద్ద నున్న ఎర్ర జెండాను లాగివేశారు. సింగరేణి కాలరీసు వర్కర్సు యూనియన్, కార్యకర్తలైన శ్రీ సూరం లక్ష్మయ్య, దొబ్బల రాజం, కె. అచ్యుతన్‌గారలను చంపుతామంటూ బహిరంగంగా పై గూండాలు చెబుతున్నారు. ఈ పై సంఘటన లన్నీ పోలీసుల ఎదుట జరుగుతున్నా పోలీసులు నోరు తెరువడం లేదు. శ్రీ రఘురామయ్య 'మాకు మంత్రుల అండ వుంది. మమ్మల పోలీసులు ఏమీ చేయ'లేరని, బెల్లంపల్లి బ్రాంచి కార్యదర్శి శ్రీ జె. కుమారస్వామిగారిని కూడా రామకృష్ణాపూర్‌లో కాలానికే చంపివేస్తామని బాహాటంగా చెబుతున్నారు.

13-3-66 న రామకృష్ణాపూర్‌లో సింగరేణి కాలరీసు వర్కర్స్ యూనియన్ అధ్వర్యాన గూండాయిజానికి వ్యతిరేకంగా బ్రహ్మాండమైన ఊరేగింపు జరిగినది. ఊరేగింపుకు శ్రీ బి. గంగారాం, శ్రీ జె. కుమారస్వామిగారలు నాయకత్వం వహించారు. ఊరేగింపు తదనంతరం ఎర్రజెండా ఎగురవేసిన శ్రీ గంగారాం, శ్రీ కుమారస్వామి బెల్లంపల్లికి బస్సులో వెళ్ళిపోయారు.

కోటేశ్వరరావుపల్లె బస్సు స్టాండులో శ్రీ గంగారాం, కుమారస్వామిగార్లు కార్యకర్తలు కలిసి వుండగా సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ నర్సింహారావుగారుకూడా చూసి మాట్లాడారు. వివరాలుకూడా అడిగి తెల్సుకున్నారు.

ఆ తర్వాత సాయంత్రం శ్రీ రఘురామయ్య గూండాలు ఎర్రజెండాను లాగివేసి కార్యకర్తలను కొట్టడం జరిగినది. ఈ పై విషయాన్ని వెంటనే 14-3-66 న వ్రాతపూర్వకంగా డి. యస్. పి., యస్. పి. గారలకు తెలియపర్చడం జరిగినది, కాని పోలీసులు గూండాలతో పరీక్షై రిపోర్టు యిచ్చిన నాయకులపై, కార్యకర్తలపై కేసులు బనాయించినట్లు తెలుస్తూంది.

1-3-66 నుండి శ్రీ సూరం లక్ష్మయ్య, శ్రీ దొబ్బల రాజాం పనిలోనికి వెళ్ళడంకూడా సాధ్యకావడంలేదు. వీరు రామకృష్ణాపూర్ గనిలో పనిచేస్తున్నారు, మార్చి 18 వ తేదీన శ్రీ బి. గంగారాం, శ్రీ జె. కుమారస్వామిగారలలో కలసి బెల్లంపల్లి డి. ఎస్. పి. గారితో మాట్లాడి పై కార్మికులకు రక్షణ కల్పించవల్సిందిగాకోరాం. వారు వారినిపనికి పంపించండి. వారికేదైనా ప్రమాదం జరిగితే చర్య తీసుకుంటామని హామీ యిచ్చారు.

గూండాలపై బహిరంగ విచారణ జరిపి తగు చర్య తీసుకోవాలని, ఏ కార్మికుని ప్రాణానికైన హానిజరిగినా ప్రభుత్వానిదే బాధ్యత అని హెచ్చరిస్తున్నాను.

ఉద్యోగులకు బర్తరఫ్ నోటీసులు

పెద్దాపురం, మార్చి 20

ఆంధ్రరాష్ట్ర విద్యుచ్ఛక్తి, పనివారి సంఘం కాకినాడ శాఖ జనరల్‌బాడి సమావేశం శ్రీ జి.యస్. సుబ్బారావుగారి అధ్యక్షతను యిక్కడ జరిగింది. ఉద్యోగులకు నెం నోటీసు ఇచ్చి బర్తరఫ్ చేయుటకు ప్రయత్నిస్తున్న కాకినాడ డివిజనల్ ఇంజనీయరు చర్యను ఖండిస్తూ శ్రీ యస్. రాధాకృష్ణమూర్తి కాకినాడ బ్రాంచి సెక్రటరీ సి. కనకయ్య (కాకినాడ బ్రాంచి అసిస్టెంటు సెక్రటరీ) శ్రీ సి. హెచ్. సోమేశ్వరరావు (విశాఖపట్టణం బ్రాంచి శెక్రటరీ) గార్లు మాట్లాడారు. 31-3-66 వ తారీకు నాటికి అక్రమంగా యిచ్చిన నెలసరి నోటీసులు రద్దు చేయని ఎడల ప్రత్యక్షచర్య తీసుకొనుటకు ఏకగ్రీవముగా తీర్మానింపబడినది. (వి. వి.)

ఆంధ్రాయుర్వేద పరిషత్తు ఎన్నికలపై కోర్టు ఇంజంక్షన్

విజయవాడ, మార్చి [illegible]

విజయవాడ డిస్ట్రిక్టు మునసబుకోర్టులో శ్రీ ప్రకాశ చంద్ర శతపతిగారు వాదిగా, ఆంధ్ర ఆయుర్వేద పరిషత్తు తదితరులపైన ఆంధ్రాయుర్వేద పరిషత్తు "వైద్యవిద్వాన్" పరీక్షలు నిర్వహించకుండాను, దరఖాస్తు ఫారములు స్వీకరించకుండా ఎగ్జామినేషన్ ఫీజులు తీసుకోనకుండా నిలుపుదల చేయవలసినదని తేది 20-2-66 న వాదిని ఆంధ్ర ఆయుర్వేద పరిషత్తు మెంబరుగా తీసివేసినారని చెప్పబడే తీర్మానమును అక్రమంగా డిక్లేర్ చేయవలెనని దావా ఖర్చులకున్నూ, తదితరమైన కోర్టువారు సక్రమమని భావించు రిలీఫ్స్ గ్రాంటు చేయవలసినదిగా కోరుతూ దావా దాఖలు చేసియున్నారు.

దానిపై కోర్టువారు ఇంజంక్షన్ అపీడవిట్టును పరిశీలించి (1) ఆంధ్ర ఆయుర్వేద పరిషత్ ప్రెసిడెంట్ హై ఇట్స్ ప్రెసిడెంటు (2) ధన్వంతరి రఘూత్తమాచార్యులు గారిని వారిఅనుచరులు, ఏజంట్లు, పనివారలు 26 వ వార్షిక మహాసభ అధ్యక్ష, విద్యద్వైద్య పరిషత్ ఎన్నికలకు సంబంధించిన యావత్తు ప్రొసీడింగ్సున్నూ, కోర్టువారు వినేవర్యంతము, లేదా కోర్టువారు మరల తదుపరి ఆర్డర్సు యిచ్చే పర్యంతమున్నూ నిలుపుదల చేస్తూ ఆర్డర్సు ప్యాసు చేసియున్నారు.

వ్యవసాయ వస్తువులధరలు

విజయవాడ, మార్చి 26

విజయవాడ రీజినల్ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు 25 వ తేదీ నాడు అందజేసిన పుత్పత్తిదారులనుండి కొనుగోలు చేయు టోకు ధరలు (ఒక క్వింటాల్ 100 కిలో గ్రాములు లేక 220½ పౌనులు)

ధాన్యం

		75 కి.	100 కి.
సంబర్లు:	విజయవాడ రు.	35-25	47-00
..	కాకినాడ	35-25	47-00
..	చిత్తూరు	—	—
అక్కుళ్ళు:	విజయవాడ	29-25	39-00
..	తాడేపల్లిగూడెం	29-25	39-00
..	కాకినాడ	29-25	39-00
..	ఆముదాల వలస	29-25	39-00
సన్న కృష్ణకాటుకలు:			
	తాడేపల్లిగూడెం	32-25	43-00
సన్నాలు:	ఆముదాలవలస	32-25	43-00
మొలకొలుకులు:	నెల్లూరు	35-25	47-00

మిల్లుబియ్యం

		100 కి
సంబర్లు:	విజయవాడ	76-02
"	కాకినాడ	76-02
అక్కుళ్ళు:	విజయవాడ	63-45
..	తాడేపల్లి గూడెం	63-45
..	కాకినాడ	63-45
..	ఆముదాల వలస	63-45
సన్న కృష్ణకాటుకలు:		
	తాడేపల్లి గూడెం	68-73
సంబర్లు:	చిత్తూరు	—
సన్నాలు:	ఆముదాలవలస	69-73
మొలకొలుకులు:	నెల్లూరు	76-02

వేరుశనగ

కాయలు	విజయవాడ	123-91
..	నంద్యాల	131-00
..	ఆదోని	131-25
..	విజయనగరం	126-66
పప్పు	విజయవాడ	185-00
..	నంద్యాల	169-00
..	ఆదోని	176-00
..	విజయనగరం	186-66
నూనె	విజయవాడ	371-40
..	నంద్యాల	365-00
..	ఆదోని	363-00
..	విజయనగరం	376-00

అపరాలు

		పాతవి	కొత్తవి
కందులు:	విజయవాడ	76-00	78-00
..	గుంటూరు	80-00	—
..	ఆముదాలవలస	—	—
మినుములు:	విజయవాడ	78-00	—
..	గుంటూరు	79-00	—
..	ఆముదాలవలస	65-00	—
పెసలు	విజయవాడ	90-00	90-00
..	గుంటూరు	90-00	—
..	ఆముదాలవలస	85-00	—
శనగలు:	విజయవాడ	122-22	

జొన్నలు

అనంతపురం	తెల్లవి	—
నంద్యాల	పచ్చవి	50-10

బెల్లం

హిందుపురం:	మొదటిరకం	86-00
..	మూడవరకం	52-00
చిత్తూరు	మొదటిరకం	58-00
..	మూడవరకం	42-50

జీడిపప్పు

వేటపాలెం	అమెరికన్ రకం	687-25
..	దేశవాళీ	611-35
..	బద్దలు	547-67
..	ముక్కలు	467-10

మిర్చి

జి. 2. ఒకటవ రకం గుంటూరు	310-00
జి. రెండు 2. వ రకం ..	300-00
జి. 2. చర్ల రకం	—

నెయ్యి

	పల్నాడు	దేశవాళీ
గుంటూరులో	730-00	740-00

కొబ్బరికాయలు

(వెయ్యింటికి ధరలు)	కొత్తవి:	పాతవి
విజయవాడ:	270-00	380-00
రాజమండ్రి:	170-00	260-00
పాలకొల్లు:	110-00	210-00

పసుపు

దుగ్గిరాలలో:	కొమ్ములు	105-50
..	రాస్పూలు	121-00
..	దుంపలు	92-50
కడపలో:	కొమ్ములు	132-00
..	దుంపలు	95-00

అత్యవసర పరిస్థితి రద్దుకు ప్రజాఉద్యమం

విజృంభించక తప్పదని రాజ్యసభలో శ్రీ భూపేష్ హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 25

రాజ్యసభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పి. కుమారన్ ప్రవేశ పెట్టిన అత్యవసర పరిస్థితి రద్దు తీర్మానంపై చర్చలో ఇటీవల పెరోల్‌పై విడుదలై వచ్చిన శ్రీ పి. రామమూర్తి, కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్ గుప్తాలు పాల్గొన్నారు.

వారు క్రింది విధంగా పేర్కొన్నారు:

కమ్యూనిస్టుపార్టీ సభ్యుడు శ్రీ పి. కుమారన్ నేడు రాజ్యసభలో అత్యవసర పరిస్థితిని రద్దుచెయ్యవలసిందిగా కోరుతూ తీర్మానం ప్రవేశపెట్టారు. మార్క్సిస్టు కమ్యూనిస్టుల్ని జైళ్ళలో నిర్బంధించడం ఏమాత్రం న్యాయం కాదనీ, వ్యక్తిస్వ పరిపాలన కొనసాగినంతకాలం వారి స్వేచ్ఛను ఎవరూ అరికట్టలేరనీ కుమారన్ చెప్పారు.

మార్క్సిస్టు కమ్యూనిస్టుల విషయమై గురించి హోంమంత్రి నందా చేసిన ప్రకటన పట్టి చెత్తతప్ప మరేమీకాదనీ, భారత దేశానికి బదులు చైనాను బలపరుస్తున్నామని మార్క్సిస్టు కమ్యూనిస్టులు చెప్పలేదనీ అన్నారు.

బీహారులో జరిగిన ఆహారాందోళన సందర్భంగా అందులో పాల్గొన్న ప్రజలను ప్రభుత్వం అరెస్టు చేసిందని, ఉత్తరప్రదేశ్‌లో కూడా అటువంటి ఘటనలే జరిగాయనీ, పంజాబులో చెలరేగిన గలభా హిందీ అక్షరాలను తుడిచివేస్తున్నందుకు దేశరక్షణ చట్టాన్ని ప్రభుత్వం ఉపయోగిస్తున్నట్లు మూడురోజుల క్రితమే తనకు తెలిసిందని చెప్పారు.

వార్తాపత్రికలను జర్నలిస్టులను కూడా, దేశరక్షణచట్టాన్ని ప్రయోగించి, అరెస్టులు చేశారనీ, ట్రేడ్‌యూనియన్ సంస్థలపైనేగాకుండా, తమపక్షంవారి ప్రయోజనాలకోసంకూడా దేశరక్షణ చట్టాన్ని ప్రయోగిస్తున్నారని ఆయన చెప్పారు.

పాలకపార్టీ ప్రయోజనాలను రక్షించు కొనుటకు ప్రభుత్వం అత్యవసర పరిస్థితిని కొనసాగిస్తోందని డిటెన్షన్‌నుండి పెరోల్‌పై విడుదలచేయబడ్డ మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు శ్రీ పి. రామమూర్తి చెప్పారు.

సామాన్య మానవులుగా జీవించుటకు వీలులేని పరిస్థితులు

దేశరక్షణను కాపాడ్డంకోసం గాక, ఒక రాజకీయ పార్టీ సభ్యులు సామాన్య మానవులుగా జీవించడానికి వీలులేకుండా చెయ్యడం కోసమే అత్యవసర పరిస్థితిని కొనసాగించడం కాంగ్రెస్‌ప్రభుత్వోద్దేశమనీ, అత్యవసరపరిస్థితిని తొలగించవలసిందిగా కోరుతూ కమ్యూనిస్టు పార్టీ సభ్యులు కుమారన్ ప్రవేశపెట్టిన తీర్మానంపై మాట్లాడుతూ చెప్పారు.

దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా ఏ విధంగా తాము ప్రవర్తించినదీ సాక్ష్యాధారాలతో రుజువుపరచవలసిందిగా కేంద్ర హోం మంత్రిని ఆయన కోరారు.

అత్యవసర పరిస్థితిని కొనసాగించడంపై ప్రజాభిప్రాయం సేకరిస్తే 95 శాతం ప్రజలు వ్యతిరేకంగా వోటుచేస్తారనే విశ్వాసం తనకు కలదని చెప్పారు.

దొంగ వర్తకులకు, దొంగ నిల్వదార్లకు వ్యతిరేకంగా ప్రభుత్వం దేశరక్షణ చట్టాన్ని ప్రయోగించలేదని, ఎన్నికలలో వారి సహాయాన్ని పాలకపార్టీ అర్థిస్తున్నందు వలననే అలా చేయలేకపోయిందనిచెప్పారు. దేశము, ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ఒక్క రోజుకూడా ఆలస్యం చెయ్యకుండా అత్యవసర పరిస్థితిని రద్దు పరచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

పరోక్ష యుద్ధం చాలకాలం కొనసాగుతుందనీ అది ప్రత్యక్ష యుద్ధంగా మారినప్పుడు అత్యవసర పరిస్థితిని తిరిగి నెలకొల్పడానికి ఏ మాత్రం కష్టపడవాల్సిన పనిలేదనీ అన్నారు.

చైనాతో సరిహద్దు తగాదాను పరిష్కరించుకోడానికి సంప్రదింపులు ప్రారంభించవలసిందిగా తాము కోరినట్లు హోంమంత్రి తమపై మోపిన నిందలలో ఒకటని, మనదేశ ప్రయోజనాలదృష్ట్యా మన ప్రతిష్ఠకు భంగకరంగాని విధంగా ఒప్పందం చేయాలని కోరడం తప్పాలని అడిగారు, తాము అసూయ చేశారు గనుక తమను ద్రోహులుగా పేర్కొన్నారనీ చెప్పారు. పాలకపార్టీలోని కొంతమంది నాయకులకు పోషకులు జంగలున్నా, ప్రజాస్వామ్యంలున్నా పేరుమోసు లంకాలనీ, తమపై మోపిన నిందలకు సమాధానం యివ్వడానికి కూడా అవకాశం యివ్వకుండా, తమనందరినీ జైళ్ళలో నిర్బంధించడం ప్రజాస్వామికమా అని ప్రశ్నించారు.

తాము మార్క్సిస్టుకమ్యూనిస్టులు కేరళలో గెరిల్లా యుద్ధానికి పథకం వేస్తున్నామనిచెప్పారనీ అన్నారు. ప్రజాస్వామ్యాన్ని పాలకపార్టీ, ప్రభుత్వం అంతంచేస్తున్నాయనీ, అందువల్ల వ్యతిరేకంగా ప్రజలను సమీకరించగలమనే విశ్వాసం తమకు గలదనీ, అట్టి పరిస్థితిలో గెరిల్లాయుద్ధాన్ని గురించి ఆలోచించడానికి మార్క్సిస్టు కమ్యూనిస్టులు అమాయకులు గారనీ చెప్పారు. అత్యధిక సంఖ్యాక ప్రజలు ప్రజాస్వామిక పోరాట పద్ధతులను ఏమాత్రం అనుసరించి లేదని భావించినప్పుడే, సైనిక ప్రభుత్వం కొనసాగుతున్నప్పుడే గెరిల్లా యుద్ధం సాధ్యపడగలదని శ్రీ రామమూర్తి చెప్పారు.

అత్యవసర పరిస్థితిని రద్దు చేయకపోతే, ప్రజాస్వామ్యం పూర్తిగా చచ్చిపోతుందనీ, ప్రజలు నిరుత్సాహపడి పోరాటానికి అత్యవసర పరిస్థితిని రద్దుచేయించడానికి తీవ్రమైన ప్రజా ఉద్యమాలు జరుపుతారని శ్రీ భూపేష్‌గుప్తా చెప్పారు.

వివిధ సమస్యలను ప్రజాస్వామ్యయుతం గాను శాంతియుత పద్ధతుల్లోను పరిష్కరించాలనికోరుతున్నామనే భయభ్రాంతులువ్యాపింపజేసి బెంగాలు ప్రజలను అణచి వేయలేరనీ చెప్పారు.

అత్యవసర పరిస్థితిని రద్దు చేయకపోతే ఎన్నికల సందర్భంగా దేశంలో బ్రహ్మాండమైన ప్రజా ఉద్యమం విజృంభింప గలదని చెప్పారు.

హైకోర్టుల, సుప్రీం కోర్టు తీర్పులను ప్రభుత్వం గౌరవించాలనీ ప్రజాభిప్రాయానికి తలఒగ్గాలని ఆయన హెచ్చరించారు.

పని నిలుపుదల కార్యక్రమంలో పాల్గొనండి

కృష్ణాజిల్లా హైస్కూలు టీచర్లకు విజ్ఞప్తి

విజయవాడ, మార్చి 25

కృష్ణాజిల్లానుండి శాసన మండలికి ఎన్నికైన ఉపాధ్యాయ ప్రతినిధి శ్రీ వి. శ్రీరామమూర్తి ఇలా ప్రకటిస్తున్నారు:

అనేక సంప్రదింపులు, రాయబారాలు చేసినసమ్మతనే ఐక్య కార్యాచరణ సమితి మార్చి 28 న పని నిలుపుదల కార్యక్రమంలో పాల్గొనాలని ఉపాధ్యాయులను, ఉద్యోగులను కోరుతూ తీర్మానించింది.

ఆంధ్రప్రదేశ్ టీచర్సు యూనియన్ మార్చి 19 న సమావేశమై పై నిర్ణయాన్ని అమలు జరపాలని చేసిన తీర్మానాన్ని అన్ని జిల్లా గిల్డులు అమలు జరుపుతున్నాయి. కాని కృష్ణాజిల్లా టీచర్సు గిల్డుకు బాధ్యులమని చెప్పుకున్న శ్రీ ఉమా రామలింగమూర్తిగారు (పరిషత్తు అధ్యక్షునిచే నామినేట్ చేయబడినవారు) ఈ సందర్భములో రోజుకో ప్రకటనచేస్తూ కృష్ణాజిల్లా హైస్కూలు టీచర్లను అయోమయ స్థితిలో నుంచుచున్నారు.

మార్చి 20 వ తేదీన వారు చేసిన ప్రకటనలో (సర్క్యులర్ నెం 3) జిల్లా కార్యవర్గ సమావేశం వేయుటకు వ్యవధిలేదని దాని తరఫున ఆయనే పత్రికల నిర్ణయాలు చేసి జిల్లా ఉపాధ్యాయులను మార్చి 28 కార్యక్రమంలో పాల్గొనవలదని హితవు చెప్పుట ద్వారాను మార్చి 24 సర్క్యులరు 4 లో ప్రభుత్వము వారి ధృక్పథం ఉపాధ్యాయులను తృప్తి పరచలేదుఅని అంగీకరించుచూ మన అసంతృప్తిని తెలియ చేయు విధమును గూర్చి నిర్ణయించుటకు కార్యనిర్వాహక వర్గ సమావేశము 3-4-1966 న వేస్తున్నాననీ తెలుపుట ద్వారాను తాను గందరగోళంలో పడి ఉపాధ్యాయులను అయోమయ స్థితిలో పంచుటకు ప్రయత్నించుటకు మాత్రమే.

కాన జిల్లాలోని హైస్కూలు టీచర్లు ఈ ప్రకటనలకు తికమక చెందక, ఆంధ్రప్రదేశ్ టీచర్సు యూనియన్ నిర్ణయానుసారము మార్చి 28 న పని నిలుపుదల కార్యక్రమములో పాల్గొనాలని మీప్రతినిధి అం.ప్ర టీచర్సు యూనియన్ కార్యవర్గసభ్యునిగా విజ్ఞప్తి చేయుచున్నాను.

కృష్ణాజిల్లా కార్యవర్గసభ్యుల ప్రకటన

జిల్లాపరిషత్తు అధ్యక్షునిచే నామినేట్ చేయబడిన కృష్ణాజిల్లా గిల్డు కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు కె. నాగేశ్వరరావు (విజయవాడ), శ్రీ కె. లోకేశ్వరరావు (పెడన), శ్రీ ఏ. అనంతశాస్త్రి (గుడివాడ), శ్రీ వి. రామకృష్ణయ్య (కంకిపాడు) ప్రకటనలో ఇలా తెల్పుచున్నారు.

"దురదృష్టవశాత్తు గిల్డు అధ్యక్షులు రోజుకొక సర్క్యులర్‌తో ప్రకటన చేయుటం, రాష్ట్రసంఘ నిర్ణయాన్ని అమలు జరుపక జిల్లాలోని హైస్కూలు టీచర్లు ఏమిచేయాలో నిర్ణయించుటకు ఏప్రియల్ 3 న కార్యవర్గ సమావేశమును వేయుటం, మమ్ములను ఆశ్చర్యపరచినది. ఉపాధ్యాయుల శ్రేయస్సుకు సంబంధించిన డి.ఏ. పెంపువంటి ప్రధాన సమస్యలపై ఊగిసలాడుట ప్రదర్శిస్తున్న గిల్డు అధ్యక్షుని, ఆయనకు సలహా నిస్తున్నవారి చర్యలను నిరసిస్తూ ఐక్య కార్యాచరణ సమితి నిర్ణయానుసారం ఎ.పి.టి.యు. కార్యవర్గ నిర్ణయానుసారం జిల్లాలోని హైస్కూలు టీచర్సు మార్చి 28 పని నిలుపుదల కార్యక్రమములో పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాము."

ఆర్. టి. సి. సూపర్‌వైజర్లకు విజ్ఞప్తి

విజయవాడ, మార్చి 25

ఆర్. టి. సి. సూపర్‌వైజర్ల అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ సి. సోమేశ్వరరావు నేడొక ప్రకటనచేస్తూ మార్చి 28 వ తేదీన వ్యాలువల్ కలుపుల పెట్టి పని మానివేయవలసిందిగా టెక్నికల్, ట్రాఫిక్ సూపర్‌వైజర్లందరికి విజ్ఞప్తి చేశారు.

వరంగల్లో కాకతీయ విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పాలనే డిమాండు సమంజసమైనది కాదని విద్యామంత్రి శ్రీ రామచంద్రారెడ్డి అన్నారు.

రాష్ట్రంలో పరిశ్రమల అధ్వాన్న స్థితి

శాసనసభలో శ్రీ పిల్లలమర్రి విమర్శ

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్, మార్చి 26

రాష్ట్రంలో పారిశ్రామికీకరణ మందకొడిగా సాగుతున్నదని, తృతీయ ప్రణాళికా కాలంలో పెక్కుమంది పెట్టుబడిదారులు లైసెన్సులు పుచ్చుకున్నా, పరిశ్రమలను స్థాపించలేదని ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు నేడు శాసనసభలో పరిశ్రమల పద్దుపై మాట్లాడుతూ అన్నారు.

సిమెంటు ఉత్పత్తి 20 శాతం పడిపోయిందని, పరిశ్రమల విషయంలో ప్రాంతీయ అసమానతలు తొలగిపోలేదని ఆయన అన్నారు.

తృతీయ ప్రణాళికా కాలంలో పెక్కుమంది పరిశ్రమలను స్థాపిస్తామంటూ లైసెన్సులు పుచ్చుకున్నారని, అయితే పరిశ్రమలు మాత్రం స్థాపింపబడలేదని అన్నారు. మూడవ ప్రణాళికా కాలంలో ఎంత మంది లైసెన్సులు పుచ్చుకున్నారో, అందులో ఎంతమంది పరిశ్రమలు స్థాపించారో వివరాలతో ప్రభుత్వం ఒక ప్రకటన చేయాలన్నారు.

మద్రాసు, మహారాష్ట్ర, బెంగాల్, మైసూరు మొదలైన రాష్ట్రాలతో పోల్చుకున్నప్పుడు ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామికంగా ఎంత వెనుకబడివుందో వివరాలతో సహా శ్రీ పిల్లలమర్రి తెల్పారు.

బ్యాంకు రుణాలు సైతం ఆంధ్రేతర రాష్ట్రాలకే ఎక్కువగా లభ్యమౌతున్నాయని ఆయన చెప్పారు.

మధ్యరకం పరిశ్రమ పరిస్థితి కూడా రాష్ట్రంలో అధ్వాన్నంగా వుందని ఆయన అన్నారు.

తృతీయ ప్రణాళికా కాలంలో 218 పరిశ్రమలకు లైసెన్సులు ఇవ్వబడగా 76 మాత్రమే స్థాపింపబడినాయని చెప్పారు.

15 పంచదార ఫ్యాక్టరీలకు లైసెన్సులు ఇవ్వబడగా 3 ఫ్యాక్టరీలు మాత్రమే నిర్మింపబడినాయని, సిమెంటు ఫ్యాక్టరీలకు పదికి లైసెన్సులు ఇవ్వగా ఒక్క సిమెంటు ఫ్యాక్టరీ కూడా నెలకొల్పబడలేదని ఆయన తెల్పారు. ప్రక్కనున్న మద్రాసువంటి రాష్ట్రాలు పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతుండగా ఆంధ్రదేశ పరిస్థితిమాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వున్నట్లు వుందని అన్నారు.

ఉక్కుకర్మాగార నిర్మాణం సముద్రతీర ప్రాంతంలో జరగటం మంచిదని సర్వత్రా అంగీకరింపబడినా, ప్రాంతీయ అసమానతలనైనా దృష్టిలోపెట్టుకోకుండా, ఆంధ్రదేశంపై విద్వేషంతో కొందరు తమ పలుకుబడిని ఉపయోగించి విశాఖకు ఉక్కుఫ్యాక్టరీ రాకుండా చేసేందుకు ప్రయత్నిస్తూవుంటే రాష్ట్రప్రభుత్వంఅసమర్థతతోవ్యవహరిస్తున్నదని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరమైన హైద్రాబాద్‌లో ప్రభుత్వ రంగంలో నెలకొల్పబడిన భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ కర్మాగారంలోసైతం ఆంధ్రులకు తగిన న్యాయం జరగడంలేదని, ఆంధ్రేతరులకే ఎక్కువ ఉద్యోగాలు ఇవ్వటం జరుగుతున్నదని అన్నారు.

స్వర్గీయ భాభా సూచించినట్లు ఆంధ్ర ప్రదేశ్‌లో ఒక అణు కర్మాగారాన్ని నెలకొల్పాలని అన్నారు.

పరిశ్రమలను నెలకొల్పుతామని అనీ అనగానే, వారి ఆర్థిక స్థితిగతులేమిటో తెలుసుకోకుండా రాష్ట్రప్రభుత్వం వెంటనే పారిశ్రామిక వేత్తలకు లక్షలాది డబ్బును కేటాయిస్తున్నదని శ్రీ పిల్లలమర్రి అన్నారు.

శ్రీ జి. యస్. రాజుకు హైద్రాబాద్‌లో వందలాది ఎకరాలను కేటాయించటాన్ని శ్రీ పిల్లలమర్రి విమర్శించారు.

కొత్తగూడెంలో ఎరువుల ఫ్యాక్టరీని నెలకొల్పుతానని శ్రీ ముక్కపాటి హరిశ్చంద్ర ప్రసాద్ చాలాసంవత్సరాల క్రితం లైసెన్సు తీసుకున్నారని, కాని ఇంతవరకు ఫ్యాక్టరీ నిర్మాణ పనులు పూర్తికాలేదని అన్నారు. ఇప్పుడున్న పరిస్థితిని చూస్తే 1967 నాటికైనా ఇక్కడ ఎరువుల ఫ్యాక్టరీ నిర్మింపబడి ఉత్పత్తి ప్రారంభిస్తుందా? అనే అనుమానం కల్గుతూవుందని అన్నారు.

ప్రయివేటు పరిశ్రమలలో లాభం వస్తుండగా సహకార పంచదార ఫ్యాక్టరీలలో నష్టం ఎందుకు వస్తున్నదో అర్థం కావటం లేదని అన్నారు.

రాజమండ్రి పేపరు మిల్లు విషయంలో ప్రభుత్వం జరుపుతున్న లావాదేవీలను ఆయన విమర్శించారు.

నిజామాబాద్ ఫ్యాక్టరీలోని అక్రమాలను శ్రీ పిల్లలమర్రి పేర్కొన్నారు.

ఖాదీబోర్డు, అభివృద్ధిబోర్డుగా తయారైందని చెప్పుతూ, ఖాదీబోర్డు సాగిస్తున్న అక్రమాలను తెల్పారు.

రిపబ్లిక్ ఫోర్జి కంపెనీ, ఆంధ్రప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్‌లలోని కుంభకోణాలను విమర్శించారు.

మద్రాసు ఉద్యోగుల డి.ఏ. పెంచుతూ 29 న ప్రకటన

మద్రాసు, మార్చి 26

మద్రాసు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కరువుభత్యాన్ని పెంచుతూ అధికార ప్రకటన ఈ నెల 29 వ తేదీన వెలువడగలదని, ముఖ్యమంత్రి శ్రీ యమ్. భక్తవత్సలం నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

ఈ పెంపువలనవల్ల రాష్ట్ర ప్రభుత్వానికి అదనంగా రు. 3.34 కోట్లు ఖర్చు కాగలదని అన్నారు.

పాక్ కు అమెరికా సైనికసహాయం తప్పు

పదేండ్లుగా అమెరికా విదేశాంగ విధానం తప్పులతడక అని సెనెటర్ జోసెఫ్ విమర్శ

వాషింగ్టన్, మార్చి 25

గత పది సంవత్సరములుగా అమెరికా పాకిస్తాన్‌కు సైనిక సహాయం అందజేయడం, యుద్ధానంతరం అమెరికా అనుసరిస్తున్న విదేశాంగ విధానంలోని కొండంత తప్పుల్లో ఒకటని అమెరికా డెమొక్రాటిక్ సెనెటర్ జోసెఫ్ నేడు సెనేట్ సమావేశంలో తీవ్రంగా విమర్శించారు.

పాకిస్తాన్‌కుగానీ, భారత దేశానికిగానీ కొత్తగా ఆయుధాలను సరఫరా చేయరాదని డిమాండు చేశారు, ఆయుధ సహాయం చేయక తప్పనిసరి అయితే కేవలం రక్షణకు సంబంధించిన ఆయుధ పరికరాలను, అంతరంగిక సంరక్షణకు కావలసినప్పుడు ఆయుధాల మరమ్మత్తులకు అవసరమైన విడిభాగాలను మాత్రమే పంపాలన్నారు.

భారత దేశానికి అభివృద్ధి కేటాయింపులను ఎక్కువ చేయవలసిన సమయం ఆసన్నమైందన్నారు. అయితే సైనిక సహాయాన్ని పరిమితం చేయడం ఆర్థిక సహాయానికి అవరోధం కాకూడదన్నారు. పాకిస్తాన్ ప్రధానమైన దేశమైనందున, అమెరికా ఆర్థిక సహాయాన్ని సమర్థవంతంగా వినియోగించుకొనడంలో తన శక్తి సామర్థ్యాలను నిరూపించుకొన్నందువల్ల దానికి ఆర్థిక సహాయం అందించడం అవసరమన్నారు.

అలానే ప్రాక్పశ్చిమదేశాలమధ్య భారతదేశం అనుసరిస్తున్న అలీనవిధానాన్ని గౌరవించాలని విజ్ఞప్తి చేశారు.

వియత్నాంలో అమెరికా చర్యలను భారత ప్రభుత్వంచేత ఆమోదింపచేయడానికి అమెరికా ఆర్థిక సహాయాన్ని ఒక కీలకంగా వినియోగించమాన్తే అది దురదృష్టకర చర్య అవుతుందని విమర్శించారు.

"మన పశ్చిమ రాజ్యాలన్నీ కూడా బలపడని విధానాంశు భారతదేశంలాంటి ఒక స్వతంత్ర ప్రభుత్వం యొక్క ఆమోదాన్ని కొనుగోలు చేయడం అమెరికా ఆర్థిక సహాయం లక్ష్యం కారాదని ఆయన అన్నారు.

రస్క్ ప్రకటన

తాష్కెంటు ప్రకటనలోని అనేక విషయాలను భారత-పాకిస్తాన్‌లు పూర్తిచేసినందుకు తాము సంతోషిస్తున్నామని అమెరికా విదేశాంగశాఖామంత్రి డీన్‌రస్క్ నేడిక్కడ పత్రికా విలేకరులతో చెప్పారు.

భారత పాక్ దేశాలకు సైనిక సహాయం తిరిగి కొనసాగించాలన్న విషయంపై అమెరికా ప్రభుత్వం ఇంకా ఒక నిర్ణయం చేయలేదన్నారు.

ఈ వారారంభంలో పాక్ సైనిక విన్యాసాలలో చైనా ఆయుధాలను ప్రదర్శించారన్న వార్తను గురించి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానాన్ని దాటవేశారు. భారత ఉపఖండంలో శాంతిసాధనే తమ లక్ష్యమైనట్లు పేర్కొన్నారు.

బోనస్ ఎగవేతకు విదేశీ నూనె కంపెనీల యత్నం

శ్రీ పి. కె. కుమారన్‌చే కాల్ ఎటెన్షన్ తీర్మానం

న్యూఢిల్లీ, మార్చి 25

విదేశీ నూనె కంపెనీలు, కేరళలోని విదేశీ సంస్థలు కార్మికులకు బోనసు యివ్వ నిరాకరిస్తున్నాయని, దీని పర్యవసానంగా కార్మిక సంఘాలు సమ్మెకు సిద్ధంకాక తప్పడంలేదని కమ్యూనిస్టు పక్షసభ్యులు శ్రీ పి. కె. కుమారన్, ఇతరులు 14 మంది నేడు రాజ్యసభలో కాల్ ఎటెన్షన్ తీర్మానం ప్రవేశపెట్టారు.

విదేశీ నూనె కంపెనీలకు ప్రభుత్వం జంకుతున్నదని, ప్రభుత్వానికి ధైర్యముంటే కార్మికుల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం నూనెకంపెనీలపై వత్తిడితేవాలని కమ్యూనిస్టుపక్షసభ్యులు శ్రీ భూపేష్‌గుప్తా హెచ్చరించారు.

విదేశీ నూనెకంపెనీలు వాస్తవాన్ని గుర్తింపుతాయని ఒప్పందాలను యజమానులు గౌరవిస్తారని తాను ఆశాభావంతో వున్నానని కార్మిక మంత్రి శ్రీ జగజీవన్‌రాం పై సమ్మెం కాల్ ఎటెన్షన్ తీర్మానానికి సమాధానంగా చెప్పారు.

కంపెనీ యజమానులు వాస్తవాన్ని గుర్తించేటట్లు తన పలుకుబడి వినియోగిస్తానని, అది సాధ్యంకాకపోతే చర్యలు తీసుకోబడతాయని ఆయన తెలిపారు.

యజమానులకు కార్మికులకు మధ్య జరిగిన ఒప్పందాలను యజమానులు అమలు జరిపేటట్లు తాము చర్యలు తీసుకొంటున్నామని ఆయన తెలిపారు.

గత కొద్దిరోజులక్రితం 'ఎస్సో' కంపెనీ యజమానులకు, కార్మికులకు సామరస్యపూర్వక పరిష్కారం కుదిరిందని కార్మిక ఉపమంత్రి షా నవాజ్ ఖాన్ తెలిపారు.

ఇతర కంపెనీలలోకూడ యిదే రకమైన పరిష్కారానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు.

ఆదాయం పన్ను రేటు తగ్గింపుకు మంత్రి వ్యతిరేకత

న్యూఢిల్లీ, మార్చి 25

ఆదాయం పన్నురేట్లను తగ్గించాలని కొంతమందిచేసిన సూచనను కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ సచీన్ చౌధురి కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సలహా సంఘం సమావేశంలో తిరస్కరించారు.

ఆదాయం పన్ను రేటును తగ్గించకపోతే, పెట్టుబడుల మార్కెట్టులో సంక్షోభం వస్తుందన్న వాదనను ఆయన తిరస్కరించారు.

1965-66 మొదటి అర్ధ సంవత్సరంలో 221 జాయింట్ స్టాక్ కంపెనీలలో సగం వాటికి ఎక్కువ లాభాలు వచ్చినా, లెక్కలలో అంతకుముందు సంవత్సరం లాభాలతో సమంగా వచ్చినట్లు చూపెంచారని మంత్రి అన్నారు. ఇప్పుడున్న ఆర్థికవనరులను వృద్ధి చేయటంతోపాటు, పరిశ్రమలకు రుణ సౌకర్యాలను అభివృద్ధిచేయడానికిగాను, పరిశ్రమల అభివృద్ధి బ్యాంక్ ఏర్పాటు చేయటం జరిగిందని, వచ్చే ఏడాదిలో ఈ బ్యాంక్‌కు 32 కోట్లు కేటాయించామని అన్నారు.

ఇప్పటికే ఈ బ్యాంకు 132-49 కోట్లు రుణాలుగా యిచ్చింది. యూనిట్ ట్రస్టు 9.5 కోట్లు యిచ్చింది. వివిధ పరిశ్రమలలో జీవిత బీమా కార్పొరేషన్ పెట్టుబడులు 34 కోట్లు నుంచి 151కోట్లకు పెరిగాయి.

13 సరుకులపై కంట్రోళ్లు రద్దుచేశామని, కంట్రోళ్ళు రద్దు తర్వాత ధరలు పెరిగిపోవటం జరుగలేదని మంత్రి అన్నారు.

అకౌంట్స్ ఆఫీసర్ మొరటు ప్రవర్తన

బందరు సేవింగ్స్ బ్యాంక్ సిబ్బంది పట్ల

(విశాలాంధ్ర విలేకరి)

మచిలీపట్నం, మార్చి 25

సేవింగ్స్ బ్యాంక్ సంస్థ అకౌంట్స్ ఆఫీసరు శ్రీ యం. సత్యనారాయణ, మచిలీపట్నం హెడ్ పోస్టాఫీసు సేవింగ్స్ బ్యాంక్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల పట్ల దురుసుగా ప్రవర్తించినట్లు తెలియవచ్చింది. దీని ఫలితంగా ఉద్రిక్తత పెరిగి నేటి సాయంత్రం ఒక గంటపాటు ఆఫీసు కార్యక్రమాలు నిలిచిపోయాయి.

సేవింగ్స్ బ్యాంకునుండి ఉద్యోగిసంఘాన్ని బయటికి పంపించగలనని బెదిరిస్తూ నానా దుర్భాషలాడడమేగాక, ఈఅధికారి శ్రీ డి. రామారావు అనే ఉద్యోగిని వెలుపలికి నెట్టే పర్యంతం వెళ్ళారు. అకౌంట్స్ ఆఫీసరు మొరటు ప్రవర్తనకు ఆ ఉద్యోగి నిరసన తెల్పుతూ తనను వెంటనే ఈ బ్రాంచీనుండి విడుదల చేయవలసినదిగా కోరారు. అంతేకాక ఈ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ తమ రాజీనామా పత్రాలను ఉన్నతాధికార్లకు పంపబోతున్నారు.

ఈ అకౌంట్స్ ఆఫీసరు దుష్ప్రవర్తనను నిరసిస్తూ 3 వ తరగతి పోస్టల్ ఉద్యోగుల సంఘం, హైద్రాబాద్ సర్కిల్ పోస్టుమాస్టర్ జనరల్‌కూ, తంతితపాలా ఉద్యోగుల యూనియన్ కార్యదర్శికీ, స్థానిక సీనియర్ పోస్టల్ సూపర్నెంటుకూ తంతివంపుతూ ఆ అకౌంట్స్ ఆఫీసర్ అక్రమ చర్యపై దర్యాప్తు జరిపించ వలసినదిగా డిమాండ్ చేసింది.

ప్రభుత్వోద్యోగుల పదవీకాల పరిమితి సమస్య

ఇంకా పరిశీలనలో ఉందని ముఖ్యమంత్రి

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్, మార్చి 24

అనర్హులైనవారి సర్వీసు పరిమితిని మించి పదవీ కాలాన్ని పొడిగించారని ఇండిపెండెంట్ సభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య నేడు శాసనసభలో విమర్శించారు. ఈ విమర్శను ముఖ్యమంత్రి నిరాకరిస్తూ, ప్రజాప్రయోజనాల దృష్ట్యా సమర్థులైన వారి పదవీ కాలాన్నే పొడిగించటం జరిగిందని అన్నారు.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ కె. గోవిందరావు అడిగిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రభుత్వోద్యోగుల పదవీకాల పరిమితిని 55 సంవత్సరాలనుండి 58 సంవత్సరాలకు పెంచే ప్రతిపాదన పరిశీలనలో ఉన్నదని చెప్పారు. శ్రీ మాగా రెడ్డి వేసిన మరో స్వల్ప వ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ హైకోర్టులోని ఖాళీగావున్న స్థానాలకు జడ్జీలను నియమించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపిందని, అవి కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో వున్నవని చెప్పారు.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు అడిగిన మరో స్వల్పవ్యవధి ప్రశ్నకు విద్యామంత్రి సమాధానం చెబుతూ మచిలీపట్నంనుండి రవాణా అవుతున్న 36 బస్తాల పాలపొడిని విజయవాడ చెక్ పోస్టు వద్ద ఫిబ్రవరి 10 న స్వాధీనం చేసుకోబడిందని చెప్పారు. ఆ పాలపొడి బస్తాల మీద అమెరికా కాథలిక్ రిలీఫ్ సర్విస్ సంస్థ గుర్తువున్నాయని తెల్పారు. ఈ కేసుపై దర్యాప్తు జరుగుతున్నదని చెప్పారు.

అహ్మదాబాదు జౌళి కార్మికుల బోనసు సమస్య

యజమానులతో వాసవద ఒప్పందం

అహమ్మదాబాదు, మార్చి 25

1963, 64, 65 సంవత్సరాల బోనసు వివాదంపై జౌళి కార్మిక సంఘంతో యజమానుల సంఘం నేడొక ఒప్పందం చేసుకున్నది.

యజమానుల సంఘ ప్రతినిధి హర్షవదన్ మంగళదాస్, కార్మికుల ప్రతినిధి యస్. ఆర్. వాసవదా ఒప్పందంపై సంతకాలు చేశారు.

ఈ ఒప్పందం ప్రకారం 1963 వ సంవత్సరం బోనసు ఈ సంవత్సరం జూన్ నెలాఖరులోపుగా, 1964 వ సంవత్సరపు బోనసు యీ సంవత్సరాంతం లోపుగా యజమానులు కార్మికులకు చెల్లించుతారు.

పంజాబ్ పరిస్థితిపై నందాతో కామరాజ్ చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 25

హోంమంత్రి శ్రీ నందా, కాంగ్రెసు అధ్యక్షులు కామరాజ్ నేడు పంజాబుపరిస్థితిపై దాదాపు 45 నిముషాలు చర్చించినట్లు తెలియవచ్చింది.

ఈరోజు కామరాజ్‌ను కలుసుకొన్న వారిలో శ్రీయుతులు టి. టి. కృష్ణమాచారి, వి. కె. కృష్ణమీనన్, రాంకిషన్, దర్బారాసింగ్‌లు వున్నారు.

వరంగల్ ఇంజనీరింగ్ కళాశాలకు కేంద్రప్రభుత్వం ఈ విద్యా సంవత్సరానికి గాను 6.8 లక్షల రూపాయలను మంజూరు చేసింది.

టెలివిజన్ వ్యవస్థను ప్రైవేటు రంగానికివ్వాలట!

మసానీ సూచన

న్యూఢిల్లీ, మార్చి 25

అమెరికాలో మాదిరిగా టెలివిజన్ వ్యవస్థను ప్రైవేటు రంగానికి వదలివేయాలని, స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ యమ్. ఆర్. మసానీ ఈరోజు పార్లమెంటులో వాదించారు.

రేడియో, సమాచార శాఖ పద్దుపై ఆయన లోక్‌సభలో చర్చను ప్రారంభిస్తూ, అమెరికాలో మాదిరిగా, వ్యాపార దృష్టితో టెలివిజన్ వ్యవస్థను దేశంలో అభివృద్ధి చేయాలన్నారు.

ప్రజలకు తిండి, బట్టా, విద్య, వైద్యం, ఆరోగ్యావసరాలకు చాలినంత మొత్తాలను ఖర్చుపెట్టలేని ప్రభుత్వం, ఈ పేద దేశంలో కొద్దిమంది ధనవంతులు పెట్టుకోదల్చిన టెలివిజన్ కోసం కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టడం అనుచితమన్నారు.

ఢిల్లీలో కేవలం 800 కుటుంబాలు మాత్రమే కలిగిన టెలివిజన్ ప్రసారాల కోసం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని పైగా ఆ కార్యక్రమాలు కాంగ్రెస్‌పార్టీ ప్రచారానికి ఉద్దేశింపబడినవా? అనిపిస్తున్నదని అన్నారు.

ఉత్తర ప్రదేశ్ లో:

32 వేల మునిసిపల్ పనివారి సామూహిక నిరాహార దీక్ష

వేతనాల స్కేళ్ళు పెంచాలని డిమాండ్

అలహాబాదు, మార్చి 25

జీతాల స్కేళ్ళను సవరించాలని డిమాండ్ చేస్తూ ఉత్తరప్రదేశ్ లోని 6 పట్టణాలలో మొత్తం 32 వేలమంది మున్సిపల్ ఉద్యోగులు రెండురోజుల సామూహిక నిరాహారదీక్షను నేడారంభించారు.

స్థానిక సంస్థలకు కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, మున్సిపల్ ఉద్యోగులకు వైద్య సదుపాయాలు కల్పించాలనికూడా వీరు డిమాండ్ చేస్తున్నారు.

కాన్పూర్, ఆగ్రా, వారణాశి, అలహాబాద్, లక్నో మున్సిపల్ కార్పొరేషన్లలోని ఉద్యోగులు ఈ నిరాహారవ్రతాన్ని ప్రారంభించారు.

మార్చి 27 నుండి 30 వ తేదీవరకు శాసనసభ ఎదుట ప్రదర్శనలు చేయటానికి కూడా మున్సిపల్ ఉద్యోగులు నిర్ణయించుకున్నారు. ఆ నాల్గు రోజులపాటు లక్నోవు ఉద్యోగులు శాసనసభ ఎదుట నిరాహార వ్రతాన్ని కూడా సల్పుతారు.

సమ్మె సన్నాహాలు

(1 వ పేజీ తరువాయి)

దిగుతూవుండటం విచారకరం. ఆ రోజు బస్సులను నడిపించడానికి పోలీసులను యన్. సి. సి. వాళ్ళను నియమించడానికి ప్రభుత్వం నిర్ణయించడం గర్హనీయం. ఇది శాంతియుత వాతావరణాన్ని విచ్ఛిన్నం చేయడానికి మాత్రమే తోడ్పడుతుందని స్పష్టం చేయదలచాను. ప్రభుత్వ ఆస్తికి ఏవిధమైన నష్టం జరిగినా అందుకు ప్రభుత్వానిదే బాధ్యత.

సమ్మెను శాంతియుతంగా, ఎట్టి దుర్ఘటనలు లేకుండా కొనసాగేలా ప్రజలు, ఇతర ప్రజా సంఘాలు తోడ్పడవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

సంఘ విద్రోహుల నుండి ఆర్. టి. సి. ఆస్తుల రక్షణకు జాగ్రత్తలు

సమరసంగా తమ కోర్కెలను పరిష్కరించుకోవడానికి చేసిన ప్రయత్నాలు విఫలమయినందువల్ల ఈనెల 28 వ తేదీన నిరసన సమ్మె చేయవలసిన పరిస్థితి ఏర్పడిందనీ, ఆరోజు ప్రతి ఆర్. టి. సి. ఉద్యోగి సమ్మెలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ సెక్రటేరియట్ నేడు విజ్ఞప్తి చేసింది.

ఆరోజు సంఘవిద్రోహశక్తుల చర్యలను ఉద్యోగులు ఒకకంట కనిపెడుతూ వుండాలనీ కార్పొరేషన్ ఆస్తులను కాపాడటానికి కాయకష్టలా కృషిచేయాలనీ ఉద్యోగులకు విజ్ఞప్తి చేసింది.

ప్రభుత్వ ప్రకటన ఉద్యోగులకు లాభకరమట

ముఖ్యమంత్రి ప్రకటన

హైద్రాబాద్, మార్చి 25

ప్రభుత్వం ప్రకటించిన డి.ఏ. హెచ్చింపు సబ్సిడీ పథకంవల్ల రు. 90లు వరకు జీతం వచ్చే చిన్న ఉద్యోగులకు అంటే 60 శాతం యన్. జి. వో. లకు వారు కోరిన మేరకు (ధన రూపంలోను, వస్తురూపంలోను) సహాయం పొందుతారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నేడు శాసనసభలో గవర్నర్, మంత్రుల పద్దుపై చర్చకు సమాధానమిస్తూ చెప్పారు.

మిగతా వారికి పూర్తిగా కాకపోయినా, సబ్సిడైజ్‌డ్ ధరలకు బట్టలు, ఆహార ధాన్యాలు, నూనె, పప్పుధాన్యాలు, వారికి అందుతాయి కాబట్టి ఆమేరకు వారు లాభింతగలరన్నారు.

రాష్ట్రంలో శాంతి భద్రతలను రక్షించవలసిన అవసరముందనీ, యన్. జి. వోల కోర్కెలను అత్యంత సానుభూతితో పరిశీలించామనీ అన్నారు.

ఇంకా ఇలా అన్నారు:

"90 రూపాయల లోపు జీతం తీసుకొనే యన్. జి. వోలు సుమారు 3,02,000 మంది వుంటారు. వీరు మొత్తం యన్. జి. వోలలో 60 శాతముంటారు. వీరికి అయిదు రూపాయలు అలవెన్సు యివ్వవలసి వస్తుంది. కోరుతున్నదికూడా ఇదే. రేషనింగు ప్రాంతాలలో వున్న యన్. జి. వో. లకు సబ్సిడైజ్‌డ్ వస్తువుల సరఫరా ద్వారా నెలకు ఆరు రూపాయలు లాభం పొందుతున్నారు. రేషనింగ్ లేని ప్రాంతాలలోవారికి యింతకన్న ఎక్కువే లాభం కలుగుతుంది, ప్రభుత్వ పథకంవల్ల వీరికి ఏమీలాభంలేదని ఎందుకు అపోహ కల్గించాలి. ఎన్. జి. వోలకై 450 వినియోగదారుల స్టోర్లను ఏర్పాటు చేస్తున్నారు. వీటికి సరకులు సరఫరాచేయటానికి ప్రభుత్వమే బాధ్యత వహిస్తుంది. ఈ పథకాన్ని రైల్వే పనివారికి ఆహారధాన్యాలు సరఫరాచేసే పథకంతో పోల్చవద్దని సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను."

డిటెన్యూల కేసులు

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వం పునర్విచారణాధికారులని వెల్లడి

హైద్రాబాదు, మార్చి 26

జిల్లా కలెక్టరు, పోలీసు కమిషనరు జారీ చేసిన ఫర్మానాల మేరకు డిటైన్ చెయ్యబడిన వారి విషయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రెవెన్యూబోర్డు కార్యదర్శులు పునర్విచారణాధికారులనీ, ప్రభుత్వ ఉత్తరువులపైన డిటైన్ చెయ్యబడినవారి విషయంలో ప్రభుత్వమే పునర్విచారణాధికారి అనీ కమ్యూనిస్టు సభ్యులు శ్రీ గోవిందరావు, శ్రీ సర్వేశ్వరరావు, తదితరులు అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం చెప్పారు. ఆ కేసులు ప్రతి ఆరు మాసాలకు పరిశీలన జరపబడతాయనీ, 1965 జూన్‌లో ఒకసారి, డిసెంబరులో మరొకసారి పరిశీలింపబడ్డాయనీ చెప్పారు.

ప్రతి రాష్ట్రంలో హిందూస్తాన్ యంత్రపరికరాలశాఖ

న్యూఢిల్లీ, మార్చి 25

హిందూస్తాన్ యంత్ర పరికరాల శాఖను ప్రతి రాష్ట్రంలో ఒక శాఖను స్థాపించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని పరిశ్రమల మంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడు లోక్‌సభలో తెలిపారు.

మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాజస్థాన్, గుజరాతులలో దీని శాఖలు నెలకొల్పబడుతున్నాయని మరికొన్ని ప్రశ్నలకు సమాధానంగా ఆయన తెలిపారు.

మిజో పరిస్థితి మెరుగైందని నందా ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 25

మిజోజిల్లాలో పరిస్థితి మెరుగుపడిందని, ముఖ్యమైన పట్టణాలు, స్థావరాలన్నింటి నుండి మిజో తిరుగుబాటుదార్లను పారద్రోలటం జరిగిందని హోంమంత్రి శ్రీ నందా నేడు లోక్‌సభలో ప్రకటించారు.

మిజో తిరుగుబాటుదార్లు అడవులలోకి పారిపోవటమో, పాకిస్తాన్, బర్మాలలోకి పారిపోయేందుకు ప్రయత్నించటమో జరిగిందని ఆయన చెప్పారు.

శ్రీ హేంబారువా తీసుకవచ్చిన కాల్ ఎటెన్షన్ తీర్మానంపై శ్రీ నందా మిజో జిల్లా పరిస్థితిని వివరిస్తూ ప్రకటన చేశారు.

మిజో జిల్లాలో శాంతి విద్రోహుల పీడ విరగడ చేసేందుకు మరి కొంతకాలం పడుతుందని ఆయన అన్నారు.

మిజోజిల్లా ప్రజల ఆర్థికాభివృద్ధికి సంక్షేమానికి తగు చర్యలు గైకొంటామని ఆయన అన్నారు.

మిజో తిరుగుబాటుదార్లకు వ్యతిరేకంగా రక్షక దళాలకు సహాయపడిన మిజో ప్రజలను ఆయన అభినందించారు.

వేజ్ బోర్డుల కార్యక్రమాలు

హైద్రాబాద్, మార్చి 25

జౌళి పరిశ్రమపై ఏర్పాటు చేయబడిన ద్వితీయ కేంద్ర వేతనాల ఉపసంఘం ఏప్రిల్ 6 వ తేదీన బొంబాయిలో మిల్లుయజమానులు చెప్పే వాదనలను వినగలదని తెలియజేస్తూ పత్రికా ప్రకటన వెలువడింది. ఏప్రిల్ 7 న కూడా ఈ సంఘం అక్కడేవుండి విచారణ జరుపుతుంది.

జౌళి పరిశ్రమలో వేతనాలను సవరించాలనే సమస్యను పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. పరిశ్రమలవారీగ్రాడ్యుయేటిపథకాన్ని అమలు జరిపే విషయమైకూడా ఈ సంఘం పరిశీలిస్తుంది.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిటైర్డ్ జడ్జి శ్రీ భీమశంకరన్ ఈ సంఘానికి అధ్యక్షులుగా వున్నారు.

రేవు కార్మికుల వేతనాలను పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం నెలకొల్పిన వేతనాల ఉపసంఘం ప్రథమ సమావేశం కొచ్చిన్‌లో ఏప్రిల్ 27, 28 తేదీల్లో జరుగుతుందని ఆ సంఘ అధ్యక్షులు శ్రీ యల్. పి. దేవ్ ప్రకటించారు.

తేయాకు పరిశ్రమపై ఏర్పాటు చేయబడిన వేతనాల ఉపసంఘానికి కూడా ఈయన అధ్యక్షులుగా వున్నారు. తేయాకుపరిశ్రమపై వేతనాల ఉపసంఘ నివేదికను ఏప్రిల్ మూడవ వారంలో సమర్పిస్తామని ఆయన చెప్పారు.

గుంటూరుజిల్లా చీరాలలో పవరు మగ్గాల యూనిట్లను నెలకొల్పుటకు ప్రభుత్వం ఇటీవల అంగీకరించినందుకు తీవ్ర వ్యతిరేకతను తెలియజేస్తూ పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం హేండ్‌లూం వర్కర్సు యూనియన్ కార్యవర్గసమావేశం తీర్మానంఆమోదించింది

ప్రకటన

12.3.66 వ తేదీన ఏలూరు-విజయవాడ, హనుమాన్ జంక్షన్ - నూజివీడు బస్సులలో నేను ప్రయాణం చేశాను. ఈ ప్రయాణంలో నా పెట్టె పోయినది. నా పెట్టెలో రెండు పాతబట్టలు మాత్రమే వున్నాయి. నాపవద్దిన్న పెట్టెలో విలువైన బట్టలు, కొద్దిగా డబ్బు వున్నట్లుగా, నూజివీడు ఆర్. టి. సి. డిపోలో పెట్టె కొరకుగా తెలిసినది. పెట్టె నూజివీడు డిపోలో అప్పచెప్పబడి వున్నది. ఈ పెట్టె కలవారు సరైన గుర్తులుచెప్పి పెట్టె తీసుక వెళ్ళగోరాను.

ఇట్లు,
...గోపయ్య,
కొత్తపేట, నూజివీడు పోస్టు.

టెండరు నోటీసు

విశాఖపట్టణం మున్సిపాలిటీ

నిర్ణీత ఫారములోవున్న సీలువేసిన టెండర్లు దిగువ పనిచేయుటకు దిగువ సంతకము దారునిచే 15-4-66 వరకు (మొదట ఉను కొన్న తేదీ 15-3-66) తీసుకోబడును.

(1) పనిపేరు: గోస్తని హెడ్ వర్క్సువద్ద మెయిన్ కలెక్టింగ్ వెల్‌నుండి పంప్ హౌస్ వరకు 20" డియా. క్లైర్కా మెయిన్ వేయుట.

ఎస్టిమేటు విలువ రు. 27,000/-

డిపాజిటు మొత్తం రు. 650/-

13—4—66 లోపు చెల్లింపవలెను.

సీలువేసిన టెండరు షెడ్యూలు ఒకొక్క రు. 8-00. టెండరు షెడ్యూల్లు 14-4-66 వరకు సప్లయి చేయబడును.

(సం.) బి. రఘురాజరెడ్డి,
మున్సిపల్ ఇంజనీరు I గ్రేడ్
విశాఖపట్టణం.

రేడియో

సోమవారం మార్చి 28
శక 1888 చైత్ర 7

విజయవాడ

377 1 మీ (740 కిలోసై)

ఉదయం 6 30 వందేమాతరం శుభోదయం ప్రసార వివరాలు 6 40 ఆం వా 6 45 భక్తిరంజని 7 00 సూక్తి ముక్తా

Books & Periodicals

Account Test — (Andhra Pradesh) Questions / Answers & Summaries are Available for Parts I II Executive Officers P W D & Zilla Parishad Tests, Apply Account Test Institute Madras 8



7.30 సంగీత శిక్షణ 7 45 చీరాల వెంకటేశ్వర్లు 8 00 ఆం వా 8 15 హిం వా 8 30 హైదరాబాద్ వలె 9 00 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం 12 30 కార్మికులకు 1 00 చీరాల వెంకటేశ్వర్లు 1 30 ఆం వా 1 40 వాం వా 1 50 తె వా 2 00 ప్రసార సమాప్తి

సాయంత్రం 5 30 స్థానిక ప్రకటనలు 5 35 లలిత సంగీతం 6 00 ఆం వా 6 05 వాద్యబృందం 6 15 గ్రామ వా 6 25 ప్రస్తుతాంశం 6 30 వ్యావసాయిక విషయాలు 7 00 తె వా 7 15 దీక్ష 7 25 ముఖ్య ప్రకటనలు 7 30 హైదరాబాద్ వలె 7 45 లలిత సంగీతం 8 00 విశ్వవిద్యాలయాలు 8 30 ధీ రిలే 8 40 ఎల్మ సంగీతం 8 55 ప్రస్తుతాంశం 9 00 ఆం వా 9 15 ఆంగ్లం 9 30 నాటక సప్తాహం 10 30 ఆం వా 10 35 వాతావరణ సూచన జన గణ మన ప్రసార సమాప్తి

హైదరాబాద్ - (ఎ)

405 4 మీ (740 కిలో సై)

ఉదయం 6 30 వందేమాతరం కార్యక్రమ వివరణ 6 40 ఆం వా 6 45 భక్తి రంజని 6 55 సూక్తి ముక్తావళి 7 00 తె వా 7 15 లలితసంగీతం 7 30 వయొలిన్ 8 00 ఆం వా 8 15 సంకీర్తనం 8 30 ఖయాల్ 9 00 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం 12 30 కార్మికుల కార్యక్రమం 1 00 ఖయాల్ 1 30 ఆం వా 1 40 వాం వా 1 50 తె వా 2 00 హైదరాబాద్ వలె 2 01 మరాఠీ శ్రోతలకు 2 10 ఉ వా 2 20 సరోద్ 2 30 సమాప్తి

సాయంత్రం 5 30 స్థానిక ప్రకటనలు 5 35 లలిత సంగీతం 5 50 ఎద్యుఎపనం 6 00 ఆం వా 6 05 గ్రామ వా ఉరు దూ 6 25 ప్రస్తుతాంశం 6 30 వి. రిలే 7 00 తె వా 7 15 దీక్ష 7 25 ముఖ్య ప్రకటనలు 7 30 వికాస తరంగిణి 7 45 హై బి వలె 8 00 విశ్వవిద్యాలయాలు 8 30 ఆటల సమీక్ష 8 45 విరామ సంగీతం 8 50 ఈరోజు పార్లమెంటులో 8 55 ప్రస్తుతాంశం 9 00 ఆం వా 9 15 ఉ వా 9 30 రేడియో నాటక సప్తాహం 10 30 ఆం వా 10 35 వాతావరణ సూచన నేటి భావన జన గణ మన సమాప్తి

హైదరాబాద్ - (బి)

కడప

333 3 మీ (900 కిలో సై)

విశాఖపట్నం

322 6 మీ (930 కిలో సై)

సా॥ 5 30 నుండి రా॥ 9 30 వరకు

89 42 మీ (3355 కిలో సై)
[హైదరాబాద్ మాత్రమే]

ఉదయం 6 30 హై ఎ వలె 7 45 సమాప్తి

49 02 మీ (6120 కిలోసై)
8 00 హై ఎ వలె 9 00 సమాప్తి

41 02 మీ (7140 కిలో సై)
[హైదరాబాద్ మాత్రమే]

మధ్యాహ్నం 12 30 హై ఎ వలె 1 00 వయొలిన్ 1 30 హై ఎ వలె 2 00 వాతావరణ సూచన 2 01 గ్రామ సంగీతం 2 30 ప్రసార సమాప్తి

60 12 మీ (4990 కిలో సై)

సాయంత్రం 5 30 హై ఎ వలె 7 00 తె వా 7 15 హై ఎ వలె 7 45 సంగీతం 8 00 హై ఎ వలె 8 30 ఎల్మ సంగీతం 8 50 హై ఎ వలె 9 15 ఆంగ్లం 9 30 హై ఎ వలె 10 35 వాతావరణ సూచన నేటి భావన జన గణ మన ప్రసార సమాప్తి

మద్రాసు - (బి)

211 3 మీ (1420 కిలో సై)

ఉదయం 6 00 వందేమాతరం 7 00 తె వా (193 5 మీటర్లపై కూడా) 7 15 ఇతైన్మెంటం 7 30 మద్రాసు ఎ వలెం 8 00 ఆం వా 8 15 ప్రసారసమాప్తి

మధ్యాహ్నం 2 00 మ ఎ వలె 1 00 పాశ్చాత్య సంగీతం 1 30 ఆం వా 1 40 వాం వా 1 50 తె వా 2 00 వాతావరణ సూచన ప్రసారసమాప్తి

[5 30 నుండి 6 30 వరకు 90 98 మీ కూడా]

సాయంత్రం 5 30 పాశ్చాత్య సంగీతం 6 00 ఆం వా 6 05 మ ఎ వలె (193 5 మీటర్లపై కూడా) 6 20 వాతావరణ సూచన 7 00 తె వా 7 15 చిత్ర గానం 7 30 గీతాంజలి 8 00 ఆంగ్లం 8 15 వాద్య సంగీతం 8 30 ఆం వా 8 45 రామ సంగీతం 8 50 ఈ రోజు పార్లమెంటులో 8 55 ప్రస్తుతాంశం 9 00 ఆం వా 9 15 ఆంగ్లం 9 30 ఆంధ్రదేశపు జానపదగేయాలు 9 45 దేవి హై నాటక గీతాలు 10 00 భక్తిరంజని 10 30 ఆం వా 10 35 వాతావరణ సూచన జన గణ మన సమాప్తి

ప్రచ్ఛన్న యుద్ధ పంథాను కొనసాగిస్తున్న పశ్చిమజర్మనీ

సోవియట్ పార్టీ పత్రిక ప్రావ్దా నిశిత విమర్శ

మాస్కో మార్చి 27

పశ్చిమజర్మనీ ప్రభుత్వం ప్రచ్ఛన్న యుద్ధ పంథాలోనే పయనిస్తున్నదని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దా నేడు నిశితంగా విమర్శించింది

పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ ఎర్హార్డ్ నేడు శాంతి మంత్రాలను జపిస్తూ అణ్వస్త్రాలకై దేవులాడుతున్నారని పశ్చిమ జర్మని అధికార్లు అనుసరించి అణ్వస్త్ర ఉత్పత్తిని ఖండించాలంటూ ఈ ఒప్పందంపై సంతకాలు చేయాలని అణ్వాయుధ వ్యాప్తి నిరోధ నికి ఒక ఒప్పందం చేయాలంటూ పేర్కొన్నారు అమెరికా నుండి ఆయారంగా అణ్వస్త్రాలను పొందడానికి పశ్చిమ జర్మనీ ప్రయత్నిస్తున్న విషయం ఇప్పటికే పశ్చిమ జర్మనీ యుద్ధ విమానాలకు అణ్వస్త్రాలను అమర్చిన విషయం వారికులకు విదితమే

ఎర్హార్డు తన శాంతి సూత్రాల కార్యక్రమాన్ని పశ్చిమ జర్మనీ పార్లమెంటుకు సమర్పించబోతున్నారు

సోవియట్ యూనియన్ జెకోస్లోవేకియా తదితర యూరప్ దేశాలన్నింటితో బల ప్రయోగ నివారణ విషయమై ప్రకటనలు చేయడానికి తాను సిద్ధంగా వున్నానని ఎర్హార్డు తన ఈ కార్యక్రమంలో పేర్కొన్నారు ఇతర దేశాల సైనిక విన్యాసాల పరిశీలనకై పరస్పరం పరిశీలకులను పంపుకొనడానికి వీలుగా తూర్పు యూరప్ దేశాలతో ద్వైపాక్షిక ఒప్పందాలను సైతం తాను కోరుతున్నానన్నారు విజయవంతమయ్యే అవకాశాలున్న ఏ ప్రపంచ నిరాయుధీకరణ మహాసభకైనా హాజరు కావడానికి పశ్చిమ జర్మనీప్రభుత్వం సంసిద్ధంగా వున్నదన్నారు

ఈ కార్యక్రమాన్ని ఒక నోట్ రూపంలో ఎర్హార్డు తన దేశంతో దౌత్య సంబంధాలున్న 9 ప్రభుత్వాలకూ తూర్పు యూరప్ దేశాలకూ అరబ్ రాజ్యాలకు పంపుతూ తమ దేశం నూతన యుద్ధాన్ని కోరడంలేదని ఆసక్తాను సారం అలాంటి యుద్ధాన్ని నిర్మూలించడానికి కృషి చేస్తున్నదనీ తెలిపారు

కన్నూర్ జిల్లాలో మశూచి వ్యాధికి 40 మంది ఆహుతి

కన్ననూర్ జిల్లాలో మశూచివ్యాధి వివిధ ప్రాంతాలలో సోకిందువల్ల 40 మంది మరణించారని నేడిక్కడ ఆరోగ్యాధికారులకు తెలియవచ్చింది

ప్రభుత్వానికి చల్లపల్లి పంచదార ఫ్యాక్టరీ బకాయిలు రు 8 లక్షలు ఉన్నట్లు

శాసనసభలో మంత్రి వెల్లడి

హైదరాబాద్ మార్చి 25

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ చల్లపల్లి పంచదార ఫ్యాక్టరీ కొనుగోలుపన్ను క్రింద ప్రభుత్వానికి గత రెండు సంవత్సరాలలో 8 లక్షలరూపాయలు బాకీపడిందని వ్యవసాయశాఖమంత్రి శ్రీ సుబ్బారెడ్డి నేడు శాసనసభలో వెల్లడించారు

దా వసూలుకు నోటీసులు జారీచేయబడ్డాయని వాయిదాలను ఈ సంవత్సరంలోనే వసూలు చేస్తామని ఆయన అన్నారు

సభ్యుండిగిన అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ ఈ ఫాక్టరీ మేనేజింగ్ డైరెక్టరుగా ఆరోగ్యశాఖామంత్రియైన శ్రీ శివరామప్రసాద్ ఉండటం లేదని ఈ ఫ్యాక్టరీని ఆయన కుమారులు నిర్వహిస్తున్నారని మంత్రి చెప్పారు

ఈ ఫ్యాక్టరీనుండి కొనుగోలు పన్నును వసూలు చేయటంలో కొంత జాప్యం జరిగిన మాట వాస్తవమేనని చెబుతూ అయితే బకాయిని పైసలతోసహా ఈ సంవత్సరమే వసూలు చేయగలమని ఆయన హామి యిచ్చారు

శ్రీ విశ్వేశ్వరరావు అడిగిన మరో అనుబంధ ప్రశ్నకు సమాధానమిస్తూ చల్లపల్లి పంచదార ఫ్యాక్టరీ ఉత్పత్తిదారులకు 48 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నట్లు యం భాస్కరరావు అనే వ్యక్తి ఫిర్యాదు చేశాడని అయితే వ్యవసాయ శాఖాధికారి వెళ్ళి విచారించగా ఆ ఫిర్యాదు ఋజువు కాలేదని మంత్రి చెప్పారు

ఈ ఫిర్యాదును ఒక భాస్కరరావు చేసివుండగా వ్యవసాయోద్యోగి చల్లపల్లి రాజా మరారు నెందినమరో భాస్కరరావును పిలిచి విచారణ జరిపినమాట వాస్తవంగాదా అని శ్రీ వావిలాల ప్రశ్నించారు

ఈ ఫిర్యాదును ఋజువు చేస్తూ ఇప్పుడైనా సరే ఎవరైనా ముందుకొస్తే ఫ్యాక్టరీపై తగు చర్యలు తీసుకొంటామని మంత్రి చెప్పారు

రాజమండ్రి వద్ద రైలు - రోడ్డు బ్రిడ్జి

ఎల్లిగా వచ్చును మంత్రి శ్రీ రామసుబ్బారెడ్డి

జునాగడ్ సమీపంలో బస్సు ప్రమాదం

యిద్దరు బాలురు మృతి

జునాగఢ్ మార్చి 27

జునాగఢ్ సమీపంలోని రాజకోట కోట మలుపు వద్ద బస్సు ప్రమాదం జరిగి ఒక విద్యార్థి సహా 9 మంది గాయపడినారని యిద్దరు బాలురు మరణించారని తెలియవచ్చింది

పశ్చిమ గోదావరి ప్రశ్నకు సమాధానమిస్తూ గోదావరినదిపై రాజమండ్రివద్ద రైలు రోడ్డు బ్రిడ్జి నిర్మాణంలో పున్నదని ఎగిరి వాగు తున్నదనిఅన్నారు ఆరోజు ఎపెడున్న 18 అడుగుల మాత్రమే ఉంటుందని కాలంలో ఒక పైపు బండ్లు రోవడానికి మాత్రమే వీలౌతుందని ఆయన చెప్పారు

ఈ రోడ్డును ఎక్స్ ప్రెస్ రోడ్డుగా చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరిందని ఆయన చెప్పారు ఈ రోడ్డు వెడల్పు 20 అడుగులు వుంటుంది ఎక్కడ బడినా కొన్ని బండ్లు పోవడానికి వీలు టుంది రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనను కేంద్ర ప్రభుత్వం అంగీకరిస్తుందనే ఆశాభావాన్ని ఆయన ప్రకటించారు ప్రస్తుతమున్న ప్లానుమేలే ఎక్స్ ప్రెస్ రోడ్డుకు కూడా సరిపోతాయని ఆయన చెప్పారు

నాగపూర్ బంద్, మరికొన్ని వివరాలు

నాగపూర్ మార్చి 27

నాగపూరు బంద్ ఉద్యమ సందర్భంగా నిన్న నాగపూరులో 9 మంది మజ్దూరు సంఘ నాయకులను అరెస్టు చేసినట్లు పోలీసులు లాఠీచార్జి జరిపినట్లు ప్రభుత్వ సంఘటనలు గురించి నిన్న సమాచారం అందినట్లు రిపోర్టు వచ్చింది

ప్రభుత్వ వైఖరిపై ప్రజల ఆగ్రహం తీవ్రంగా ఉందని ప్రయత్నిస్తూ ఏ స్థాయిలో పోలీసులు వెలువరిస్తున్నారు

ఈ రంగంలో వివిధ ప్రాంతాలలో 100 మంది పోలీసులు నిర్బంధంలో 8 మంది గాయపడినట్లు తెలియవచ్చింది

జౌళి పరిశ్రమలోని కార్మికులు కరువు భత్యంలో కోత తొలగించాలని కోరుతూ ఇవ్వాలని సమ్మె చేస్తున్నవిషయం నాగపూరు కార్మిక నాయకుడు శ్రీ బర్దన్ 12 రోజులుగా నిరాహారవ్రతం చేస్తున్నవిషయం పాఠకులకు విదితమే

రాష్ట్రప్రభుత్వం కార్మికుల కోర్కెలయెడ సహనంతోవైఖరిలో వ్యవహరించవచ్చునని తెలుస్తున్నది

పెదనగ్రామ పంచాయితీలో 1965 66 సంవత్సరం తాలూకు అన్ని రకాల పన్నులు నూటికి నూరు వంతులు వసూలు చేయబడినవి

Educational

Account Test for Headmasters Postal Tuition Offered for Ist & IInd Papers Prospectus Free Apply Account Test Institute Egmore Madras 8

బంగారు వంటి మేహాయి నిక్కాక్

నిత్యవసరం హరించి బలమును రక్త వృద్ధిని కల్గించును 20 తు డబ్బీ రు 4 00

రోజాపుష్ప లేహ్యము

అజీర్ణం గుల్మం మలబద్ధకం హరించి చక్కగా విరేచనమును జీర్ణశక్తిని కలిగించును 15 తు డబ్బీ రు 1 00 పోస్టేజి రు 1 30 మా క్యాటలాగు, క్యాలండరు ఉచితం

వి ఎ పి అండ్ కో ఆయుర్వేదసమాజం పెరిదేపి నెల్లూరు జిల్లా





విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ఎడిటర్ ప్రింటర్ అండ్ పబ్లిషర్ ...